TIGHT BINDING BOOK

brown book

UNIVERSAL LIBRARY
OU_206117
UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81 / G19S Accession No. G.T. 24

Author గణపతిదేవుడు.

Title శివయోగసారము.

This book should be returned on or before the date last marked below.

శైవప్రచారిణీ గ్రంథమాల. [illegible]

సంపాదకులు.

కొడిమేల రాజలింగారాధ్యులు

శివయోగ సారము

ద్వితీయ సంపుటము.

T 81
G19S
vII

గ్రంథకర్త

కొలని యాది గణపతి దేవుడు

శైవప్రచారిణీకార్యాలయమున
వెలకు దొరకు గ్రంథములు

		గ్రంథమాల చందా దారులకు	ఇతరులకు
1	కాశీసారము	0 1 3	0 2 0
2	భద్రాయురుపాఖ్యానము	0 8 0	0 12 0
3	విద్యాస్థానవినిర్ణయము	0 8 0	0 12 0
4	శైవసిద్ధాంత దర్శిని.	1 4 0	1 8 0
5	ఉపదేశకాండము	3 0 0	3 8 0
6	సరసహృదయానురంజనము	1 8 0	2 0 0
7	స్కాందమహాపురాణము సంభవకాండము సంస్కృతము తాత్పర్యము తోసహా	3 0 0	3 8 0
8	సంభవకాండము వచనము	1 4 0	1 8 0
9	సోమవార వ్రతకల్పము	1 0 0	1 8 0
10	సర్వమధురము	1 0 0	1 0 0
11	వీరభద్రాష్టోత్తరశతనామావళి	0 3 0	0 4 0
12	వీరభద్రస్తోత్రకదంబము	0 8 0	0 12 0
13	భక్తపాల శతకము	0 1 3	0 2 0
14	శరభాంక లింగశతకము	0 3 0	0 4 0
15	గీతగౌరీశకావ్యము	0 8 0	0 8 0
16	అగ్నిముఖము జయాదులు	0 3 0	0 4 0
17	విఘ్నేశ్వరపూజపుణ్యాహవాచనము.	0 2 0	0 3 0
18	శివయోగసారము 1 వ భాగము	1 0 0	1 4 0
19	" 2 వ భాగము.	1 0 0	1 4 0

వలయువారు

శైవప్రచారిణీ వరంగల్ అని వ్రాయ వలయును.

శైవప్రచారిణీ గ్రంథమాల ౧౫

శివయోగ సారము

రెండవ సంపుటము.

దీని

బ్ర॥ శ్రీ॥ విద్వాన్ ముదిగొండ వీరేశలింగ శాస్త్రిగారిచే

తాత్పర్యము వ్రాయఁబడి,

బ్ర॥ శ్రీ॥ కోడిమేల రాజలింగారాధ్యుల వారిచే

శైవప్రచారిణీ ముద్రాక్షరశాల యందు

ముద్రింపఁబడియె.

కాపీలు. ౧౦౦౦

చందాదారులకు 1927 ఇతరులకు

వెల 1-0-0 వెల 1-4-0

రాజపోషకులు.

1 బ్ర॥ శ్రీ॥ రా॥ శ్రీ ఇజ్జతా సార్ రాజాకందుకూరి బాలసూర్య ప్రసాదరావు జమీందారుగారు. దేవిడి.

శాశ్వతాభిమానులు.

1 మ॥ రా॥ కొమరవెల్లి కాశయ్యగారు. వరంగల్.
2 మ॥ రా॥ భూపతి రామయ్య గారు. వరంగల్.
3 మ॥ రా॥ భూపతి రత్నంగారు. వరంగల్.
4 మ॥ రా॥ నాగబండి కిట్టుమల్లయ్య గారు. వరంగల్.
5 మ॥ రా॥ కొండూరి రామలింగం గారు. వరంగల్.
6 మ॥ రా॥ కుంచంసుబ్బయ్య నాగయ్యగారు. వరంగల్.

శాశ్వత చందాదారులు.

1 బ్ర॥ శ్రీ॥ పశిపంగి తెలారాధ్యుల మల్లయ్య అయ్యవార్లంగారు మట్టెవాడ.
2 బ్ర॥ ముడిగొండ వేపరాజపూరంబగారి మల్లయ్య అయ్యవార్లంగారు వరంగల్
3 బ్ర॥ శ్రీ॥ శివప్పుల వీరేశలింగా రాధ్యులవారు వరంగల్.
4 మ॥ రా॥ అక్కెదన్నగారి నారాయణ సింగుగారు వరంగల్.
5 మ॥ రా॥ పెద్ది పెరయ్యగారు మక్తెముచ్చాల
6 మ॥ రా॥ ములుగు కిష్టయ్యగారు సిద్దిపేట.
7 మ॥ రా॥ కొమరవెల్లి శివరాజంగారి అంతయ్య గారు. ”
8 మ॥ రా॥ భూపతి బుచ్చిరామయ్య గారు. ముల్కనూరు

విషయసూచిక

—— :*: ——

శివయోగ సారము— ఉత్తరభాగము— ద్వితీయాశ్వాసము.

విషయము		పుట
౧ అరిషడ్వర్గ లక్షణము	...	౨
౨ కామ స్వరూపము	...	"
౩ కామ మహిమ	...	౫
౪ క్రోధ స్వరూపము	...	౧౪
౫ లోభ స్వరూపము	...	౧౭
౬ మోహ స్వరూపము	...	౨౨
౭ మద లక్షణము	...	౨౮
౮ మాత్సర్య లక్షణము	...	౩౧
౯ అరిష్ట లక్షణము	...	౩౭
౧౦ కర్మ విచారము	...	౪౨
౧౧ శరీరతీర్థ వివరణము	...	౪౮
౧౨ కర్మయజ్ఞ దూషణము	...	౪౯
౧౩ జ్ఞానయజ్ఞ ప్రాశస్త్యము	...	౫౦
౧౪ జగత్కర్తృయీశ్వరుఁడని నిరూపించుట		౫౬
౧౫ గురుశిష్య సంవాదము	...	౬౦
౧౬ గురుశిష్య సోదర చర్యాజ్ఞాన విచారము		౬౨
౧౭ ఇతరుల కొనర్చు హితాహిత కర్మఫల విచారము		౬౩
౧౮ యోగప్రాశస్త్యము	...	౬౪
౧౯ మాయా విచారము	...	౬౮
౨౦ శివాశివాది నామంబులు గల వస్తువిచారము		౬౯

విషయసూచిక.

విషయము		పుట
౨౧ మృత్యు లక్షణ విచారము	...	౭౨
౨౨ తనుత్రియ విచారము	...	౭౭
౨౩ యోగ విచారము	...	౭౯
౨౪ రాజయోగ మహిమ	...	౮౧
౨౫ హఠయోగ ప్రభావము	...	౮౫
౨౬ అష్టాంగ విచారము.	...	౮౯
౨౭ అనుబంధము.	...	౯౩

సమాప్తము.

శ్రీరాజేశ్వరాయనమః

శివయోగసారము

ఉత్తరభాగము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీ శివయోగజ్ఞా
నాకర మహనీయ మూర్తి యతులిత కీర్తి
స్వీకృత గురువైభవ య
స్వీకృత భవసంకట నార్య! శ్రీగురువర్యా! ౧

తా. సర్వ సంపదల కాలవాల మగు శివయోగ జ్ఞాన మహిమచే సంసార సముద్రమును దాటి కీర్తిశాలివై వెలయుచు నాకినా రాధ్యుఁడవను పేరుచే బ్రకాశించుచున్న గురువర్యా!

ఆ. వె. శైవ యోగశాస్త్ర సారస ముచ్చయ
ప్రకరణముల యుక్తి భావ సరణి
వెలయఁగ కవితఁడేను తెలివిగ సభవ
దాజ్ఞ విన్నవింతు నవధరింపు. ౨

తా. మోక్షార్థుల కుపాదేయంబగు శివయోగ శాస్త్రము సంబంధ ప్రకరణంబులయొక్క

సులభముగ బోధించెద వినుండు.

అరిషడ్వర్గ లక్షణము.

క. నెఱి వెలుపలి వారలనం
డఱి గెలిచిన నైన నదివ్యర్థా పాకంబే
తెఱంగున నైనను లోనిప
గఱ గెలుచుట యదివిరక్తి గరిమం బయ్యెన్. 3

తా. బాహ్య శత్రువుల గెల్చుటది యొకగొప్ప కాదు. లోపలనున్న కామక్రోధ లోభ మోహమద మాత్సర్యములను అంతరంగశత్రువులను జయించవలెను.

క. కామము క్రోధము లోభము
వ్యామోహము మదము మత్సరా టోపంబుల్
నామదిఁ బ్రబలిన పగరి
స్తోమంబును వరుసఁ జాఱఁ ద్రోలఁగవలయున్. ౪

తా. మనంబునఁ బ్రబలియున్న కామక్రోధాదుల నాఱింటిని క్రమంబుగా జయింపవలెను.

వ. అవ్విధం బెట్టిదనిన. ౫
తా. ఆయరిషడ్వర్గ విజయ మెట్లుఁ జేయవలయు ననిన

కామ స్వరూపము.

క. తొల్లిటి నిజకర్మ ఫలము
లెల్లం బావునకుఁ గోటడిగి నట్లయ్యెన్
ఎల్లపుడుఁ బొంది యుండఁగ
నుల్లములో నెందు గోరుట చిత్రంబగునే. ౬

తా. అప్పుడు దోకయుండి నట్లుఁ బాముపూర్వ జన్మంబునఁ జేసినకర్మ ఫలానుభవమున నేగదా! యీదేహంబు ధరించినది. ఈవిషయము తెలిసియుఁ దిరిగి కోరికలఁ గోరుట యుచితమగునా?

క. కమలేభవ సంధానముఁగో
ల్పేటి వారికిఁ గల్గు నేధరిత్రీపతులు
న్నాడల నయ్యుండుఁగ నిఘుటె
క్కడినో చేపడుమ చుండుఁగాదె తలంపన్. ౨

తా. ధనవంతులగు మహారాజు లెక్కడనో యున్నను-గోరకున్నను-విధులన్నియు సేనోవిధమున వారల వాస్తమున నే పడుచుండును గాని, యాటికిలేని దరిద్రుఁడు సమీపమున నుండి నిత్యము ధనము నభిలషించుచుండినను, తోకచిల్లిగవ్వ యైనను వానికి దొరకదు.

క. కోరిన కోరిక లెన్నఁడుఁ
జేరవు సంతాప మొకటి చేకుటు నిజము
గోరిక వలన దుఃఖముఁ
గూరిక విడువంగ వలయుఁ గోరుఁగాలు బుద్ధిన్. ౩

తా. కాఁబట్టి తామ, కోఁకొన్నటుల గోరిక లెప్పుడును రానేరవు. రాఁకపోఁగాఁ బైన విచారమును, అందువలన దుఃఖమును బొంది కృశించుటయే గాని, లాభము లేమగను కజనులు (కోరిక) కాపుయు విడువవలెను.

క. గారిస్వప శాఖల భూజన
పరిరక్షణా, ములగు (గార్య) భారముల సదా
నరిత స్వాప్తుల దుఃఖా
కరమగు రాజ్యంబుఁ గోరఁ గానేమిటికిన్. ౪

తా. శత్రు బాధలకు దలకంచి ప్రజారక్షణ కార్యమును మహాకష్టముతో నెరవేర్పఁగలసట్టి రాజ్యమును గోరుటలో సుఖమేమియును లేదు. మఱియు" రాజ్యాంతే నరకప్రాప్తం" "రాజా రాష్ట్రకృతం పాపం" మ్మని రాజ్యాంతమున నరకమే వచ్చును. ప్రజలుచేసిన పాపము రాజునే చెందునని యార్యులు వచింతురుగదా? అట్టిబహుదుఃఖములకును, జివరకు నరకమునకును, మూలమగు రాజ్యమును గోరుటవలన 'గలుగు ఫలంబిదు నంతయును లేదు-సుమీ?

క. తమకంటె నధిక తరతే
జముల సురలు గలుగుటను నిజపదంబుల కం

తము గలుగుటను వజహరి
ప్రముఖుల పదవులును దుఃఖ । బహుళములు గదా. ౧౦

తా. ఈ రాజ్యములఁ గోరిన దేవతలకే సుఖములేదు. ఇంద్రాదులు స్వర్గాధిపత్యము వహించి తమకంటె బలవంతులగు రాక్షసులచేఁ బాధింపఁ బడిరి. ఇంద్రునికన్న గొప్పవాఁడు బ్రహ్మయు- బ్రహ్మకన్న గొప్పవాఁడు విష్ణువు నుండుట చేతను, స్వర్గముకంటె సత్యలోకము- సత్యలోకముకంటె వైకుంఠము- నుండుటచేతను, వానికిఁ బ్రళయ కాలములందువినాశము-గల్గుటచేత విష్ణ్వాది దేవతలస్థానములు దుఃఖభూయిష్ఠములు.

క. వనజాసనేంద్ర పదవులు
ననయము లనుదినముఁ గోర । రనిశ ప్రస్ఫా
దనన కాముల భూలో
కవివాస సుఖంబుఁ గోరు । కష్టులు గలరే. ౧౧

తా. బ్రహ్మాది దేవతల స్థానములే తత్త్వజ్ఞులు గోరరని వచించినచో, క్షణికములగు పరిచ్ఛిన్న వనితాది భోగములఁ గోరుమూఢు లుందురా?

క. వేమఱు సంకల్పంబునఁ
గామము జనియించు దీని । క్రమ మెఱిఁగి జనుం
డేమియు సంకల్పింపక
తామసగుణ ముడిగెనేని । దత్త్వజ్ఞుఁ డగున్. ౧౨

తా. ఈ కామము [కోరిక] సంకల్పమునఁ బుట్టుచున్నది. ఈ విషయమును మానవులు దెలిసికొని, తామస గుణము వలన కలిగెడి సంకల్పము నేవదిలిన తత్త్వజ్ఞానులగుదురు.

క. కామింప వలవ దెద్దియుఁ
గామించిన మోక్షసుఖముఁ । గామింపఁ దగున్
భూమినట మీఁదఁ మోక్షముఁ
గామించుట మిగుల బుద్ధి । గాదండ్రు బుధుల్. ౧౩

తా. ఏదియుఁ గోర కూడదు. కోరినచో భూమియందు మోక్ష సుఖమువంటి సుఖమును గోరవచ్చును. అటుమీఁదఁ దిరిగి మోక్షమే కావలయునని కోరుట తగదని పండితులు చెప్పుదురు.

ఆ. వె. కామము లుడుగకున్న । గాసింబడుచు నెన్న
జాలమెల్ల సుఖము । సంసారి కెప్పుడు
గాని మోక్షసుఖము । గానరాదు, నా
కామ పాశముల ద్రోప । గ్రమముగాను. ౧౪

తా. ఇహలోక సౌఖ్యమునకుఁ బరలోక సౌఖ్యమునకుఁ గారణము కామమేగాని, మఱియొకటి గాదు. కన్యాదానము మొదలగు నిరంతరము కోరికలఁ గోరుచుండువాఁడు మోక్షసౌఖ్యము నొందనేరడు. కావున, కోరికలను ద్రోసి ముక్తిస్థాన మొంది

క. తనపర తత్త్వముఁ దెలిసిక
మనుజుండే సుగ్రీవుండు । మానసము గాదు
బనిలేమి నెచటికి నిచ్చెన
జనుసుపథము నెనరుం గోరుఁ । జనుచు నమునకు. ౧౫

తా. సుకృతంబోఁ దోకపోయినటుల జనుండు పరమాత్మ్యమును దెలిసికొన సేవ్య సంసారనరక కూపమున మునుగుచుఁ దేలుచు కామమోహములకుఁ దిరికొని పోయిన నరకమ్మునకుఁ బోవుచున్నాఁడు.

కామమహిమ.

చ. జపములు దత్త్వబోధములు । సద్వ్రత చర్యలు దేవపూజలుం
దపములు నాదిగా బహువి । ధంబుల నిష్ఠలివాంబు నందుహే
యపుఁగడు నల్పభోగములకై । పచరింపఁగఁ జేసి సర్వముం
గపటముగా నొనర్చునది । కామముగాదె తలంచి చూడఁగన్. ౧౬

తా. కొందఱుధనాశ చేతనో, ఇతరులు మహాత్ముఁడనియనుకొనవలయు ననియో కీర్తి నిగోరియో, అల్ప భోగమునకై మనస్సాక దిక్కు- ఇంద్రియము లొకదిక్కు- బరుగిడుచుండ, నిరోధించి జపములు- తపములు- పూజలు- మహానిష్ఠతోఁ జేయుదురు. ఇది యంతయుఁ గామము (కోరిక) వలననేగదా!

సీ. బ్రహ్మాదాదులఁ బట్టి । బతిమాల్చుఁ గామంబు
వశిగృహస్థుల । ధనవార్థిఁ గూల్చు

కనకాసన సింహాసనంబుల । [illegible] గామంబు
[illegible] । [illegible]
[illegible] । [illegible]
[illegible] । [illegible]
[illegible] । [illegible]
[illegible]
తే. గీ. [illegible] । [illegible]
[illegible] । [illegible]
[illegible] । వికల [illegible]
[illegible] వేయుదు । [illegible] ౧౩

తా. ఎందఱు- [illegible]- ఎందఱు గృహస్థులు- ఎందఱు వానప్రస్థులు- ఎందఱు సన్యాసులు- ఎందఱు బ్రహ్మచారులు- ఎందఱు మునీంద్రులు- ఎందఱు దేవతలు- [illegible] బంధముచే నావరింపఁ బడి పాప కూపములఁ బడఁ ద్రోయఁ బడలేదు? ఎంతటి బుద్ధిమంతుఁడైనను- ఎంతటి తాపసి యైనను- ఆశా పాశ బద్ధుఁడై పాపమునందు లో బడునని భావము.

సీ. దుష్టులు తులువలు । భ్రష్టులు పందలు
పామరుడ బహువిధం । బ కులనంగ
తిట్టులు దోషాకర । శాకులాతతెబక
వేషులు సజ్జన । ద్వేషులనఁగ
గుహ్యజఠర పోష । కులు బిడాలాచార
వంతులు జంబుక । వ్రతులనంగఁ
మర్కట వాయస । మతులు కర్ణేజపుల్
కుక్కుట సూకర । గుణుల నంగఁ
తే. గీ. కృపణు లెంతయుఁ । గపటులుఁ గ్రించులనఁగఁ
కుటిలులట పరిహాసకుల్ । క్రూరు లనఁగ
నిట్లు దుర్మార్గులై చరి । యించువారు

కామపరతంత్రులై నశింతురు ♦ కష్టజనులు. ౧౭

తా. కామమునకు లోఁబడిన వారిలో కొందఱు- మూర్ఖులు- ముడివేసికొన్న- జడలుగల వారలు- దండకమండలములుగలవారు- ప్రతిజ్ఞ సేయువారు- వేదబాహ్యులు- ఏక- వినయముగ లవారు- ఒకవేషులు బిడాలాచారము గలవారు కోపిష్ఠులు గాని, కామిష్ఠులు గాని, గలవారు- చాడీలు చెప్పువారు- పరిహాసకులు, క్రూరులు మొదలగువారలు.

వి. ఒక వేషు లనగా:- కొందఱు కాలు కదల్పక సూదివలె నిశ్చలముగా చేపలు దిగ్గర కు వచ్చునంత వరకుండుదురు. చేపలు రాఁగానే గుటుక్కున మ్రింగుదురు అట్లాగే కొందఱు వే యరాని వేషములు వేసి కార్యసిద్ధి పర్యంతము సంచరించువారు.

బిడాలాచారవంతులు:- పిల్లి గోడమీద నుండి యెలుకకై కనుమూయకుండ గానున్న యూ పైపునకు చూచును. అటులే కొందఱు తమ కేటు చెప్పిన పీలు గానున్నం దటులు మాటలాడువారు

క. ఎందఱు గీర్వాణులు చెడ
రెందఱు సంయములు చెడరు ♦ హీనాత్ములు లై
యెందఱు నీలరు నరపరు
లెందఱు దూలరు మనీషు ♦ లీ కామముచేన్. ౧౮

తా. ఇంద్రాది దేవతలు చెడుటకును విశ్వామిత్రాది మునులు భ్రష్టు లగుట కును ఇంకను అనేక పండిత పామరులు నశించుటకు కోరికయే గదా కారణము.

ఉ. కామము కృత్యములను నిజము ♦ గా మదిలోఁ దలపోసి చూచియుం
గామము దుర్వికారమున ♦ ఘంబుల మూలము నాఁటించియుం
గామము దగ్గఱంగనీఁగాదు ♦ గాదనియుం దెలియంగ నేర్చి ని
ష్కామతి నైనఁ గామము నకౌ ♦ టౌ బలి పూల్చిన నేకభంగులన్. ౧౯

తా. ఎవఁడు కామమును పాపమూలముగా నెఱుంగునో, ఎవఁడు కామమును నీచా తి నీచముగాఁ దలంచునో, అట్టివానినైన అయ్యో! ఈపాడు కామము నశింపఁ జేయుచు న్నది గదా.

వి. శ్లో॥ కిముత వలయ నేత్రిస్సంతితో నాకనార్య। స్త్రీదివ పతిరహల్యాం తాపసీం యత్సిషేవే। హృదయ వనకుటీరే దహ్యమానే స్మరాగ్నా। వుచితమనుచితం వా వేత్తి కఃపండితోపి॥ దేవేంద్రుఁడు కోరిక, సమానరూప రేఖాలావణ్య సంపన్నలగు న

ష్ఠన స్త్రీలేఁడు గలరే! ఉన్నను, కామాంధుఁడై స్వర్గాధిపతి యగు మునిభార్యయగు నహల్యను, గామించెను. కాన నేమనఁగా:— హృదయమున బొడమ కామాగ్ని వలన దహించఁబడు మందుఁగా మంచిచెడ్డలను బాటింపక గూఢ విచారింప నేరని యభిమానస్థులను ఉంచుటయే.

శ్లో॥ అర్థాతురాణాం న గురుర్న బంధుః। క్షుధాతురాణాం న రుచిర్న పక్వం।
విద్యాతురాణాం న సుఖం న నిద్రా। కామాతురాణాం న భయం న లజ్జా॥

తా. ధనాశ గలవారు బంధువులని గురువులని తలంపక ధనమార్జింతురు. ఆకలిగలవారు రుచియున్నదని గాని, లేదని గాని, పచన మైనదని గాని, లేదని గాని, తలంపక భుజింతురు. విద్యా వ్యసనము గలవారు సుఖమును గాని, నిద్రను గాని చక్కఁగా ననుభవింపరు. కామాసక్తులగు పురుషులకు లజ్జాభయములు లేవని తాత్పర్యము.

సీ. దుర్గంధదాహారు । దర్పాంధు ధనదుర్గ
ఘనులై బధిర । హీనులగుచు
దాంతి శాంతి క్షాంతి । ధర్మదయాదాన
దూరులై పన్నగ । క్రూరులగుచు
గాయక నటవిట । గణికాది దుర్జన
మిత్రులై సజ్జన । శత్రులగుచు
బహుళ వృథాజల్ప । పరపీడ నాన్యాయ
నిరతులై దుర్మార్గ । చరితులగుచుఁ
తే. గీ. పాత్రమెఱుఁగని చెనఁటి భూ । పతులయిండ్ల
కట్టనియ తాత్ములకు నైన । నేఁగఁజేసి
ద్వారసీలయులు వారింప । వారిచట
నిలువఁబెట్టుఁగా మముగాదె । నెట్టనముగ. ౨౧

తా. ధనమదాంధులై కన్నుమిన్ను గానక, దయాధర్మములు- శమదమములు, విడిచి వేశ్యాలోలులై సంచరించుచు, దుర్జనసహవాసము నావలంబించుచు, నున్న పాత్రాపాత్ర విచక్షణత లేని రాజాధముల ద్వారములనొద్దకు నెట్టి సజ్జనుల నైనను, ఎట్టి మహాత్ములనైనను ఖండించి నిలవ బెట్టునది యీ కామమే గదా?

ఆ. వె. ఎంతవారలైన నెంతయుఁ బాటులఁ
బెట్టు మనసున నింకఁ బ్రజ్ఞలేల?
హీనజనులఁ జేయును గుంటెటి పనిపాప
కర్మహేతువైన కామమునకు. ౧౩

తా. పాపమునకు హేతువగు నీ కామము, ఎంతటి మహనీయులనైనఁ బరితాపసహ్రములను గాఁజేయు చుండ, హీనుల విషయమై యడుగనేల?.

క. కామంబు కతమునఁ గల
నేమంబులు నష్టములగు నీరజముఖులున్
ధామములు మొదలు గామరి
నేమియు నెల్లక చరింతు రజ్ఞచరిత్రుల్. ౧౪

తా. సత్పురుషులు కామ భయమునసే స్త్రీలు, కన్యలు, గృహములు, మొదలగు వాని వదలి పెట్టుదురు.

క. విషయంగాము యుక్తిగలవై
భవములు విషగర్భ మధుర ఫలములు కామం
బుపుఁను వందిగు దుఃఖంబులు
వివరి యమృతి కరములైన తిక్తౌషధముల్. ౧౫

తా. జ్వర పీడితునకు, మధుర పదార్థము విషమైనట్టులను, చేదు పదార్థ మమృతమైనట్టులను, మోక్షము నందు భిలాషగల వానికిఁ గామమువలన సంభవించెడి వైభవములు, విషమయ ములును, అందు వలన వచ్చెడి దుఃఖములు, అమృతమయ ములును నగును.

క. పంచ మహాపాపములకుఁ
బంచల గతినుండఁదగిన సదనము గామం
బంచితము ఖ్యాచారం
బించుకయును గలుగనేర దెట్టిదనైనన్. ౧౬

తా. కామము పంచమహాపాతకములకు నివాసము. కామాసక్తుడగు వానికే సమయ మందును సదాచారముగలుగదు. పంచమహాపాతకములేవియన:-బ్రహ్మహత్య. కు

త్రాగుట, బంగారము దొంగిలించుట, గురుభార్యను బొందుట, ఈ నలుగురిలో నెవరితో నైన గూడి యుండుట.

క. విదితంబుగా విరక్తిం
బొదలక సంసారమాయం ♦ బొందుతదీయా
స్పదమెద్ది యనినసజముగ
మదిఁజూడఁగఁ బుష్పశరుని ♦ మాయయెకాదే. ౨౭

తా. జనులకు వైరాగ్యము గలుగక సంసారము నందలి ప్రేమ గలుగుటకుఁ గారణము మన్మథ మాయయే గదా?.

ఆ. వె. మరుని మాయవలన ♦ మఱుఁగుటయొప్పదు
వాఁడు దోషకారి ♦ వానిచేత
నమర వరులు మునులుఁ ♦ బెనుమానములు గోలు
పోయిమిగుల మోస ♦ పోయినారు. ౨౮

తా. మన్మథ మాయకులో బడుట మానవులకు నుచితము గాదు. ఆమారుని చేతనే బ్రహ్మ తిలోత్తమ నందును, విష్ణువు, గోపిక లందును, రుద్రుఁడు ముని యువతు లందును దగుల్కొని నారు. మహారణ్యము నందుఁ గంద మూలఫలములఁ దినుమా సాక్షి సుఖము గాంచని ఋష్యశృంగాదిమునులు సదా వేశ్యా రత్నముల పాదపద్మములందు దాసులై పడియుండి యాత్మ గౌరవమును గోల్పోయినారు.

క. పేయును నేటికి మన్మథు
మాయతొలుత జనికిఁజూడ ♦ మధురము సహజం
బైయున్న విషం బిదియక
డాయొందును మోసపోక ♦ తనయట యొప్పునే. ౨౯

తా. పలుమాటలతోఁ బనియేమి? కాంతా సంభోగాది మదన చేష్టలు చవిచూచి నంతనే మొదట మధురముగా నుండును. విచారింపగా నంతటి విషము లేదు. కావున పంచబాణుని కుసుమ బాణముల వలన మోసపోకుడు.

క. కామిను లనిరంతరంబును
దాముందఱ నమరనుడ్డి ♦ తరుణుల నెడియు

ద్దామంపుట్టువులఁ దగులుచు
నేమిటియుండంగ వలవఁ బిటనియతుసకుఁడా. ౩౦

తా. కాముఁడను వేటకాఁడు పురుషులను మృగములఁ బట్టుకొనుటకై నారీరత్నములను వలలను బన్నిదాగి యున్నాఁడు. కాన జాగరూకులు గండు.

క. కడుఁ బెల్లుపు వెంట్రుకలును
బడ బారియెడు నొడలుఁ గలిగి ప్రాయంబోయినాఁ
డుడిపోవుట గల్గినమదిఁ
గడవోదుగదా మనోజుఁ గర్వంబెపుడుఁ. ౩౧

తా. వెంట్రుకలు నెరయుచుండియు, శరీరము ముసలి తనముగ పడద్వపటయు గలిగినను, దానిమహిమయే పోగాని, కాముఁడు మాత్రము పోవడు గదా?.

సీ. కపటంబు పోకయుఁ గ్రతి క్రోవసద్గతి
మఱప సత్యంబులకునికి పట్టు
పరధనహారియుఁ స్థిరముల చక్కఁదా
పోరసనరకే సుఁ బ్రాప్తకారి
ధర్మాబ్జమిత్రకంఁ ధరపటలంబిది
యభిమాన పిపిదాన్ వాగ్విమూర్తి
వృషుతరధైర్యకా త్రీధరకులితంబు
కులశీలములు రెండుకొ పొలయుఁ నెలవు
తే. గీ. తగులువడి పాయఁగా రానిక బిగుపుఁ గంటె
యపయశః ప్రాప్తులకు నెల్లన్ వాలయంబు
చితతసద్గుణ రాశికిన్ బెన్నుగుడియ
మరువిమాయ యెట్కారణముకు మంకియుఁగలదె. ౩౨

తా. మన్మథుని మాయలోఁ బడిన జనుఁడు చేయు పనులు, మాటలాడు వచనములు, అన్నియు దోష భూయిష్ఠములు. అతఁడు కామాధీనుఁడై యనృతములు పల్కును, పరధనముల నపహరించును. అధర్మము లాచరించును. అభిమానము విడుచును. కులశీలము లుద్యజించును. చివర కపకీర్తి పొలగుట యాగాక నరకము గూడ ననుభవించును.

ఉ. లేఁతలలోన నెల్లఁ గడు లేఁత కృతాంతుని సమ్ముఖంబు దా
రోఁతల కెల్లఁ బుట్టినిలు రోషమునకును వమ్మృత్యుపూర్ద్వారిం పె
న్నాతి సమస్త దోషములకు నుండెడు నిక్కఁపుటంగి యెప్పుడుఁ
జేటికిఁ జేయుగప్పినది చిత్తజు మాయఁ దలంచి చూడఁగన్. ౩౩

తా. సుకుమారములగు వస్తువులలో మిక్కిలి సుకుమారము, యమపురి కేగుటకు ద్వారము, సకల పాపముల కాలయము, మన్మథ మాయయే గదా?.

క. అసమ విరక్తుల మనుచుం
బసరింపుదు రెలకోసన్ సభలఁ గొందఱు దా
రసమాత్రుఁ డొకఁడు దక్కఁగ
గుసుమాస్త్రుని కెవ్వరెదురఁ గుదురూహింపఁగన్. ౩౪

తా. మేము విరాగులము, నేను, విరాగుఁడను" అను సభలలోఁ గొందఱు ప్రజలు సంతోషించుటకై పల్కుదురు; గాని, నిజము విచారింపఁ గాఁ బుష్ప బాణుని గెల్చిన మహానుభావుఁ డీశ్వరుఁ డొక్కఁడే గదా?.

—* ఉత్సాహ *—

తేమలకెప్పుడు నీటిలోనఁ దేలుచుండు వారి త
ధ్యముగఁ గరకకాయల దినన్ శైవవారిఁగా విగో
చములఁ గట్టువారినైన నగుచుఁ జిత్తజుండు చి
త్తము గలంచి చెఱచు మనవ్విధములు దుష్టముల్గదా. ౩౫

తా. ఉదయకాలమునకే లేచి నిత్యకృత్యముల దీర్చుకొని యెంతటి శీతలోదకంబులైనను "శివ— శివా" యని మునుఁగుచు; గరకకాయలఁ దినుచుఁ, గావి గోచీల బిగించుకొని తపంబొనర్చు విశ్వామిత్రాది మునీంద్రుల నెందఱను మదనుఁడు తన కుసుమబాణములకు గురిఁగాఁ జేయ లేదు?.

చ. మనసిజకేళి నేర్పునను మానవిలాసములోలి లోలలో
చనగురువంపు చందమునఁ జయ్యనగోముల హస్తపల్లకం
బునఁ గొనఁ బెట్టవట్టిరతిఁ బొందునకీయ కొనంగఁ జేయుఁ జూ
చినధృతి కల్గినెల్లసను శిష్టుఁగదా శివయోగి యెల్లెడన్. ౩౬

తా. రతికేళియందు పాండిత్యము గడించి, యపాంగ ప్రసారములందు చాతుర్యము నార్జించి, మాటలయందు నైపుణ్యము సంపాదించి, తనకులుకు బెళుకులచే, సహజలావణ్యముచే నెంతటి ధీరునైనను జేపట్టి నిమిషములో స్వాధీనము జేసికొను కాంతామణి వచ్చి యాచించినను, ఏ మహాత్ముఁడు మనస్ఫూర్తిగ నిరాకరించునో, ఆతఁడే శివయోగిసుమీ.

క. కామాతురునకు నిద్రయు
సేమంబును మానము చెడుఁ జేటును నిజమున్
జేమియు సందియము వలదు
దామీఁదఁ బరత్రహాని యగునందురు బుధుల్. ౩౬

తా. కాముకునకు, ఇహలోకమున సుఖము కలుగునో లేదో సంశయము; గాని కీడుమాత్రము తప్పక కలుగును. ఇందుకు సందియము లేదు. కామలోలునికి పరలోకమున హానికలుగుట సత్యమని విద్వాంసు లందురు.

వ. కావున. ౩౭

తా. కాబట్టి.

క. మాటలు వేయుం జెప్పఁగ
నేటికిఁ దను నాత్మఁ జూడనీక సతతమున్
మాటైయున్న మనోజుని
గీటణఁపక శివునిజూచు క్రియ యొప్పడునే. ౩౮

తా. వేయి మాటలతోఁ బనియేమి? తనను, ఆత్మయందుఁ జూడనీయక యడ్డముగా నున్న మన్మథుని జంపక శివుని జూచుటకు వీలులేదు.

తే. గీ. తనకుఁ బుట్టినమన సిజుఁ । డానఁగణఁగి
పట్టికుదియించి తాళికెఁ । బెట్టలేఁడు
తెలిసి విశ్వాధికుని మహా । దేవుఁ బట్టి
లోపలను గొనన్నెట్లు చా । లునుజనుండు. ౩౯

తా. తనకు జన్మించిన వాఁడగు మనసిజుని దండింప శక్తి లేని వారలు- విశ్వాధికుఁడగు మహాదేవునిలోఁ బరచుకొను శక్తిగల వారగుదురా?

మ. పరవిత్తంబు తృణమాత్రమైనఁ గోరయక । భావింపకేభంగులం
బరకాంతం బరికింప కెట్టియెడలన్ । భద్రంబుగాఁ జూచుచుం
బరితృప్తి స్థితియున్న భావభవుని । భజింపుచా నిక్రియం
బరమజ్ఞానులకెట్టి కామహరణో । పాయం బెఱుగం దగున్. ౪౦

తా. పరధనమును మట్టివలెఁ దలంచుటయు - పరకాంతలఁ దల్లులవలె భావించుటయు, సదా పరమేశ్వరు నుతించుటయు, కామము నణంచుటకుఁ దగిన యుపాయములు

న. అదియుం గాక. ౪౧

తా. అంతియ గాక.

క. వేశకత్తెఁ బరనారులఁ
జూడంగా వలను తప్పి । చూడఁ బడినఁదాఁ
దోషం బుట్టిన వారల
తోడియుటులు చూడఁదగు న । తులధైర్యమునన్ ౪౨

తా. పరస్త్రీలను, జూచుటయే మంచిది కాదు. చూచినచోఁ దన సహోదరీమణులతోఁ బాటు చూడవలయును.

క. ఉల్లంగునఁ జరియింపఁగఁ
మేలును భావజుని మాయఁ । దూలఁడు ముక్తిన్
శ్రీలఁ గల్గు ముక్తికి
మూలము వైరాగ్య మంద్రు । మునివరు లెల్లన్. ౪౩

తా. ఇటు చరించువాఁడు, మన్మథ మాయలోఁ బడక ముక్తినొందును. మునీంద్రు లందఱు ముక్తికి వైరాగ్యమే మూలమనిరి.

క్రోధస్వరూపము.

క. తొలితొలి శిఖితన పుట్టిన
యిలుగాల్పక యొరులయిండ్ల । కేఁగునె కోపా

నలమును మునుడను గాల్పక
యలిగిన మొదట కేగునేర ♦ యంబోల యుఁగన్. ౪౪

తా. అగ్ని యంటు కొన్న యిల్లును, సొంతముగ గాల్చక యితరుల యిండ్లను గాల్చని యట్టుల, కోపము గలవాఁడు మొదట తనను నశింపఁ జేయక శత్రువుల మీదికిఁ బోవదు.

క. కోపంబునఁ బాపంబున
నేట్టున వేఱుగలదె ♦ యెప్పుడు మదిలోఁ
గోపము విడువని పాపికిఁ
బ్రాపించునె యిహపరార్థ ♦ ఫలములు పృథ్విన్. ౪౫

తా. కోపమునకు, పాపమునకు భేదములేదు. రెంటి నొకటిగా యని యార్యులు వచింతురు. కాన, అట్టి పాపాత్మునికి యిహపర సౌఖ్యము గలుగునా?

క. శోధించి చూడ నొక్కొక
బోధాత్మ ప్రముఖులైన ♦ సురలున్ మునులున్
క్రోధ విధేయులు గారే
క్రోధంబున శత్రుగెల్వఁ ♦ గు మనుజుల తరమే. ౪౬

తా. దేవతలేమి? మునీంద్రులేమి? ఒక్కొకప్పుడు క్రోధమునకుఁ లోఁబడి చేయరాని కార్యములు సేయలేదా? కానఁ క్రోధమునఁ శత్రువుల జయించుట దుర్లభము.

* ఉత్సాహము. *

నరయ దుఃఖహేతు ♦ వై జనించు క్రోధసంగతిం
బురుషునకుఁ దపంబు గాలి ♦ పోవు జపము నీరుగన్
కరుణ నేల గలియు సత్య ♦ గరిమ గ్రాఁగు మతి జెపుం
బరమ సుగుణవితతు లెల్ల ♦ బదిటఁ గలియుఁ జయ్యనన్. ౪౭

తా. సర్వదుఃఖములకు, నిలయమగు క్రోధమున్నచో యామానవుని తపంబు మంత్రోపాలగును, జపంబు నీరయి పోవును సత్యము, దయా మొదలగు సద్గుణములన్నియు మహాపాతకాలములై నశించును.

ప. అదియునుం గాక. ౮౫

తా. మఱియు.

సీ. అగ్నిపుట్టిన యింట । నఖిల సువస్తు చ
యంబును భస్మమౌ । నట్లు క్రోధ
వహ్ని యెవ్వని మద్ది । వాఁగు వాని స
కల సుకృతంబును । క్షణము లోన
యమని యమములతో । నియమనంబుల తోడ
ఘనతపస్థితి శిఖలతోఁ । గాలి కమరి
పోవుఁ గావునఁ గ్రోధ । భావమున్న నితనఁ
దెలియవలయును బుధుఁ । డెల్లప్పుడు
తే. గీ. కోపరహితుఁడైన శివుఁడు । క్రోధరహిత
మైన యోగయుక్త మనసము । పార్థివుఁడగు
నైన భావన పద్ధతి । భద్రాస్పదంబు
మైన నిర్వాణ సుఖపదము । మానవులకు. ౮౬

తా. నిప్పుల బడిన యింటి యందున్న వస్తువులన్నియు నెట్లు భస్మమై పోవునో అట్లే క్రోధముగల వాని సుకృత మంతయు భస్మమై పోవును, క్రోధముగలవాఁడు పాపకృత్యములు చేయవలసి యుండుటచేత బ్రహ్మకల్పము లనంతకాలము బుట్టుచు గిట్టుచుండును. క్రోధరహితుఁడై క్షణకాలము శివుని ధ్యానించినను వాఁడు ముక్తిఁ జెందును.

* ఉత్సాహము. *

సూలవాఁడు మాలవాఁడె । వారియొక్క శాంతి సం
శీలుఁడైన మునిసమాన । శిష్టువాఁడె యనాట సి
ద్ధాలిఁ దెలిసి క్రోధముడిగి । యున్నఁ గాని సత్క్రియా
జాలములు ఫలింప వెప్పు । జగతి బుధజనోత్తముల్. ౯౦

తా. శాంతిగుణముతోఁ గూడినచో చండాలుఁడు చండాలుఁడు గాడు. వాఁడు మునీంద్రుఁడు. కావున నీవిషయమును దెలిసి కొని, క్రోధము వదిలియున్న గాని తాముచేసిన సత్క్రియలు ఫలవంతములుగా జాలవు.

తే. గీ. పానవేటికిఁ గ్రోధంబుఁ బాయలేని
పచ్చిమాలకు వేదోక్త భవ్యనిష్ఠ
లేమిటికి నేటి గురుభక్తి యేటిశివుని
భక్తి వానికి నెక్కడి భక్తి భక్తి. ౫౧

తా. క్రోధంబు వదలజాలని వానికి ప్రాణమెందుకు? వేదోక్త మంత్రాచరణము లెందుకు? గురుభక్తి యెందుకు? శివభక్తి యెందుకు? అట్టివాఁడు విచారింపగా చండాల సదృశుడగును సుమా? వానికిభక్తి యుండినను నిష్ఫలము.

ఆ. వె. ఎందుఁ గ్రోధయుతున కెక్కడి శివయోగ
వినాశ్వరునకు వాని కెన్నిచాళ్ల
పెట్టువానిని యమవెట్టి దైనను నది
రోఁతగాదె రాజె ఱుఁగని వెట్టి. ౫౨

తా. క్రోధముగల వానికి శివయోగ మబ్బనేరదు. అట్టి వాఁడు శివునిగూర్చి యెన్ని నియమముల వలంబించినను వ్యర్థము సుమా? రాజెఱుగని వెట్టిచేయుట వలన గష్టమధికమే గాని భోగంబులు మాత్రము లేదు సుమా?

క. మునుగ్రోధా నలమితరుల
ఘనకౌటిల్యంబు వలనఁ గలుగుట నదిదా
ననవరతంబును శమతా
వనధారలఁ జల్లనార్పవలయు నిజముగాఁ. ౫౩

తా. ఇతరుల కుటిల సంభాషణములవల్లను- ప్రవర్తనమువల్లను- క్రోధాగ్ని జనించుచుండును. బుద్ధిమంతుఁడద్దానిని శాంతి యనెడి యుదకధారలచేఁ జల్లార్చ వలయును.

— * లోభ స్వరూపము. * —

ఉ. లోభము సర్వదుర్గుణములకు వసియించిన చోటు నైధన
ప్రాభవ పుణ్యసంపదల పాయముఁ బొందఁగఁ జేయుసద్యశో
లాభముఁ జెంద నీదనితలంచినఁ దానియుతాత్ము లెన్నఁడున్
లోభముపొంతఁ బోపుఘను లోపల నెంతయు బుద్ధిమంతులై

తా. లోభము సర్వ దుర్గుణముల కాలయము. అందువలన గీర్తి ప్రతిష్ఠలు నశించును. పుణ్యసంపద లడుగంటును. గాన ధీమంతులా లోభము పొంత బోక చరింతుర్రు.

క. కలలోని జాడనస్థిర
ములు హేయంబులు నసార! ములునై నధనం
బులు లోభ పరులు సుస్థిర
ములయని మదినమ్మి మోస! పోదురు జగతిన్. ౧౫

తా. కలయందుఁ జూచిన వస్తువులవలె నస్థిరములై తుచ్ఛంబులగు ధనంబులనే నమ్మియసారమగు సంసారమున బడినీదులాడుచు దరి గానక లోభపిశాచమున నావరింపబడి కొందఱు సంచరింతురు. కాని యదియంత యనిష్ట ప్రయోజనము.

సీ. తల్లిదండ్రుల నైన! దగు తరుణుల నైన
విడుతురు లోభంబు! విడువలేక
నిజకుమారుల నైన! సింధుబల్గము నైన
విడుతురు లోభంబు! విడువలేక
బంధుజనుల నైనఁ! బరమ మిత్రుల నైన
విడుతురు లోభంబు! విడువలేక
భవ్యశీలము నైన! ప్రాణంబు లైనను
విడుతురు లోభంబు! విడువలేక

గీ. వారిఁగనుఁగొని లోభవి! దూరులైన
వారునగుచుందు రు సువి! చారలీలఁ
జారునిర్వాణ లక్ష్మికి! వారికారె
భర్త లగుదురు శివ యోగ! భరితు లగుచు. ౧౬

తా. లోభులు గడ్డి గవ్వరైనను ధనంబును వదలలేక తల్లిదండ్రుల నైనను- కుమారుల నైనను- భార్యల నైనను- బంధువుల నైనను- మిత్రుల నైనను- చివరకు ప్రాణము నైనను వదలిపెట్టుదురు. అకటా! ఇట్టివారిని జూచిలోభరహితులు నవ్వుచుందురు. విచారింపగా నిట్టి వారలేకదా? మోక్షలక్ష్మీకృపా కటాక్ష పాత్రులగు చున్నారు.

ఆ. వె. లోభిదుర్జనుండు! లోభి కెక్కడి శివ

భక్తి? యేటి యోగ, యుక్తి? యెందు
వానికేల గల్గు, నంభుక్తిముక్తులు
వాఁడు సత్పథంబు, వాఁడుగాఁడు. ౫౭

తా. లోభియైనవాఁడు సమానులు. శివయోగము గాని, శివభక్తి గాని లోభికిఁ గలుగనేరదు. సన్మార్గమున వాఁడెపుడు చరింపఁడు.

క. ఘనలోభన హాత్మనిధన
మనలంబునఁ గాలు నొండె, నంబుపు పాలౌ
జననాథుఁ జేరుఁ జోరులు
గొనిపోదురు మూషకములు, గొనిపోవు నొగిన్. ౫౮

తా. లోభిధనము దొంగల పాలగును. లేనిచో నగ్నియందు గాలిపోవును. లేనిచో నుదకము పాలగును. కానిచో రాజుచే నపహరింపఁబడును. ఎవరికిఁ జేరనిచో మంటిపాలగును. సందియము లేదు.

క. గురువులకును దేవరకును
వరభక్తులకును మనీషి, వరులకు దీనా
తురులకుఁ జేరును లోభము
బోరయని యనఘాత్మ ధనము, బుధులు నుతింపన్. ౫౯

తా. లోభిత్వము లేనివానిధనము దేవతలకు- గురువులకు- భక్తులకు- పండితులకు- దీనులకుఁ జేరును.

క. లోభము విడువఁ గనేరని
ప్రాభవ పురుషుండు నిత్య, పటుయశుఁడు గదా
లోభము విడువఁగ నేర్చిన
ప్రాభవ పురుషుండు నిత్య, పటుయశుఁడు గదా. ౬౦

తా. లోభమును విడువఁజాలని వాఁడు జీవించియు మరణించినవాఁడే. లోభమును విడిచినవాఁడు మరణించినను యశశ్శరీరమున జీవించియున్నవాఁడే యగును. లోభికి నపకీర్తియు- దాతకుఁగీర్తియు గలుగునని భావము.

ఆ. వె. అఖిల దోషములకు, నాదికారణమును

నపయు శంబునకుని జాలయుంబు
నైనలోభమాత్ర నంగీక రించుట
నియతమ తులకెల్ల నీతి గాదు. ౬౧

తా. సర్వదోషములు- అపకీర్తియు లోభంబుననే జనించును. కాన నీతిమంతులు లోభంబు విడువవలయును.

క. తనమది లోభము విడువక
యనఘుఁడ యోగీశ్వరుండ నత్యంతతపో
ధనుఁడ సదాచార పరుఁడ
ననునెవ్వఁడు వానిమాట లవిప్రల్లదముల్ ౬౨

తా. ఎవఁడు లోభమును విడువక నేనే యోగీశ్వరుఁడను- సదాచార పరుడను- తపోనిష్ఠాగరిష్ఠుఁ డననియుఁ బలుకునో, అట్టి వానిమాట విశ్వసింప దగినది కాదు. వానిమాట లన్నియు నసత్యములేయని నమ్మవలయును.

సీ. ఘనతరంబగు లోభ మునఁ గూడఁ బెట్టిన.
ధనమెల్ల విషసమం బనియులోభ
విరహిత స్థితిగల విదిత శాకాహార
మైనను నమృతోప హారమనియు
తెలసిలోభ గుణంబు తెంపుమై విడిచినఁ
బెంపుచాలను గల్గి పృథులదాన
భోగవిహార సంపూర్ణ స్వభావుని
శివపూజ నాసక్త చిత్తులగుచు
తే. గీ. శివపురాణ శివస్తుతి శివకథావి
నోదములఁ బ్రొద్దుపుచ్చు చుం డుదురు శైవ
పరులు శివయోగ సిద్ధమృత వార్ధినోల
లాడుచును శివుఁదక్కన న్యంబులుడిగి. ౬౩

తా. శివయోగులు లోభమున నార్జించిన ధనమంతయు విషంబని తలంచి- లోభము లేకుండ నార్జించిన ధనము నమృతోప హారంబని తలంచి దానంబు లొనరింతురు-

భోగంబులను భవించుచు- శివపూజ నాచరించుచు- శివకథల వినుచు- శివ భజన సేయుచు- కాలము వెళ్లించెదరు.

క. చంచలములు ప్రాణములవి
చంచలములు సిరులుమిగుల। జంచలములుభా
వించఁగ పాయము లగుటయు
నించుకయును లోభమొలవ। దెయ్యెడనైనన్. ౬౪

తా. ప్రాణములే చంచలములు వానికంటె సంపదలు చంచలములు- వానికంటె యౌవనములు చంచలములు. కాబట్టిసజ్జను లీరహస్యము దెలిసి కొని లోభ మును వదల వలయును.

సీ. వేయును నేటికి। విలయాగ్ని చేత న
గాధంబు లైనప। యోధులేదు
నమృతాశ నావాస। మగుమేరు మందర
హిమవ త్ప్రముఖ శైల। సముదయమును
గూడంగ నేఁబదికోటుల యోజనం
బులుగల ధారుణీ। తలము నిముష
మాత్రంబు లోననుః। మాయయైయన రజః
పటలమ్మై పరమాణు। భాతినుండు
గీ. నవలి యంబరమును నిట్లు। యంబ రంబు
తక్క దక్కిన సకలభూ। తములు నంద
యడగు టెటిగియు నింకని।త్యమని యేప
దార్థ మాశించి విడువలే। రకట నరులు. ౬౫

తా. అక్కటా! బడబాగ్ని సహితములై యతిగంభీరములగు సప్తసముద్రములు- దేవతల కావాసములగు మేరుమందర హిమవత్పర్వతంబులు, ఏబదికోట్లు యోజనములు గలయీభూమియంతయు, క్షణ కాలములో పరమాణువువలె మెలంగుచునాకాశమున విలీన మగుట నెఱింగియు, ఏపదార్థము నిత్యమని భావించి జనులు లోభగుణమును విడువరో గదా?

వ. కావున. ౬౬

తా. కాబట్టి.

క. కనుఁగొనఁగ జగంబంతయు
ననిత్యమని మదిఁదలంచు నుడివో లోభం
బనుపగతు సంహరించెను
ననువసి యెఱుఁగంగ వలయు నచలిత బుద్ధిన్. ౬౭

తా. జగంబంతయును నిత్యంబని మనంబునకు దోచినచో, లోభంబుండ నేరదు.

—* మోహస్వరూపము. *—

సీ. మోహాంధకారంబు ముక్తిత్రోవకు మఱుఁ
గై యుండు నని చెప్పి రాదిమునులు
మోహంబు సాహసం బున విడిచిన యుత్త
ములు దుర్భవాంబుధి వలను జొరరు
వనితలు పుత్రులు బంధులు మిత్రులు
పశువులు మొదలైన బహుధనములు
ననయంబుఁ గూరిమి జనియింప నవి ఘటి
యింపంగ నవి చెడ నెడలమనసు
తే. గీ. లందునుడుగని దుఃఖాగ్ని యుండు నునుకఁ
జేయు సుకృతర పుణ్యులఁ జేరి మోహ
మదియ కాదె యోగీంద్రుల నైనఁ జెఱచు
మర్త్యులెంత సంయోగంబు మరిగి నేని. ౬౮

తా. మోహపిశాచ గ్రస్తులగు మానవులకు ముక్తి మార్గము దొరుకదు. మోహంబు వదలిన వారికి సంసార భయం బణుమాత్రము పొంద నవసరము లేదు. స్త్రీలు—కొమరులు బంధువులు— మిత్రులును— పశువులు— ధనము గృహము మొదలగు వాటి యందు కూరిమి గల్గుటయు— ఇందు నేదేని పోయి నపుడు మహాదుఃఖమునను భవించుటయు— మోహమని చెప్పఁ బడును. ఎంతటి మునీంద్రుల నైనను, నీమోహము తనవలలోఁ బడవేసికొనుచుండ మానవుల విషయమై చెప్పనేల?

క. అమ్మోహము సంగతి నిము

సన్మైనను నిలిచియున్న జనువకుఁ గడుఁగో
షమ్మగు నఁట తానని వా
సమ్మఁట మోహంబు సకల సంసారులకున్. ౬౯

తా. ఆమోహము నిముస మాత్రముండినను మహాదోషము సంభవించును గాన సంసారులకు మోహము మహా సంకటము.

చ. ఉడుగక మోహముల్లమున నున్నకతంబున నేకతంబునన్
మృడు మదినిల్పి మర్త్యులును మెచ్చఁగఁ గొల్వఁగ లేరు సత్యముం
గడునియమంబులున్ విహిత కర్మములుం దుదిమోక్షలక్ష్మియుం
జెడు భవపాశ బంధములఁ జిక్కులు వీడవు మోహ సంగతిన్.

తా. మోహము వదలక యుండినచో, రహస్యస్థలంబున గూర్చుండి నను— మనస్సునిల్పి యీశ్వరుని గొల్వఁ జాలఁడు. అతఁడు నియమంబులు, సత్కర్మములు, పరిపాలింపఁ జాలక పోఁగా సంసార పాశాబంధితుఁడై మోక్షలక్ష్మి నిగ్రహింపఁ జాలఁడు.

వ. మఱియు నత్యంత భక్తిపూర్వకంబుగా నిరంతరంబును హృదయ వాక్య ధన తను శుశ్రూషలునాలుగింటను గురువులం గొలువనిదియును, శైవాగమోత్తరోక్తమార్గంబున నఖిల సుర ముని నికరావతరణ సమన్విత శివ లింగార్చనా విశేష కృత్యంబులఁ బరమానుమోదంబుల దినములు గడపనిదియును, వైదికాచారపరాయణులై శివుఁడక్క- నన్యం బెఱుఁగక రాగద్వేష విరక్తులును, గురులింగ జంగమ భక్తియుక్తులును భవముక్తులు నతి పవిత్రులు నైన మహాభక్తవరుల నింటికిఁ దెచ్చి యుచితక్రమంబున బూజించి యలరింపఁ జేయనిదియును, శివోదితంబైన యోగంబవలంబించి మహానుభావులైన శైవుల దర్శించుటకై వారలున్న యెడలకుఁ జననిదియును, మనోవాక్కాయ కరణంబుల నచలితంబులైన తపంబులు గైకొననిదియును, సన్మార్గ వర్తులయిన పెద్దల బాడఁగని దయాభరిత భావంబునఁ బ్రోవనిదియును శివయోగీంద్రుల వల నయోగ రహస్యంబులు వినవలయునన్న విమల బుద్ధిజనింపనిదియు

ను, సరసగతి నతిచతుర వచన రచనల బ్రచురంబుగా గురు లింగ జంగమశివభక్తుల నభినుతించెడు గుణంబు జిహ్వకుఁగలుగనిదియును నశ్రౌత పాషండ శాక్తాది నానావిధ కుమతవర్తనుల యైన దురాత్ములఁ బరిత్యజింప నిదియును శివధర్మ తత్పరులై శిష్ట జనంబులైన శివ యోగీంద్రులఁ జేరి భజింప నిదియును శివమహిమంబులు సెప్పు బహుపురాణ కథాసుధారసంబు కర్ణపుటంబులఁ గ్రోల నిదియును శివయోగ జ్ఞాన జనితాభ్యంతర నిరంతరనితాంతసుఖాను భవంబున నస్పందిత నిరుప మానందంబునం బొందనిదియును మోహంబని చెప్పం బడును. ఇవ్విధంబున మానవుల కైవల్యదూరులం జేయుచు జన్మజరామరణ స్వర్గనరక ప్రముఖ నిఖిల దుఃఖాకర నిస్సార సంసార వ్యాపారంబుల వలన నతివ్యాకుల హృదయులంగా నొనరించు నదియుచుంగాక.

తా. గురువులకు, మహాభక్తితో చతుర్విధ శుశ్రూషలు చేయవలయును. శివాగమోక్తరములందు జెప్పినవిధంబున శివలింగార్చన మాచరింప వలయును. శివుఁ దప్ప నన్యుల గొలువక రాగద్వేష రహితులు గురులింగ జంగమభక్తియుక్తులు మహాభక్తులనగు సారాధ్య శిఖామణుల నింటికి దెచ్చి పూజించవలయును శివయోగాభ్యాసులైన మహాత్ములున్నయెడకు జనవలయును. త్రికరణశుద్ధిగా దపంబాచరింపవలయును. సత్పురుషులకు పెద్దలదయాపాంగ ప్రసారంబులఁ జూడవలెను. యోగ రహస్యంబుల శివయోగులవద్దకేగి వినవలెను. 'గురులింగజంగమ భక్తుల సంతోషమున నుతించవలెను. పాషండమతస్థుల త్యజించి శివధర్మ పరులగు శివయోగీంద్రుల గొలువవలెను. శివమహిమా ప్రతిపాదితంబులైన శివపురాణంబుల నాలకించవలెను. శివయోగ జ్ఞానంబున నాభ్యంతరపూజనం బాచరించి సదానందంబనుభవింపవలెను. ఇవియన్నియు- చేయక పోవుట మోహంబును బొందుట యని వచింపబడును. జన్మజరా మరణ స్వర్గనరక దుఃఖాదుల ననుభవింప జేయుచు కైవల్య దూరగా జేయునది యీ మోహమే సుమీ?

క. విలసిత సద్గుణ నివహం
బలలోపల మోహవశున కేటికి నింపౌఁ
వలపోయు సాంబుఁడిదికి

మలయజ పంకంబుఁ గోరఁ దాదికింపగునే. ౭౨

తా. మోహవశుఁడైన వానికి సద్గుణములు రుచింప నేరవు. పంది బురద మెచ్చునుగాని, పన్నీరు మెచ్చునా?

మ. వనితల్ దుష్కర్మలభాండముల్ ధనము సర్వంబుల్ ఘనంబైన దుః
ఖ నిదానంబు సుతుల్ దురాత్ములయిన సంగష్టంబుగా నన్వయం
బునకుల్ దుర్గతిఁ బొందఁజేయుదురు మర్త్యుల్ మోహాత్ములై చందముల్
గనియుల్ వేడ్కఁ దదీయ త్రితయ కాంక్ష దుర్బుద్ధియౌ లోకులకో?

తా. వనితలా? దుష్కర్మముల యాకరములు- గుణ్ణేష్టలకు- దుర్బుద్ధులకు నిలయము లు. ధనమా? సకలదుఃఖములకు నిలయము సుతులా? దురాత్ములయినచో వంశమునకు కళంక మాపాదింతురు. ఈవిషయము లన్నియుఁ జూచుచునే మోహవివశులై మానవులు ఈవస్తుత్రయము నందు పేక్ష వహించుట యెందుకో దెలియదు.

క. ధర్మవిరుద్ధ పథంబులు
దుర్మతులై చూపుచుందురు బాంధవులుల్
దుర్మతులు వారలమోసఁ
గూర్మిపోడను మోహాంధుడైన కుమతికి నెపుడున్. ౭౪

తా. బాంధవులును- దుష్టబుద్ధిగలవారైయధర్మమార్గములనే బోధింతురు. మోహవశుడగు వానికి దుర్మార్గుల యందే మూర్ఖగలుగు చుండును.

ఉ. ఎట్టిపదార్థమై నభుజియించిన యప్పుడు దుర్మలంబ యౌ
నట్టి పదార్థ సంచయము నంగదనుడికి సహించుఁ బాపముల్
చుట్టిన రాజ్యసంపదలు సొంపులు గైకొనఁ గోరుచుండు నే
పట్టున మోహయుక్తుఁడగు శాలియుఁ దెంతయు మోహ చిత్తుఁడై

తా. ఎంతటివిలువగలపదార్థమైనను-ఎంతటిరుచిగలపదార్థమైనను తినిన వెంటనేమల స్వరూపమునొందునుగదా? అట్టిపదార్థము నదనుదాగమువహించుటయు- పాపసంకులము గు రాజ్యసంపదల కాశించుటయు మోహయుక్తుడగు బాలిశుని కృత్యములు

తే. గీ. మెఱుపులును బోలె నిలుకడ లేనివైన

మిథ్యలగు దుర్భవస్త్రీలఁ మెచ్చియనుభ
వింపుచుగు మోహపరులై వివేకహీను
లగుచుఁ బరలోకచింత సేఁయంగ మఱచి. ౭౬

తా. పరలోక విచారమను మాత్రమునులేక వివేకములేక మెఱుపువలె క్షణకాలము కన్నులకు మిఱుమిట్లు గొల్పుకాంతామణుల మోహించి జనులునశించు చున్నారు.

క. మోహంబను శత్రుఁడిధ
మూహింపఁగ దొడ్డవాఁడు యొక్కొకయెడఁ దా
నో హా! తజ్ఞులనైనన్
సాహసమున ముంచుఁగ్రోయుఁ సంసారాబ్ధిన్. ౭౭

తా. శత్రువు లందరిలో మోహంబను శత్రువు మహాబలశాలి. ఆత డెంతటి పండితుని నైనను సంసార సాగరమునఁ బైకి తేలకుండ జుట్టుపట్టి ముంచు చుండును.

మాలినీవృత్తం. తెరువరు లొకచోటం దెల్లఁగాఁగూడి యయ్యై
పురములకు యథేచ్ఛం బోవుచుందంబు దోఁపం
బరువడి నెపుడున్ హా! బంధు సంఘంబు గూడన్
విరియఁగఁ గనిమోహావేశతం బొందనేలా. ౭౮

తా. బాటసారు లందరొక్కచోఁ గూడి తెల్లవారి జామున నే లేచియెవరి పనులకు వారెటుల బోవుచుందురో, అటులే బంధువు లందరు- ధనమున్నంతవఱకో, లేక బంధుత్వ మున్నంతవరకో, తన్నాశ్రయించి యుందురు. గాననీమాత్రమునకై ప్రేమ వహింపనేల?

క్రౌంచపద వృత్తం. గ్రాహక బుద్ధిన్ స్నేహము నొందం
గనప్పను బుడుకయొుఁ కగ్నిసమంబై
దేహము నెల్లన్ దాహము సేయుం
డెరువగు ననిమదిఁ దెలిసి సముద్య
త్సాహస వృత్తిన్ మోహము వీడన్
జగతి గిరియుఁ దృణగ సదృశతరంబౌ

నైహిక సౌఖ్యోన్నతి త్యాగము మరమో
హామువిడఁ దగుఁ బరగ మభిమత మైనన్. ౭౯

తా. ఐహిక సౌఖ్యము వదిలి పరసౌఖ్య మందిష్టము గలవాఁడై మోహామువదలినే నిఁ బర్వత మయిన తృణ సమానం బగును. పరసౌఖ్యము వదిలి యైహిక సుఖ మాశిం చి మోహ జాలమున బడినవానికి తృణమైనను బర్వత సమానముగా గన్పించును.

క. వృక్షమున రాత్రి బహువిధ
పక్షులు వసియించి తెల్లగ వాలంగ యథా
పేక్షలఁ జనుగతి బంధువు
లక్షయముగఁ గూడివత్తుర గర్మ్యో యెడలన్. ౮౦

తా. రాత్రియందుఁబిట్టలన్నియుఁ జెట్టుమీదఁజేరి తెల్లవారగనే పోవువిధముగ— కళత్రపుత్రాది బంధువులా యాసమ యముల ననుసరించి చేరుదురు. గాన వారియందు మోహాము పెట్టికొనుట వట్టిభ్రాంతిచేసుమా?

క. జనులు వెలియుపలదె మహాం
బునిధిం గాష్ఠములు గొన్ని పొదపికొని నడిం
జనుదెంచి యెడనెడన్ వి
చ్చిన యట్టుల కాదె సకలగ సృష్టియు నరయన్, ౮౧

తా. ఈప్రపంచ మందలి సృష్టియంతయు— మహాసముద్రమునవయియుండికొట్టుకొని వచ్చిమధ్యనొక చోటఁ గలసి మరల విడిపోవుకట్టెలవిధముగనున్నది గదా? దీనిజూచి మోహాము నొందనేల?

ఉ. తప్పక సర్వబాంధవ వితానము బుత్రులు మిత్రభృత్యులున్
జెప్పగఁ నున్న వారనుచుఁ జిత్తములో వలదున్ జనుండు వా
ల్మొప్పున మోహరజ్జుల నగ నుద్ధతిఁ గట్టుచు ధర్మమోలఁ ద
న్నొప్పన సేయనున్న కమన నుగ్రపు దాయలుగారె యారయన్.

తా. పుత్రులు- మిత్రులు- భృత్యులు— మొదలగు బాంధవు లందఱు తన్నుసుగతికి బంపించునని మానవులు తలంతురు గాని, మోహపాశముల బంధించి యమునిసన్నిధికి గొనిపోవుదురని తలంపనేరరు గదా?.

వ. కావున. ౧౩

తా. కాఁబట్టి.

క. పుత్రులపై మిత్రులపై
గోత్రులపై నింతలో మోహగుణము నిలిపినఁ
సూత్రగతి నదియొనరునకుఁ
జిత్రముగా బాధనంబుల్ సేయంజాలుఁ. ౧౪

తా. పుత్రుల మీదగాని, మిత్రుల మీదగాని, సగోత్రుల మీదగాని, మోహమే మాత్రముంచిన నదిబంధమునే గలుగజేయును గాని ముక్తి గలుగఁ జేయదు.

తే. గీ. మోహ నిర్మోహములు బంధ । ముక్తికార
ణంబులగుటను మోహ । గుణంబు ధైర్య
ముద్రయను కత్తితోఁగోసి । మోక్షసుఖముఁ
జూఱగొనవచ్చు వెసనది । సులభ మతము. ౧౫

తా. బంధ ముక్తులకు గారణము మోహనిర్మోహములు- కావున ధైర్యమను కత్తితో మోహలతను నరికివేయ వలయును. ఇటుల మోహము జయించి కాని మానవులు ముక్తినొంద జాలరు.

——। మదలక్షణము.। ——

చ. సకల కలాకలాప సువి । చారదుఁడై మదాంధుఁ డయ్యెనే
నొక యెడనైన మంచి గుణ । ముల్లమునంజొర నీకస్త్ర్యయల్
వికలతఁ బొందఁ జాలన వి । వేకియగుఁ శివునాత్మలో నెఱుం
గక భవబద్ధుఁడౌచు నప । కారము సేయును సజ్జనాళికిఁ ౧౬

తా. సకల శాస్త్రంబులు నేర్చిన మంచివిద్వాంసుడైనను మదాంధుఁడైనచోఁ జవిచేసికొనును. అతనికి మంచి గుణ మొకటియు పట్టుపడదు. శివస్మరణము సేయకయూరకుండు సంసార కూపమునఁబడి సజ్జనుల కపకారము సేయుచుండును.

క. విదితముగ నస్థిరపు సం
పదలు నిజములనుచు నమ్మి । ప్రల్లదుఁడై దు

ర్మదుఁడైన చెనఁటి మనుజుం
డె దురెఱుఁగక విఱ్ఱవీఁగు । నిమ్మహిలోనన్. ౮౭

తా. అస్థిరములైన సంపదలను స్థిరమని నమ్మి మదాంధుడు తనకెదురెవరు లేరని విఱ్ఱవీగుచుండును.

చ. సిరిక్రియ గాలిచందమున । శీతమయూఖుని భాతివిద్యుదు
త్కరము తెఱంగు నండి వియ । త్పవడి నంబుధ రాలిచాడ్పునం
తరుణుల మానసంబుల ప । థంబున వార్ధితరంగ భంగిన
స్థిరములు దేహముల్ మద వి । జృంభితు లౌదురు మర్త్యులేలకో.

తా. సంపదలు- వాయువు- చంద్రుడు- మెఱపులు- దీపములు- మేఘములు- తరుణుల మానసములు- తరంగములు- క్షణభంగురములైనటుల దేహములు క్షణభంగురములు గదా?. ఈవిషయమును దెలిసియు మదంబున కన్నుమిన్నుగానక కొందఱు చరించుటకేమి కారణమో గదా!

శా. దేహం బస్థిరమౌట గన్గొనిమదో । ద్రేకంబునం బొందకా
దేహంబు న్మనమున్ధనంబు నతిభ । క్తిన్ సద్గురు స్వామికి
న్నిహారాద్రి సుతామనోహరునకు । న్నిత్యంబు తద్భక్తియు
క్తాహీనాత్ములకు న్వివేకులగు వా । రర్పింతు రెల్లప్పుడున్. ౮౯

తా. వివేకులు దేహమస్థిరమని తలంచి మదోద్రేకము నొందక మహావినయముతో మహాభక్తితో గురుచరేశ్వరులకు తనుమనో ధనముల నిత్యమునర్పించి సేవించుచుందురు

క. కులశీల రూప విద్యా
బలధనముల వలన మదము । ప్రభవిలు నదియుం
గులశీల రూప విద్యా
బల ధనవంతులను గనినఁ । బాయదె జగతిన్. ౯౦

తా. కులముసత్ప్రవర్తనము- ధనము- రూపము- విద్యయు బలమును మానవులకు మదమును బుట్టించును. గానికులశీల రూపధన వంతులగు వారెంతటి దుస్థితి ననుభవించు చున్నారో, యొకసారి పరికించినచో నీధరిత్రి యందే మానవుండు మదంబును బరిత్యజింపడు.

క. కులము గలవారెచట ము
క్తులైరి కులహీనులెల్లఁ గుది నెచటను ము
క్తులు గారె యోగ జనులే
కులజులుగా కితరులేటిఁ గులజులు దలఁపన్. ౯౧

తా. సత్కులంబున జన్మించిన వారిలోఁ జాలమంది దుష్కార్యము లాచరించి న రకము చెందిన వారే గాని, ముక్తి నొందిన వారరుదు. కులవిచారమును వదిలి పరమాత్మను పాసించియే యనేకులు ముక్తి నొందిరి. నిజమువిచారింపఁగా యోగిజనులే కులీనులుగ్గాని యితరుల కులీనులని చెప్పదఁగునా?

ఆ. వె. నిగమ విహిత శీలఁ నిష్టుఁ డూర్ధ్వగతికి
నేగు శ్రుతివిరుద్ధఁ మింతయైన
నధమ గతికి నేగుఁ నట్లాట నంత సు
శీల వృత్తి ముక్తిఁ జెందు మతము. ౯౨

తా. వేదానుకూల విధంబున నాచరించిన వారూర్ధ్వ గతికేగుటలోఁ సంశయము లేదు. వేదవిరుద్ధముగ కొంచము ప్రవర్తించినను వాఁడధో గతికే పోవును. కావున సుశీ ల వృత్తియే యనఁగ సత్ప్రవర్తనయే ముక్తికి మార్గము.

క. మనసిజుని కంటె రూపం
బున నధికులు గలరె యతఁడుఁ పురహరు చేతం
గనుమాయన డఁగి పోయె న
నినఁ దక్కిన రూపు లెవ్వి నిత్యము లరయన్. ౯౩

తా. అహా! త్రిలోకంబు లందైనను మన్మథుని కంటె మించిన సౌందర్యశాలి లేఁ డుఁగదా! అట్టి మన్మథుడు సయితము ఈశ్వరునిచే భస్మమై చేయబడెను. ఇఁకన్నె వ్వఁడీ రూపంబును నిత్యమని నమ్మినదంబుఁ జెందును?.

క. మునుకొని కల్పాంతము దాఁ
క నభ్యసించినఁ జనపులకు కడ మెన్నఁడు లే
దనినను విద్యాధికులిం
క నెవ్వరైనను ధరిత్రిఁ గనుఁగొనఁ గలరే. ౯౪

తా. కల్పాంతము వరకు జమువు కొనినను, జమువున కంతము లేదనిగాని సర్వవిద్యాధికుని నొక్కనినైనను వెలుపడచి చూపించ గలరా? కావున విద్యను జూచికొని గర్వించుట తగదు.

తే. గీ. రజతగిరి లీలనెత్తిన రావణుండు
వానిఁదన తోఁకఁ గట్టిన వాలియును న
తని నొకమ్మునఁ దునిమిన దాశరథియు
బలిమియై నిల్చిరే ధరావలయమునను. ౯౫

తా. వెండికొండను నవలీలగా నెత్తిన రావణాసురుఁడును, వానిని తనతోకతో జుట్టి వేసిన వాలియును, అతనినొక బాణముచే బడఁగొట్టిన రాముండును, జని పోయినారనిన నిక యీధరిత్రియందెవ్వఁడు బలమును జూచికొని గర్వించును.

క. క్రమమున మునునృప వరుల
ధనము లెంతయుఁ గూర్చిరందుఁ దారం బైనం
దమతోఁ గొనిపోయిరె
యమర్త్య భువనంబునకు రసి యంబారంగన్. ౯౬

తా. తొల్లి రాజాధిరాజు లెందఱో ధనము నార్జించి ధరాతల యందున విడిచి చనిరిగాని, వారిలో నొక రైనను వెంట మూట గట్టికొని పోయిరే? కావున ధనంబుఁ జూచి, యేమూఢుఁడు మదంబు వహించును?.

క. ఊహించి యట్లగుటను గ
తాహంకృతి నుండవలయుఁ దనఘాత్ములు సం
దేహము వలదద మదజల
వాహాపటలమునకు గంధ వాహం బెప్పుడున్. ౯౭

తా. జ్ఞానులీరీతిగా నూహించి యహంకారమును వదిలి నిస్సందేహముగా నుండవలయును. మదమేఘమునకు నిటుల విచారించుట ప్రచండ మారుతము వంటిది.

—*మాత్సర్య లక్షణము.*—

శా. మాత్సర్యంబునఁ బ్రుంగుచుండె లరుగు పర్రాగ్నాడు వర్జించు వి

ద్వత్సంగంబు సమస్తదుర్గుణ నిజావాసంబగుఁ బాప ను
ద్వత్సంసార మహాటవీ పటుతర వ్యాపార నిర్ఘాత సం
విత్సౌఖ్య స్థితి శైవధర్మమునకున్ స్వావేగ దూపండగుఁ. ౯౮

తా. మాత్సర్యముతోఁ గూడికొని మానవులు విద్వత్సహవాసమును వదలి దుర్మార్గులై చరించుచుందురు. దాని వలన సంసార లంపటులై దుర్వృత్తులకు లోఁబడి శైవధర్మములను బరిత్యజించి నరకంబున కేఁగుదురు కాన మాత్సర్యంబు విడువ వలయును.

సీ. విద్యాధికులమని విఱ్ఱవీఁగెడువారు
మిక్కిలి ధనికులై మెఱయువారుఁ
బ్రకటిత ైశ్వర్య సం పదలఁ బొందెడు వారు
నిజకీర్తి దిశలనిండించువారు
నిబిడంపుఁ బ్రజకల్మిఁ బ్రబలుచుండెడు వారు
నెరయ దుర్జనగోష్ఠి నిక్కువారు
రూపరేఖా వయో రూఢిఁ గ్రాలెడు వారుఁ
గులశీలములు గ్రాలి చెలఁగువారు

తే. గీ. వీరువారననేల దు ర్వారగర్వ
భరితబహువిధ సంసార నిరతులెల్ల
నొక్కొకరి కంటె నధికులై,యుండనుత్స
హింతు రెంతయు మత్సరా క్రాంతు లగుచు. ౯౯

తా. విద్యావంతు లొకరిని మించి యొకరుండ వలయునని, పరస్పరము మాత్సర్యముచేతనే ప్రయత్నించుచుందురు. ధనవంతు లొకరిని మించి యొక రుండవలయు నని ప్రయత్నించుటకు నిదియే కారణము. భోగవంతులు, యశోవంతులు, సంతాన వంతులు, దుర్జన సహవాస ధురంధరులు, రూప వయస్సంపన్నులు, కులశీల సంయుతులు, వీరు వారననేల? మహాగర్వ సమేతులై సంసార రతులై యొకరిని నొకరతిశయించి యుండ వలయునని యందఱునిర్వ్యము ప్రయత్నించుటకే మత్సరమే కారణము.

క. ఒకకొందఱు మత్సరమున
నెకవెక్కుచుఁ గ్రిందమీఁదు నెఱుఁగక దుష్టా

త్సకులై తెలియఁగనేరరు
సకలంబును నీశ్వరాజ్ఞ జనియింపంగన్. ౧౦౦

తా. లోకంబునఁ గొందఱవివేకులు మత్సరమున నీసమస్తము నీశ్వరాజ్ఞవలన జరుగుచున్నదని తెలియలేరు.

క. ధూర్తుల సంగతిఁ బాయక
వర్తించు దురాత్ములైనవారలు వాదు
ష్కీర్తి యుతులైన మత్సర
మూర్తులు వారలకు భుక్తిముక్తులు గలవే. ౧౦౧

తా. ధూర్తుల సహవాసమొనర్చుచు మంచిచెడ్డల గుర్తెరుఁగక యసూయాపరులై యపకీర్తి కైనను దలయొగ్గి సంచరించు దురాత్ములకు భుక్తిముక్తులు సంభవించుట దుర్లభము.

సీ. క్షణభంగుర ప్రశస్తములు జవ్వనములు
సరసిజ దళబిందు తరళదములు
కరికర్ణ చపలముల్ కాయంబులన్నియు
విదితవైభవము బుద్బుదసమంబు
పుత్రదారాదు లద్భుత మాయ రూపులు
మిత్ర బాంధవకోటి మెఱుఁగు లట్లు
బహురూప ఘటనా ప్రపంచమీ సర్వంబు
స్వప్నవిధము జగజ్జాలమెల్ల
తే. గీ. నింద్రజాలోపమాన మూహించిచూడ
నింతయునునని మదిలోన నెఱుఁగలేరు
కుమతులగువారు మత్సర భ్రమితులగుచు
వారలకు నగమ్యంబు కైవల్య పదము. ౧౦౨

తా. అయ్యో! లోకులీ మాత్సర్యమునఁ జెడి పోవుచున్నారు. కాని సత్యమువిచారింపరైరి. అహో! యౌవనమా? క్షణభంగురము. తామర బిందువువోలె చంచలమైనది. శరీరములా? ఏనుఁగచెవులవలె నతిచంచలములు. వైభవములా? స్ఫటిబుగ్గలవంటివి. దారాపు

త్రాడులా? యశాశ్వతులు. మిత్రబాంధవులా! మెఱుపు వంటివారు. అనేక రూపంబుల భాసిల్లు నీప్రపంచంబంతయు- నిరూపింపఁగా స్వప్నసదృశము. ఈప్రపంచమును నింద్రజాలోపమానముగఁ గాంచనేరక మత్సరగ్రస్తులై మెలంగు కుమతులను గైవల్యపదముల భింపదు. కావున మాత్సర్యంబు విడువవలయును.

వ. మత్సర మనన్య శుభ ద్వేషంబు. ౧౦౩

తా. మత్సరమనఁగా- ఇతరుల మేలుఁజూచి యోర్వఁజాలకుండుటయే.

క. మత్సర రహితుల కనవర
తోత్సాహాన్వితుల కతుల యోగజనిత సం
విత్సుఖ పరవశ మతులకు
వత్సలుఁడై యుండు శివుఁడు పరముండగుచున్. ౧౦౪

తా. మత్సరమువిడిచి యోగము నవలంబించి యా యోగమువలన జనించు నానందరసము గ్రోలుచుం గాలంబుగడుపు మహాత్ములకు శివుండు తోడునీడైయుండును.

క. రభసమునకు జనసంగతి
ప్రభవించుచు నుండు మత్సరము దీనన గా
దె భవభయం బెడయుటుగక
యుభయ గతులంబొంద లేరు యుండురు రభముల్. ౧౦౫

తా. సంతోషమున జనులితరుల గొప్పచేయుచు నుందురు. దానినాలోచించి కొందఱతిమతు గొప్పచేయలేదను నమూఱునుబొంది దుష్కార్యము లాచరించి సంసారమునుండి తరించ లేకయు- ఇహలోక సుఖమునకు- బరలోక సుఖమునకు దూరులగుచున్నారు

క. తగులఁగ సంసర్గున దో
ష గుణంబులు పుణ్యములు నిజంబుగ ననుచున్
నిగమార్థంబులు మ్రోయుట
దగునె దురాత్ములకు గోడి తగులెవ్వరికిన్. ౧౦౬

తా. సత్సహవాసమున సద్గుణంబులును- దుస్సహవాసము వదుర్గుణంబులును సంఘటించునని వేదంబులు మ్రోగుచున్నవిగదా!. కావున దురాత్ముల తోడిస్నేహంబొనర్చుట కంటెఁ బాపకృత్యము వేఱొకటిలేదు.

క. ధరలోన రాజ్యదకాంతపు

గిరిప్రాంతను దర్పణంబుఁ బ్రేవంగనుంగొనఁగ
గిరికరి కరిగిరి యెట్లగు
సరిసద సద్భజను మిత్ర! చందమె కాదే. ౧౦౭

తా. చంద్రకాంతపు పర్వతమునందుగాని, దర్పణమునందుగాని- పర్వతము ప్రతిఫలించినచో ఏనుగుగాని? ఏనుగు-ప్రతిఫలించినచో పర్వతముగాని, కావటుల సత్పురుష సహవాసమున దుర్జనులుగాని, దుర్జన సహవాసమున సత్పురుషులు గాని, కాజాలరు.

ఉ. ఎత్తరి నెట్టివారి భజి యించిన నట్టిడనై చరించు న
త్యుత్తముఁడైన నెల్లెన నోలినవజ్ఞత నొందునైనఁ దా
హత్తుచుఁ దత్తదాకృతి యయాశశికాంతపు భాతిగావునం
జిత్తమెలర్ప నుత్తములఁ జెందుచుమానవ్రుఁడట్లకాఁదగుర్. ౧౦౮

తా. ఉత్తముల సేవించిన వారికి నుత్తమబుద్ధి లభ్యమగును. అధముల భజించిన వారికి నధమబుద్ధి జనించును. చంద్రకాంతమణి యందుఁ దనయాకార మెటులనుండిన నటులే ప్రతిఫలించి నటుల సదసత్పురుష సహవాసమున వారివారి గుణంబులు పట్టుబడును. కావున నుత్తముల సహవాసమే మంచిది ఎవరిని సేవించిన వారిబుద్ధియు గుణములు సంభవించును.

క. "త్యజదుర్జన సాంగత్యం
భజసాధు సమాగమ"మను భాషాగతుల
కజముగఁ జనునఁగ వినరే
యజస్రమును మనుజులిది యభార్థంబ కదా. ౧౦౯

తా. దుర్జన సాంగత్యము వదలుమనియు- సజ్జన సాంగత్యము చేయుమనియు- శాస్త్రములు వచించు మాటలు వినలేదా?

వ. కావున. ౧౧౦

తా. కాబట్టి.

క. అత్యంత సత్త్వగుణ సాం
గత్యంబున సాధుసేవ గలిగినఁగాలుం
గృత్యము లెవ్వియు నేటికిఁ
బ్రత్యయముగ దీనమత్స్య రం బెడ బాయున్.

తా. సత్వగుణమువలన సాధు సంసేవలభించి దానివలన మత్సరము నశించును. ఇతర ప్రయత్నములకంటె సాధుసంసేవకై ప్రయత్నించుటయే శ్రేష్ఠము.

క. ఈగతి నంతశ్శత్రుల
వేగమె నిర్జించి మదిని వేకము మైన స
ద్యోగాభ్యాస మునకు ను
ద్యోగము సేయంగవలయు నుడుగక యెపుడున్. ౧౧౨

తా. ఈరీతిగ నంతశ్శత్రువులగు కామక్రోధాదుల జయించి వివేకవంతుడై యోగాభ్యాసమునకును బ్రయత్నము సేయవలయును.

క. ఆలస్యంబున నూరక
కాలముఁ బుచ్చంగ నెపుడు గవియునో మృత్యు
వ్యాళంబని తెలిసి బుధులు
కాలము శివయోగ నిష్ఠఁ గడపఁగ వలయున్. ౧౧౩

తా. ముందు యోగమభ్యసింపఁ గూడదా? తొందరేమియని తలంచ గూడదు. "ఆశ్వస్తస్మిన్ హితో మృత్యుః" అను వచనము ననుసరించి మృత్యురూపమగు సర్పము వెన్నంటియే యుండును. ఈసంగతి దెలిసికొని పండితులు తమ కాలమును శివయోగ నిష్ఠయందే గడప వలయును,

క. మృత్యుసమమైన దుఃఖము
మృత్యుసమంబైన రుజయు మృత్యుసమంబౌ
నత్యంతభయము దేహికిఁ
బ్రత్యయముగ నొందుగలదె భావింపంగన్. ౧౧౪

తా. మనుష్యులకు మృత్యుసమమై నిత్యము జనించు- దుఃఖరోగ- భయముల- కంటె విచారింపఁగా మరొకటి భయంకరమైనది గలదా?

క. దారలు పుత్రులు మిత్రులు
నారాజ్యైశ్వర్యములును నాబంధములౌ
వైరగతినిది యెఱుఁగఁడు శ

రీతియుఁ దనుమృత్యు వరుసా। గించిన దాఁకన్. ౧౧౫

తా. భార్యాపుత్రులు- మిత్రులు-రాజ్యము-ఐశ్వర్యములు బంధములను విషయములు, దన్ను మృత్యువునోటు వేసికొను నంతవరకు జీవులు గుర్తింపఁజాలరు.

క. భువిలోన నెవ్వరికి మృ
త్యువు చేరువయగును వాని। కూహింపంగా
వివిధమ్ములగు నరిష్టము
లవశ్యమును దోఁచు మొదల। నవియెట్టులనన్. ౧౧౬

తా. లోకమునందు మృత్యువు సమీపించిన వానికి నపశకునముల నేకములుగ లుగును. వాటిని ప్రతిమానవుఁడు గుర్తింపఁగలయును.

—:అరిష్టలక్షణములు :—

సీ. దివిజ పథంబున ధ్రువుని శుక్రుని శని
ఛాయ నరుంధతి। సతినిమాన
వుఁడు గానకుండు నే। న్వఁడు వాఁడు మృత్యుసం
ప్రాప్తుఁడౌ నొకవత్స। రంబు మీఁదఁ
గిరణ విహీన భా। స్కరబింబమును గిర
ణావృతాగ్ని గనిన। యానరునకు
మరణ మేకాదశ। మాసంబు లరిగిన
నటమీఁదఁ గల్గు త। థ్యంబుగాఁగ
తే. గీ. జనుఁడు కలలోననైన దృ। ష్టమున నైన
రజతమును గాంచనమును మూ। త్రము పురీష
మును గరంబను బొందఁ గ్ర। క్కిన నతండు
నిధనమును బొందు నొకపది। నెలలుచనఁగ. ౧౧౭

తా. ఆకాశమందున్న ధ్రువనక్షత్రము-శుక్రనక్షత్రము-శనినక్షత్రము- అరుంధతియు నేమానవునికి గన్పించవో, ఆతఁడొక సంవత్సరము బ్రతికితద్వాతఁ జనిపోవును. ఎవనికిన గ్నిహోత్రము కిరణములతోగూడి కొన్నటులను సూర్యబింబము కిరణరహితముగనుగన్పించునో, అతఁడు ౧౧మాసముల మీద మృతినొందును.

ఎవఁడు స్వప్నమునందు గాని, ప్రత్యక్షముగాని, బంగారము- వెండి-మూత్రము, పురీషము కక్కునో యాతఁడు పదినెలలుగడిచిన తరువాత చనిపోవును.

క. ప్రేత పిశాచ కనక వ్రా
తాతత గంధర్వపురము లాలోకించున్
భూతలమున నేపురుషుం
డాతఁడు నవమాసములకు నసువులు విడుచున్. ౧౧౮

తా. ఎవఁడు, పిశాచముల, ఉన్మత్తచెట్లను, గంధర్వపురములను గాంచునో, అతఁడు తొమ్మిదిమాసములకు చనిపోవును.

తే. గీ. అరయఁగారణ మించుకయు నైనలేక
బలము గలవాఁడు బక్కగైన నలములేని
వాఁడు బలమైనఁ దెలియంగ బలయు వాని
బ్రతుకు నెనిమిది నెలలౌను భవ్యమతులు. ౧౧౯

తా. బలముగలవాఁడు, కృశించి నటులగాని, కృశించిన వాఁడంతకంతె కృశించి నటులగాని, యాకస్మికముగ కారణములేక బోచుండెనేని యాతఁడెనిమిది నెలలకు మరణించును,

క. ఘనరేణు కర్దమంబుల
మునిఁగి తనదు రెండు పాదములు ఖండములై
యునికిఁ గనుఁగొన్న మర్త్యుఁడు
తనువు విడుచు నేఁడు నెలలును దాఁటినమీఁదన్. ౧౨౦

తా. తానుబురదలోఁజిగబడినటులను, తన కాళ్లు రెండును ఖండములై పడినటులను కలం గాంచెనేని యాతఁడేడు నెల మీద మరణించును.

క. పసివడి గువ్వయు వాయస
మును గ్రద్దయు నాదియైన పులుఁగులు గడుగ్రొ
వ్వున నడుతల వ్రేసిన న
మ్మనుజుఁడు నెలలాఱుగాని మనఁడు ధరిత్రిన్. ౧౨౧

తా॥ గువ్వగాని, గ్రద్దకాని, కాకిగాని, మఱియే పక్షియైనను దననడితలమీద ముక్కుతోఁబొడిచినచో, అతఁడాఱుమాసములకంటె నెక్కువజీవించఁడు.

ఉత్సాహ వృత్తము

కపియుపాంసు వృష్టిచేతఁ గాకపంక్తిచేత మా
నవుని మస్తకస్థలంబునందు దీవ్రబాధ యు
ద్భవము నొంద నైదునెలలు తనువు నిల్చియుండు లా
గవుట నాల్గునెలలుసిగ్గుగ నతఁడు వేయునేటికిన్. ౧౨౨

తా॥ పరాగవృష్టిచేతఁగాని, కాకిసమూహముచేతఁగాని దనతలకు దీవ్రబాధ జనించినచో, నాతఁడైదు నెలలకంటె నెక్కువజీవింపఁడు. తననీడ గన్పించకున్నను, మఱియొక లాగు గన్పించినను, అతఁడు నాలుగు నెలలకంటె నెక్కువకాలము జీవింపఁడు,

వ. మఱియు నరుండు రెండు మూఁడు నెలలలోన జెడిపోవు నపగత మేఘంబైన యామ్యంబున మెఱుంగును నింద్ర ధనువును నుదకంబును గనినను దైలాజ్య దర్పణాభ్యంతరంబులఁ దనరూపంబు తలలేక తోఁచినను నొక్క మాసంబున జచ్చును. నిజశరీరంబు గోఱియ గనురును, శవగంధంబును గలిగిన నర్ధమాసాయుష్యుండగు స్నానాడినపదతలంబును హృదయంబును నప్పుడయెండినను సీరుద్రానంగ నంతకంతకు దాహంబగ్గలంబైన దశదినంబుల దీఱు. కపిమానగతుండై దక్షిణపుదిక్కునకుఁ బాడుచుం జనంగ గనినట్లునుంగాక సూర్యుం డుదయంబు సేయునెడ నతం డెన్నడికై యెదురుగా నరుగు, నెవ్వనికి నతిసన్నిధ్ధ్వాన నెలంగు. నొక్కటియు నాఁటియుఁ బొడమునో. ఎవ్వనికి రేయుం బగలు భోజనం బానరించు నప్పుడ మునంబున నూరక భయంబు పుట్టుచుండు వాఁడును దంపతధరాలయంబున కేఁగను నాఁ డొ౦ట నిశ్చయంబు. ౧౨౩

తా॥ మఱియు నతండు రెండు మూడు నెలలలోపలనే చనిపోవచ్చును. మేఘములులేక దక్షిణపు దిక్కున మెఱుపును గాని, యింద్ర ధనుస్సును గాని యుదకంబును గాని గాంచినను — నూనెయందుగాని, నెయ్యియందుగాని, అద్దము నందుగాని, తన యాకారము తలలేనిదై మొండెముగ గన్పించినను, అతఁడొక మాసములోపల జచ్చును,

తనదేహమునందు గొఱ్ఱె వాసనగాని, పీనుగవాసనగాని సంభవించిన వాఁడంతఁ బదు నైదు రోజులలోపల పరమగతిఁ జెందును, ప్రసరించిన పదస్థానము, హృదయమునప్పుడే యెం డిపోయినను, త్రాగిన కొలది దాహ మెక్కువ యయినచో నతఁడు పదిరోజులలో మృతి నొందును.

కోతిమీద నెక్కి దక్షిణపు దిక్కునకుఁ బ్రయాణమై పోయినటుల నెవండు క లఁగనునో, సూర్యోదయమున నా సూర్యుండు తనకెదురుగాఁ బోవుచున్నటుల నెవనికిఁ దోచునో, మిక్కిలి భయంకర ధ్వని యెవనికి వినఁబడునో రాత్రిం బవలు భోజన కాలం బుల మనంబున నెవనికి భయంబొదవక పుట్టుచుండునో, వాఁడు తప్పక యప్పుడే యమ నిల యంబున కేగుట నిశ్చయంబు.

క. వెలుఁగుచుఁ బలుగొటుకు నెవ్వఁడు
గలయు నెవఁడు తారకములఁ గానఁడు తనరూ
పిలలో నెవ్వఁడు వానికిఁ
గలయాయువు చెల్లుఁ బొలుఁగెఁ గాఁదగుఁ బ్రాజ్ఞుల్. ౧౨౮

తా. ఎవఁడు బద్ధుఁ గొలుకుచుండునో, ఎవనికనుకృతులు తిరుగుచు లోనికి పోవుచుండునో, ఎవనికిఁ దనరూపము గన్పింపదో, అతఁడు మరణించుట నిశ్చయము.

క. గగనమునఁ గ్రహతారలు
పగలెవ్వఁడు గాంచు దేవ| పతి ధనువెవ్వాం
డొగి రాత్రి చూచు నాయువు
తెగుట నిజమువారలకు న| తిత్వరితముగాన్. ౧౨౯

తా. ఆకాశంబున శుక్రుఁడు- బృహస్పతి మొదలగు నవగ్రహములను- అనఁగా గ్ర హసూచక ములగు నక్షత్రములను, పగలెవఁడు గాంచునో, రాత్రియందింద్ర ధనస్సెవని కిఁ గన్పించునో, అట్టి వాఁడు త్వరలో మరణించును,

చ. అసితము వామలోచనము| నందు జలంబు స్రవించుచుండు నె
వ్వని కరయంగ ముక్కుతుద| వంగుటగల్గి శీత్కారమొందు నె
వ్వనికి ముఖంబు రక్తనిభ| వర్ణము నాలుకమీఁద నల్పు నె
వ్వనికగు నాయువేమియును| వానికిఁ జిల్వక పోవుఁ జయ్యనన్. ౧౩౦

తా. ఎవనికి నెడమ నేత్రమునుండి కన్నీరు గారునో, ఎవని ముక్కు కొంచెము వంగి వికారగ గన్పించునో, ఎవని ముఖము రక్తమువలె నెఱ్ఱఁబడి పోవునో, ఎవని నాలుక

నల్పెక్కిపోవునో, ఆతఁడప్పుడే చనిపోవుట నిశ్చయము.

క. కలలోన నుష్ట్రగార్దభ
ములఁబూన్చిన రథము నెక్కి పురుషుం డెవ్వం
డల యామ్యదిశకుఁ జను న
క్కలుషంబున జీవితంబు గడచు నతనికిన్. ౧౨౮

తా. స్వప్నమం దెవఁడు గాడిదల చేతగాని, ఒంటెల చేత గాని, కట్టఁ బడిన రథము నెక్కి దక్షిణ దిశకుఁ బోవు నటుల గలంగాంచునో; ఆతఁడు వెంటనే మరణించును.

క. తడఁబడఁ బ్రాతఁ బడినం
గడువడిఁ దన్నొగయకుండఁ గప్పిరనుచు నే
ర్పడఁ గలఁగనిన మనుష్యుఁడు
తడయక జముప్రోలి కేగుఁ దద్దయుఁ బ్రీతిన్. ౧౨౯

తా. ఎవఁడు తడబడుచు, పాతరలోఁ బడి నటుల గాని, తానులేవకుండఁ బైన పదిమందిచే నణచి వేసినటులగాని, కలగాంచునో, ఆతఁడు యమ సదనమున కేగును.

శా. కర్ణద్వారములందుఁ బ్రేళ్లనిలుపం గా మ్రోఁత లేకుండినన్
స్వర్ణాదిత్యుని భంగి నేత్రయుగళిన్ సాకర్షణజ్యోతి స
ద్వర్ణంబై చెలువొందకున్న నరుఁడున్ దృల్లోలతా రక్తతా
పూర్ణ ప్రస్ఫుర మూర్ధ్వదృష్టి యయినన్ బొందున్ మృతిక్లేశమున్

తా. తన రెండు చెవులలో వేళ్లుఁ బెట్టి మూసికొని నపుడు లోపల ధ్వని లేక పోయినను, నేత్రములందు సూర్యునివలె గాంతి యక్కాగా బ్రకాశింప కున్నను, కనుగ్రుడ్లు త్రిప్పుట గల్గినను, ఊర్ధ్వదృష్టి జనించినను, దప్పక యాతఁడు మృతిఁ జెందును.

తే. గీ. బొడ్డులోఁ ద్రైన వదనంబు పొందుదప్పి
శుష్కమైనఁదాఁ గట్టిన శుభ్రవస్త్ర
ములు దనకుఁ జూడ నెఱ్ఱనైన నలుపు నైన
విధము దోఁచిన నరుఁడు వే వేగఁ జచ్చు. ౧౩౦

తా. తాను గట్టికొనిన తెల్లని వస్త్రము లెఱ్ఱవై దోచినను, నల్లనివై దోచినను, వె

టనే యతఁడు చనిపోవును.

క. ప్రకటంబుగ నిజభావ
ప్రకృతులు దలపోయ మగుడ। ఁబడు వెసనెవ్వా
రికినది యవ్విపరీతము
తికి నంత్యపుఁ గాలమరుగు। దెంచుట జగతిన్. ౧౩౦

తా. ఎవనికిఁ దనభావమును- తనయాకృతియును, విచారింపగా మారిపోవునో, ఆతనికి సంత్యకాలము సమీపించినదని తెలిసికొనవలెను.

ఆ. వె. ఒక్క-నాడి యందు। యుడుగక వాయువు
నడచెనేని రెండు। నాడులందు
మానవునకు సమము। గాఁగల్గు చనునేని
నతనియాయు వల్ప। మౌఁ బ్రబుధులు. ౧౩౨

తా. ఒకనాడియే వాయువుచేఁ జలించుచున్నటుల దోఁచినను, లేక నాడీద్వయమునందునో కేవిధమగు చలనము గలిగినటులఁ దోఁచినను, ఆతనికి వాయువు స్వల్ప మని గుర్తెరుఁగ వలయును.

—* కర్మ విచారము. *—

ఉ. కావున నీయదృష్టముల। కల్మష బుద్ధినెఱుఁగ నేర్చి దుః
ఖావహ మృత్యునాశ। కరమైన సదా శివయోగమార్గ లస
ద్భావన నభ్యసించి యమృ। తస్థిర సౌఖ్యముఁ బొందుటొప్పు నా
నావిధకర్మ పాశదళ। నం బొనరించుచు సజ్జనావళుల్. ౧౩౩

తా. కాఁబట్టి సత్పురుషులు నానావిధములైన కర్మములను త్రాళ్లచేఁ గట్టుబడక వాటిని దునాడు కలు చేసియుట్టి యదృష్టముల నాలోచించి సర్వదుఃఖాలయ మగుమృత్యువు వాతంబడ కుండు నటులను- నిరంత రాభ్యాస వశంబున సదాశివయోగమును వశపరచుకొని శాశ్వతానందము ననుభవింపఁ బ్రయత్నించ వలెను.

శా. ఆలస్యంబును బోలుశత్రువును ద। ధ్యంబెన్నఁ బ్రారంభముం
బోలంజాలిన బంధువుం గలఁడె యా। భూమిన్ స్థిరింగా సతా
నాలస్యంబొక యింతయైన మదిఁ జే। యం జూడకుద్యోగియై

వాలాయంబున యోగిగావలయు నిర్వాణాను రక్తుండిలన్. ౧౩౪

తా. ఈజగంబున మానవుల కాలస్యము బోలు- శత్రువును- ప్రారంభము బోలు మిత్రుండును లేడు. కావున మోక్షాభిలాషగల మానవులెంతు కంతయు నాలసింపక వెంటనే మహానురాగంబున శివయోగులు కావలయును.

క. యోగంబు నుభయకర్మ
త్యాగంబున గాకకలుగ ♦ దందు నవిద్యా
త్యాగమగున పుడమల వి
ద్యాగరిమము గలిగి యోగి ♦ యగునట మీదన్. ౧౩౫

తా. ఉభయకర్మములం ద్యజించినగాని, యోగి కానేరడు. ఉభయకర్మములనగా నజ్ఞానము- ఆలస్యము ననునవి. అందును నవిద్యా త్యాగము ప్రధానము. అవిద్య అజ్ఞానము నశించినచో నాలస్యముకూడ నశించును. కాన నజ్ఞాన నాశముచే విజ్ఞానము గలిగి యోగి యగును.

వ. అవ్విధం బెట్లనిన. ౧౩౬

తా. అదియెట్టులనగ

గీ. క్రియగలుగు వానికంటెను ♦ గర్మిష్ఠుడు క్రి
యాపి హీనుని కంటెను ♦ బావనుడును
నెందు లేడని తెలిసిన ♦ సిద్ధబుద్ధి
మహిం గ్రియా హీను గతినుండు ♦ మర్మమెఱిగి. ౧౩౭

తా. కర్మలాచరించిన వానికంటెం బాపాత్ముడును గర్మత్యాగికంటెం బుణ్యాత్ముడును ఎచ్చటను లేడని మర్మముగుర్తెఱిగి క్రియావిహీనుడగు జ్ఞాని విధంబున జరింపుట సకలశ్రేయోనిధానంబు.

ఉత్సాహ వృత్తము.

కర్మమలిన మెపుడు మేన ♦ గలిగియుండ నెంతయున్
నిర్మలుండు నయిన యాత్మ ♦ నిం గనంగ వచ్చునే?
మర్మమెఱిగి దర్పణంబు ♦ మలిన ముడుగ దోమగా
నిర్మలంబుగాక మున్న ♦ నీడగాన వచ్చునే. ౧౩౮

తా. ఎంతవరకు నీకర్మ మాలిన్యము గప్పియుండునో, అంతవరకు పరమాత్మను గాంచలేవు. అదియెట్టులనిన, మలినమగు నద్దమును నిర్మలముగాఁ జేయకుండిన దానిమాలిన్యము నందు ప్రతిబింబ మెటుల గన్పింపదో, అటులే కర్మ మాలిన్యమును జ్ఞానోదకమున శుభ్రపరచినగాని, జనులు పరమేశ్వరు ననుగ్రహ పాత్రులు కాఁజాలరు.

తే. గీ. ఉభయ కర్మంబు లెందాఁక ◊ నుడుగకుండు
నొలినదాఁక నొకటిపో ◊ నొకటిపొంది
యుండు దేహము గర్మముల్ ◊ రెండు పొలియ
నపుడుగాదె శరీరక్ష ◊ యావసరము. ౧౩౯

తా. కర్మద్వయ మెంతవరకు నశింపకుండునో, అంతవఱకు నొకటిపోయినను నొకటిదేహము నాశ్రయించియుండును. కావున గర్మద్వయము నశించినపుడే శరీర నాశనము యొక్కవిచార మవసరమని తోచునుగదా?

తే. గీ. అపున రావృత్తి పదము ◊ కర్మావలంబ
మునను సిద్ధించునది ◊ మోహమునఁ గడంచి
కర్మముల కోరిసలిపెడు ◊ కష్టజనులు
మూఢులని చాటు నాగమ ◊ ములు ధ్రువముగ ౧౪౦

తా. ఏకోరికయుఁ గోరక యెవండీశ్వరార్పితముగఁ గర్మ లాచరించునో, వానికి మోక్షంబు సిద్ధించుట నిశ్చయము. అటులఁ గాక కోర్కులతో కర్మంబుల నాచరించెడి వారు మూఢులని యాగమములు ఘోషిల్లుచున్నవి.

తే. గీ. వ్రతములను దీర్థములను ప ◊ వాసములను
దేవపూజలఁ గర్మికిఁ ◊ దీపిపుట్టు
సద్గురుఁడు గల్గెనేని ని ◊ ష్కర్మికివియుఁ
జప్పనై యుండు వేయును ◊ జెప్పనేల? ౧౪౧

తా. వ్రతములందేమి? తీర్థములందేమి ? ఉపవాసములందేమి? దేవతార్చనలందేమి? కర్మనిష్ఠగలవానికిఁ బ్రేమజనించును, నిష్కర్మికి సద్గురుఁడొకండు గల్గినఁజాలు. ఈకర్మలన్నియు నతనికిఁ జప్పగానుండును. అనఁగా రుచించవని భావము.

క. కడగట్టిన కౌమోదపగిది

నెడయాఁడు క్రియాభియుక్తుఁ । డిట నిష్క్రియుఁడై
యొడిసెలను ఱాయి చనుకై
వడితత్త్వము గలయు బంధు । వర్గముతోఁ దగన్. ౧౪౨

తా. కర్మాభిలాషి ఓడస్తంభము గట్టిన యోడవలెనెల్లగా గమ్య స్థానముఁ జేరును. నిష్క్రియుఁడు యొడిసెలనుండి రాయి రువ్విన శీఘ్రముగా నది గమ్య స్థానము జేరునటు లద్వైతి బంధుబృందముతోఁ గూడ తత్త్వమున గలియఁగలఁడు.

తే. గీ. పసిఁడి యినుప సంకెలియల । భంగులైన
పుణ్యపాప కర్మంబులు । పొందకుండఁ
గర్మియయ్యును జగతి ని । ష్కర్మ జన్ముఁడు
వనజపత్రము నీళ్లఁ బోం । దని విధమున ౧౪౩

తా. ఎవండు బంగారమును నినుపసంకెల గా భావించునో, అతనిపుణ్య పాపంబు లంటు నేరవు కావున మానవులు కమలపత్రంబులందలి నీటి బిందువులం బోలెఁ గర్మి యయ్యు లోకలీకళ నిర్వాణముగా నాచరించుచుఁ గర్మరహితునివోలెఁ జరింప వలెను.

కం. ధర్మా ధర్మము లనియెడు
కర్మంబులు రెంటివలన । గట్టువడక ని
ష్కర్మ గతిఁ జరించెడి యా
మర్మము సద్గురు కృపాసు । మన్వితుఁ డెఱుఁగున్. ౧౪౪

తా. కావున ధర్మా ధర్మములను కర్మద్వయంబు వను గట్టుపడక నిష్కర్మమార్గమునఁ జరించు మర్మమును సద్గురు కృపాపాత్రులగు వారలు తెలియఁగలరు?

సీ. శ్రీగురు కరుణావి । శేషంబు గలిగియు
నజ్ఞాన తమమెల్ల । నణఁగ దేని
నజ్ఞాన తమమెల్ల । నణఁగియు నిజతత్త్వ
మిదియని చూడంగ । నెఱుఁగఁ డేని
తత్త్వసందర్శన । తత్పరుండయ్యును
సంశయంబులు విడ । జాలఁడేని
సంశయంబులు విడ । జాలియు నిహలోక

పరలోక సౌఖ్య విభ్రాంతుఁడే ని
తే. గీ. భ్రాంతివిడిచియు సతతతీర్థవ్రతోప
వాసజపహోమ పితృమేధ వరసురార్చ
నాదికృత్యంబు లను మోహంబు గలుగు
నేనియెఱుకకు నిదిఫల మేతలంప. ౧౪౫

తా. సద్గురు కృపగలిగినను నెవనికి నజ్ఞానము నశింపదో, అజ్ఞానము నశించినను తత్వమిది యనియెవఁడు గుర్తెఱుఁగడో, తత్వమును గన్నులార గాంచుచున్నను నెవనికి సంశయములు నశించవో, అవినశించినను- నైహికాముష్మిక భోగంబు లందెవండు భ్రాంతి నొంది యుండునో, భ్రాంతినివిడిచినను నెవనికిఁ దీర్థములందును- క్షేత్రము లందును- వ్రతము లందును- ఉపవాసము లందును- జపము లందును- హోమము లందును- దేవతార్చనాది కృత్యము లందును మోహంబుగలిగి వర్తించునో, అతఁడు ముక్తి నొందఁజేరఁడు. జ్ఞానము గలిగినను- నట్టివానికి సర్వము వ్యర్థము అనఁగా జ్ఞానవంతుఁడయ్యు- సర్వవిషయములు దెలిసియు- విషయవాసనా పీడితుండయిన జనునకు సర్వము వ్యర్థమేయని భావము.

క. ఎడదవ్వుల రజ్జుశుక్తిం
బొడఁగని భుజగమును వెండి బోలిచి మఱియే
ర్పడఁ గనుఁగొని తెలిసినకై
వడి మిథ్యా భ్రాంతి యుడుగ వలయుం దజ్జ్ఞల్. ౧౪౬

తా. దగ్గరగాని, దూరమందుగాని, త్రాడుచూచి పామనుకొనియు- ముత్యపు చిప్పనుజూచి వెండియనియు- తలంచి భ్రాంతినొందినను- దిరిగి యథార్థమును గనుగొనిన తరువాత నెటుల భ్రాంతిని విడుతురో, అట్లే ప్రపంచ మందలి భ్రాంతివదిలి శివస్వరూపముగా నెఱుంగవలెను.

క. ఈక్షితిఁ గాశీక్షేత్రకు
రుక్షేత్రము లాదిగాని రూఢములగు పు
ణ్యక్షేత్రములకు నడుగన
పేక్షింపు దురాత్మ తీర్థ మెఱుఁగని వారల్. ౧౪౭

తా. ఆత్మతీర్థముల గుర్తెఱుఁగని వారైకొండఱు కాశీక్షేత్ర కురుక్షేత్రములాదిగా

గలతీర్థంబుల నరుగ నపేక్షింతురు.

శా. అంతస్థంబగు నాత్మతీర్థము పరి । త్యాజ్యంబు గావించి వి
భ్రాంతిన్ బాహ్యనదీ విశేషములఁ । బెప్పన్ వించుఁ గాన్లి చంబో
నంతంతం దిరుగాడు వారలు వెసన్ । హస్తస్థ రత్నంబున
ల్లంత న్వైచుచు గాజు పూసయెడ న । త్యాసక్తి గొట్టారయున్.

తా. తనలోన నున్న తీర్థంబుల వదిలి బాహ్యతీర్థమహిమలు వచింప మొదంబునఁ గాల్లీడ్చుకొనుచు నంత వరకుఁబోవుట- చేతియందున్న రత్నంబును బారవైచి గాజుపూసకై దిరుగుట వంటిది సుమా?

చ. మకరము లాదిగాఁ గజల । మధ్యమునందు వశించు జీవజా
లికిని నభఃపథంబునన । తిర్యగితంబునఁ బాలుపక్షి గా
లికిని జలాంబ రాంతర వి। శేషము బొందునె యెందునైన ఁబా
యక మఱియట్లకాదె తమ। యాత్మ నెఱుంగని భ్రాంత చిత్తులున్.

తా. నీటియందు దిరుగు మొసలు- చేపలు మొదలగు జలజంతువులకును- ఆకాశంబునఁ బరుగెత్తెడి పక్షిజాలంబు నకును- జలాంబరాంతరముల విశేషంబులు దెలియనేరని యట్టులు- మానవులును- భ్రాంతులై తమయాత్మల గుర్తెఱుంగ నేరకున్నారు.

క. ప్రియమలరగ ఁదీర్థంబులు
పయః ప్రపూర్ణములు దేవ । పరిసరము శిలా
మయములని బుధులెఱిఁగి ప్ర
త్యయముగ నీక్షింతు రాత్మ । నన్నియు నమనన్. ౧౪౦

తా. తీర్థములన్నియును పయఃపూర్ణములనియు- దేవాలయందఱు శిలామయములు లని యెఱిఁగియు పండితులాత్మ యందే యన్నియుఁ గాంతురు.

తే. గీ. తానపటి కేగినను మఱికి । తానెకాక
యితరుఁడగ నేర్చునే జను । ఁడే విధమున
బుద్ధిఁ జూపంగ భావంబు । శుద్ధమైన
నఖిల తీర్థంబులును దన । యందె లేవె. ౧౪౧

తా. తానెక్కడికి వెళ్ళినను బ్రజలందఱు తనను నితరునిగ జెప్పక, తన పేరు చే- త

నయాకారమునే చెప్పఁటుల- మనంబు పరిశుద్ధమైనచో సమస్తతీర్థంబులును దనయందే గలవు. కానభావశుద్ధి యావసరము.

—* శరీరతీర్థ వివరణము. *—

వ. అవిమోక్ష్యావి యనిన. ౧౫౨

తా. అవియే వియన.

క. అమరగ భ్రూనాసామ
ధ్యమమగుఁ గాశీస్థలము ప్రయాగ యగుర్ హృ
త్కమలము శ్రీపర్వత ము
త్తమాంగమని చెప్పుమగు గ దాతత్త్వ విదుల్. ౧౫౩

తా. కనుబొమలకు నాసికకును మధ్యనున్న స్థానము, కాశీక్షేత్రము. హృత్పుండరీకము ప్రయాగక్షేత్రము. శిరంబు- శ్రీశైలము. అనితత్త్వవేత్తలు వచింతురు.

క. అగుజ గతిలోఁగు శస్థల
ము గురుక్షేత్రంబు ఫాల సీ మునఁ గేదారం
బగు నంద్రదు మఱియుఁ దీర్థము
ల గణితముగఁ దనువునంద సీ యనయము నుండుర్. ౧౫౪

తా. మఱియు- గుళక్షేత్రము గురుక్షేత్రము కేదారమును ఫాలంబున గలదు. అ ఫాల ప్రదేశమే శైవక్షేత్రములుగఁ జేర్కొనఁ బడినది. తక్కిన తీర్థము లన్నియునిటులనే యాత్మయందే గలవు.

ఆ. వె. అరయ నిట్లుయగుత యాత్మ తీర్థము విస
ర్జించి బాహ్య తీర్థ సేవసేయఁ
గోరి భ్రమసి తిరుగు కుమతుల నేమనఁ
గలుగు దీనిఁదెలియ వలదె బుధులు. ౧౫౫

తా. కావుననిట్లు విలసిల్లెడి యాత్మతీర్థంబుల వదిలి బాహ్య తీర్థంబుల కాశించి తిరుగు కుమతుల నేమన వలయును?

క. జనుఁ డిట్టివె కాప్రువ భ్రాం

తి ని పేశిత బుద్ధినన్య ♦ తీర్థములాడక
జనకతన యాత్మగడు శా
వనుడని సందేహ ముకుగ ♦ వలయును బేర్మిన్. ౧౫౬

తా. జనులాత్మ యందలి తీర్థంబుల గుర్తెఱిగి భ్రాంతులై యన్య తీర్థంబులపొంతఁబోక తనయాత్మయె మిక్కిలి పవిత్రమైనదని తలంచి సంశయములుడుగ వలయును.

——* కర్మయజ్ఞ దూషణము. *——

క. శ్రుతిచెప్పెడి నవిభ్రమ మై
క్రతువులు సేయుదురు మోక్ష ♦ కాంక్షను హింసా
యుతియని తలఁపరు తమతమ
మతిలోపలఁ గొందఱిట్టి ♦ మాయయు గలదే. ౧౫౭

తా. వేదములు చెప్పిన వనిభ్రాంతితోఁ గొందఱు మోక్షకాంక్షులైయాగములుచేయుదురుగాని, అదిజంతు హింసా కరమని కొంచెమును దలంపరు గదా? ఆహా! యిట్టి మాయయెందైన గలదా?

శా. యాగంబుల్ నిగమోక్తమై చెలిపి దే ♦ హాంతంబు నన్నాకలో
కాగారంబున నుండుఁ గొంతదడవ ♦ త్యంతోత్సవ ప్రాప్తుఁడై
వేగం బారఁగఁ గ్రమ్మఱి న్నగిచి యు ♦ ర్వింబుట్టునానాక్రియల్
రాగద్వేషముఁ బొంది సేయునపవ ♦ ర్గాపేక్షతిం గల్గునే. ౧౫౮

తా. వేదముచెప్పిన చొప్పున యాగంబు లొనర్చియు దేహాంతమున గొంత కాలము వఱకు స్వర్గలోకంబున నుండిభోగంబు లనుభవించితిరిగి భూమియందు జన్మించి నానా కర్మలకు లోనై రాగద్వేషములను వలయందు చిక్కి కొని తిరిగి జన్మపరంపర ననుభవింప వలసినదేగాని మోక్షమేగతిని వారికిఁగల్గును? అనఁగా మోక్ష మెప్పటికిని వారికిఁ గల్గదనియే కవిహృదయము.

ఉ. అక్కట నిర్దయం బశువు ♦ లంచున నాథలు మేక పోతులన్
ప్రుక్కఁక చంపి నంజుడులు ♦ సొక్కుచు నిక్కుచు నెండుకొల్లలన్
గ్రక్కున నట్టి మేకలకు ♦ గోలము గూసిన నెల్లఁగాక వా

రెక్కడఁ మోక్ష సౌఖ్యమది ♦ యెక్కడఁ జిత్తమునందలంపఁగాన్.

తా. అయ్యో! దయావిహీనులై పశువులని మేకపోతులను గొందఱు జంపుచు మాంసమును దినుచు- సోమయాజులమని నిక్కుచుందురు గాని, వారికిమోక్ష సుఖంబించు కంతయూలేదు సుమీ? నిజము విచారింపఁగా నామేకలకుఁ గాలము మూడి యేగుటయే గాని, వీరికిమోక్ష మొసగుటకై చనుటగాదు.

తే. గీ. కర్మబీజంబు సంకల్ప ♦ కలనమునన
యంకురింపుచు నంతంత ♦ నతిశయిల్లు
నది యసంకల్ప మనుకుఠా ♦ రాహతినిజ
వముదలిర్వంగ ఖండింప ♦ వలయుమొదల ౧౬౦

తా. కర్మయను విత్తనము సంకల్పమున నంకురింపుచు మహావృక్ష మగును గావ దానిని బ్రాజ్ఞులా సంకల్ప రాహిత్య మను గండ్ర గొడ్డలిచే మొద లంట నరికివేయ వలయును.

—* జ్ఞానయజ్ఞ ప్రాశస్త్యము. *—

తే. గీ కర్మమెల్లను భోగైక ♦ కారణంబు
జ్ఞానమెల్లను మోక్ష భా ♦ జనమె యగుట
కర్మయజ్ఞంబు వలని యా ♦ కాంక్షలుడిగి
సతతె విజ్ఞానయజ్ఞంబు ♦ సలుపవలయు. ౧౬౧

తా. కర్మయంతయు భోగముల కాలయము. జ్ఞానమెంతయు మోక్షమునకుదాపు. కావున కర్మయజ్ఞంబు నందలి యాశవదులుకొని నిరంతరము విజ్ఞానయజ్ఞము చేసవలందింపవలయును.

చ అరయఁగఁ ద్రాడుపామనిభ్రాన్ యంబును బొందినమాత్రలో విషం
బరుగఁగ నెక్కఁజాలమైనన్ నాత్మఁగలంగక త్రాడుగాక నాఁ
బారయదు తద్విషంబును బ్రబ్ బుద్ధుడు నిట్లుగుఁ గర్మకోటులన్
సగబారయుండ కర్మఫలన్ శంకవహింపమిఁ జేసియెత్తఱిన్. ౧౬౨

తా. త్రాటిని జూచిపామని భయంబు నొందినవో, విషం బెక్కుట నిశ్చయమై

ప్రాదు గాక పాపమైనను మనంబున భయంబు నొందనిచో నిక బాధ యుండునా? క ర్మ కోటులందలి కర్మ ఫలం బనుభవింప గోర మిచేత జ్ఞానితోఁ దుల్యుఁ డెందును గాబఁ బడఁడు.

క. వేయేమి నృయముమొవక
యేయాయాసమును లేక హింసాక్రియలు
జేయక యుండఁగ మోక్షు
శ్రీయొందుట జ్ఞానమఘముకే సేయగవలజే.

తా. ఆయాసమును మాత్రమునులేక, హింసాకర్మములఁ బరిత్యజించి జ్ఞాన యోగ ము సేసినవారికి మోక్షముసులభముగా లభించును.

వ. అది యెట్లం కేని. ౧౬౪

తా. అదియెట్లు లనఁగ.

చ. అరయఁగఁ జిత్తబుద్ధులు న హంకరణంబును గూర్చిబుత్విగా
వరణముఁ జేసి యప్లు ప్రణ వంబొక యూపముఁ జేసి యింద్రి యో
త్కరమును ప్రాణముల్ పదియు గా పశుసంతతి గాన నాహతస్ఫు
రదురుమంత్రఘోషణము పొంగుచునింగిఁ జెలంగి మ్రోయఁగాన్.

మత్తకోకిల
సేమమార విశుద్ధచక్ర శిశిస్థలంబుల మధ్యమున్
హోమకుండముఁ జేసియందలి జ్యోతిలోపలఁ దత్పశు
స్తోమముం దగవేల్చి యంతట సోమపానముఁ జేసి ని
ష్కామభావన సోమయాజియుఁ గాఁదగున్ సుజనుండిలన్. ౧౬౫

తా. మానవులు- చిత్తము- బుద్ధి-అహంకారములను మూడింటిని బుత్విజులనుగా గావించి ప్రణవమను యూపస్తంభమును జానేంద్రియ సమూహ మును- దశప్రాణ ములను- పశుసంతతిగా నొనర్చియనాహత చక్రమున మంత్రధ్వనులు మిన్నుముట్టు నటు ల్రమోయుచుండ, విశుద్ధచక్రశశి స్థలములమధ్య హోమకుండము దీసియచ్చట వెల్గుచు హాజ్యోతిలోఁ బైపశు సంతతిని వేల్చినిష్కామ భావన సోమపానమునం జేసిసోమయాజు

రై మెలంగవలయును. అట్లుగాక కేవలపశుయాగము లొనర్చువారిని సోమయాజు లనిచె
ప్ప వచ్చునా?

క. ఏమతమును గాదని మఱి
యీమతము పరిగ్రహించి యొలమిఁ జెలువఁగా
శ్రీమెఱయు జ్ఞానయజ్ఞం
బేమియు సందియము వలవ దిచ్చును ముక్తిన్. ౧౬౭

తా. అన్నిమతముల వదిలి యీశివయోగుల మతము స్వీకరించి ప్రేమచే జ్ఞాన యజ్ఞం బొనర్పఁ దప్పక ముక్తి గలుగును.

క. నానావిధముల నిట్ల
జ్ఞానముఁ దలఁగింపఁగా నిజంబారఁగ సు
జ్ఞానంబొడఁగూడును సు
జ్ఞానము దక్కంగ మోక్షసౌఖ్యము గలదే. ౧౬౮

తా. అనేక విధములుగా నున్న యజ్ఞానము పోనడంచిన గాని సుజ్ఞానము గలుగ నేరదు. అట్టి సుజ్ఞాన ప్రాప్తి కంటె మోక్షసుఖము వేఱుగఁ గలదా?

సీ. సల్లలితజ్ఞాన వల్లరీజాలంబు
నెట్టన దట్టమై చుట్టుకొనఁగ
సదమలంబగు సూరిజనవాక్ప్రసూన సం
శోభిత గంధంబు సుడియుచుండఁ
బరిపక్వ ఫలములఁ బ్రాలిన యాగమ
వేదాంతశాఖల వినుతికెక్క
వడమటఁబలు తెంపున కడుచల్లనగుగాలి
మొయివచ్చు నమృతంబు మేసఁజిలుక
తే.గీ. రమ్యతరతత్త్వసంజ్ఞికారామభూమి
జలన లేనిసమాధి యోగాసనము గాఁగ

నున్నతానంద మయవృత్తి నుండుటొప్పు
నెన్నియుక్తులు నీయుక్తి కీడుగావు. ౧౩౯

తా. ముప్పదియాఱు తత్త్వములచే (బ్ర)కాశించు చక్కని యుద్యాన వనమున సుజనులు- నిర్మలము- నిశ్చలవమునగు సమాధి నిష్ఠచే యోగ ముపాసించవలెను. ఆయారామ భూమియందు నాతప బాధలు లేకుండ జ్ఞానలతల సమూహము దట్టముగా వ్యాపించి యున్నది. పండిత జనుల వాక్కులను పుష్పముల వలన గుప్పుగుప్పున నే తెంచుమంచి పరిమళముతోట యంతంతటను వ్యాపించి యున్నది. బాగుగాఁ బండిన ముక్తి ఫలంబులచే నేలమీదకు వ్రాలిన ఆగమములు- ఉపనిషత్తులు- అనుకొమ్మలచే నా సుందరోద్యానము విలసిల్లు చుండును. పడమటి నుండి వీతెంచు గాలితో వచ్చెడి యమృత బిందువులు శరీరము నందు హాయిని గొల్పుచుండును. కావున నిట్టి యుద్యాన భూమియందు నిశ్చల సమాధి మగ్నుఁడై నిర్మలానందమున నుండుట తగును. ఎన్ని మార్గము లితరము లున్నను- దీనికిఁ దుల్యములు గావు.

వ. ఇత్తెఱంగున. ౧౪౦

తా. ఈవిధమున.

క. శివయోగంబగు నంతకు
నవిరతము నకామవృత్తి నర్హంబగు క
ర్మవితానము సేయుచు నది
శివార్పణము సేయునది విశేషము జగతిన్. ౧౪౧

తా. శివయోగ సిద్ధిగలుగు నంతవఱకు నిష్కామ బుద్ధితో గర్మలనాచరించి శివార్పణము చేయవలయును.

వి. ఇందువలన గవి యభిప్రాయము యోగసిద్ధి తర్వాత గర్మమార్గము నిష్ప్రయోజన మనియు- అది యుండినచో జన్మపరంపరకు హేతుభూతమనియు- గావున శివయోగసిద్ధి గలుగు నంతవఱకుఁ గర్మాచరణము ముఖ్యమై నటులను దోచుచున్నది.

క. ప్రవిమల సత్కర్మసవహా
మనశ్యముగనుడుగవలవ దట యోగాభ్యా
సవిధి కలిన నొండుగకును ని

రపక్కాశత నదిమెయుకుగు నందాకనుగిక. ౧౭౨

తా. కర్మసమూహమును- యోగాభ్యాస కారణమునఁ బరిత్యజింపఁ గూడదు.త మంత తామే యాకర్మలు నశించి పోవలయును. అనఁగాఁ గర్మయే దన్ను వదిలి పోవల యును గాని, అంతవరకుకు దాను మాత్రము గర్మను విడువ గూడదు.

క. బ్రహ్మము నిజమెఱుఁగక హం
బ్రహ్మంబని సత్క్రియలకును బాసినకర్మ
బ్రహ్మోభయ విభ్రష్టుకు
బ్రహ్మాండములోన నిహపరంబులుగలవే. ౧౭౩

తా. బ్రహ్మమన నెవరో యెఱుఁగక నేనే బ్రహ్మనని విఱ్ఱవీగుచు- నటుబ్రహ్మసా క్షాత్కారములేక ఇటు కర్మాచరణములేక యుభయ భ్రష్టులైన వారికి బ్రహ్మాండమునం దెచ్చటనైనను- ఐహిక సుఖముగాని, యాముష్మిక సుఖముగాని గలదా?

క. కర్మములు గోరిసలుపుచుఁ
గర్మఫలానుభవ శంక గదురుచు వెలి ని
ష్కర్మిననుచుఁ గేవల స
త్కర్మముఁ బెడఁబాయు పాపకర్మియుఁ గలఁడే. ౧౭౪

తా. తానుబుద్ధి పూర్వకముగఁ గర్మలఁ గోరిక తీరక లెత్తనాచరించుచుఁ గర్మఫ లమను భవించ వలయునను సంశయమున బాహ్యమున నేను నిష్కర్మిని- యని వచింపు చు- సత్కర్మల దూషించుట సజ్జనుల ధర్మము గాదు.

క. క్రమమునఁ దరుఫలములఁ బ
క్వములు నలిచి త్రెంచి వైచు కరణి మనఃపా
కము గాకమును శిఖాసూ
త్రములు విడుచు పాపకర్మిఁ దడవఁగఁజనునే. ౧౭౫

తా. వృక్షమునందలి బాగుగా పండిన ఫలంబుల, దెంచు విధంబున మనఃపరిపా కము గదిరిన తర్వాత శిఖాసూత్ర పరిత్యాగము చేసిన చేయవచ్చును; గాని, మొదలే శి

ఖాసూత్రములు త్రెంచి వేయుట పాపాత్ములు చేయవలయునని తోచకున్నది. వేయువా
న్నంత వరకుఁ బ్రారబ్ధ ముండుట చేతను, ప్రారబ్ధ మవశ్య మనుభవింప దగినది యగుటచే
తను. మఱి పరిపాకము గుదురుట దుర్లభమని తోచుచున్నది. అందు వలననే శిఖా సూత్ర
పరిత్యాగమును వెంటనే చేయఁగూడదు.

చ. అలవడ భూసురప్రవరుఁ డాదిగ నంత్యజుఁ డంతమైన వా
రలయెడ నొక్కరూపుగఁ దిరంబుగఁ జూడక మున్న కీర్తియుం
గలిమియు నాశ సేయక సుఖంబునఁ జెందక మున్న సత్క్రియల్
తలఁపుగఁ జేయ రేక మతి దప్పిన సోమరిఁ జెప్ప నేటికిన్. ౧౨౬

తా. బ్రాహ్మణుఁడు మొదలంత్యజుని వరకుగల సర్వమానవులను సమానముగఁ జూడక, కీర్తి సంపదల యాపేక్ష వదలక సుఖమును పరిత్యజింపక ముందే కర్మల పరిత్యజించుట సోమరి పోతుల లక్షణము.

క. కావునఁ బాపపుఁ ద్రోవలఁ
బోవక నిగమోక్త ధర్మములు నిజశక్తిన్
గావింపు టొప్పు నిస్పృహ
భావంబున నదియ ముక్తి పథమండ్రు బుధుల్. ౧౨౭

తా. కాఁబట్టి దుష్టమార్గముల నవలంబింపక నిగమాగమోక్త ధర్మముల శక్తి కొలది నిష్కామ బుద్ధితో నీశ్వరార్పితముగా నొనర్ప వలయును, అటు లాచరించుట యము క్తిమార్గమని పండితులు వచింతురు.

తే. గీ. తానొనర్చిన పుణ్యంబె తన్ను మనుచు
దానొనర్చిన పాపంబె తన్నుఁ జెఱచు
గాని తను మన్పఁ జెఱుపంగఁ గర్త లెందు
నెవ్వరును లేరు జనులిది యెఱుఁగ వలయు. ౧౨౮

తా. తాను జేసిన పుణ్యములు తన్ను రక్షించును. తాను జేసిన పాపములు తన్ను నశింపఁ జేయును. తన్ను గాపాడుటకు గాని, చెఱుపుటకుఁ గాని, మానవు లెవరును కర్తలు కారని తెలిసికొని రూఢిగా నమ్మవలయును.

జగత్కర్త యీశ్వరుఁడని నిరూపించుట

క. కనుఁగొనఁ బ్రాపంచికమున
కనయము నీశ్వరుఁడు కర్తయై యుండఁగ లేఁ
డన నెట్టు వచ్చు భాట్టుల
యనువున సదసద్వివేక హానియగుఁ గదా. ౧౨౯

తా॥ విచారింపఁగా నీ ప్రపంచమున కంతయు, నీశ్వరుఁడు కర్తయై యుండఁగా భాట్ట మతస్థులవలె లేఁడని చెప్పుట తప్పు సుమా?

క. జగదీశ్వరునకుఁ బగయును
మొగమోటయు లేదు నరులు మొగిఁ జేసిన క
ర్మగతిని శుభాశుభంబులు
దగిలి యనుభవించుచోటఁ దా సాక్షియగున్. ౧౩౦

తా॥ జగదీశ్వరుఁడగు నా పరమేశ్వరునకు మొగమోటము యనఁగా నీతఁడు నా బంధువుఁడని ప్రేమగాని, వీఁడు నా శత్రువని ద్వేషము గాని, లేదు. జీవులు తమతమ పూర్వాకృత కర్మవశంబున శుభాశుభ కర్మల ననుభవింతురు. అట్టిచోఁ బరశివుఁడు సాక్షిభూతుఁడు గానుండును.

వ. ఇట్లు భాట్టులు కర్మంబె సుఖదుఃఖకారణంబు గాని పరమేశ్వరుం డనంగ నొక్క నియామకుండు లేఁడందురు. అది యబద్ధంబు. ద్రోహంబు చేసిన వానికి ద్రోహంబు సంకలియై వచ్చునే. ఆ సంకలియ పెట్టించెడి కర్త యొకఁడు గలుగుఁగాక. హితముఁ జేసినవానికి నాహితంబె యాందోళికా ఛత్ర చామరాదులై నడచి వచ్చునే. యవి కర్త్రధీనంబులై వచ్చుఁగాక. కావున తదీయమతంబు యుక్తంబు. జీవాత్మ వాదులు కొందఱు జీవ స్వాతంత్ర్యంబుఁ జెప్పెదరు. వారలనజ్ఞులని తెలియవలయును. ఎట్లనిన జీవుండు ప్రారంభించిన పనులెల్ల ఫలించునని చెప్పవచ్చునే? యొకానొకచోట ఫలియించుట గలిగిన జాత్యంధుండు తెరువు నడుచుచు నొక్క మాఱు తెరు

పుడప్పుడు నొక్కమాఱు తెరువున వచ్చునట్లు, కీటకంబు భ్రమరము దొలుచునప్పు డొక్కొక్కచోట నక్షరాకారంబైన యట్లు, జీవాత్మ కర్తృత్వంబు నని తెలియునది. జీవాత్ముండు పశువనం జను. తత్పతియైన పరమేశ్వరుండు పశుపతియనందగు. పశువులకుం బతిరుద్రుండని శ్రుతి ప్రమాణంబు గలిగియుండు, నెట్లనిన—పశుపతినామంబునంగల షష్ఠీతత్పురుష సమాసంబుతోం గూడ శ్రుతి ననుసరించుటం జేసి "అత్ర వేదాః ప్రమాణం" బండ్రు. గావున నిట్టి జీవజ్ఞానంబు వైదిక మతంబై ప్రవర్తిల్లు నదియు నుం గాక, యుత్పత్తి వేళం బశుపతి తాన భవనామ రూపంబున స్రష్ట ప్రజాపతి కాలసమస్త భూతంబులకు నంతర్యామియై రజోగుణంబుతోం గూడి సృజియించును, స్థితి యందు మృడ రూపంబున మనుప్రభృతుల ముఖంబున ధర్మశాస్త్రంబులు రచియించి సత్పథంబు నూపించి విష్ణునామ కాలభూతాదులకు నంతర్యామియై సత్త్వగుణంబు తోడం గూడి రక్షించును. సంహారంబునందు మహాతపరూపంబున రుద్రాగ్ని సూర్యాంతక కాలభూతంబులకు నంతర్యామియై తమోగుణంబు తోడం గూడి సంహరించు నీ త్రిగుణంబులు నతిక్రమించిశివస్వరూపంబు నందును నాశ్రయించిన సర్వదుర్లక్షణదూరులును సర్వసులక్షణ సంపన్నులును సంతత సంతృప్తి సహితులును నూర్ధ్వరేతస్కులును నిత్యముక్తులును నిజభక్తులునగు సనక సనందన సనత్కుమార సనత్సుజాతాదులకు నంగుష్ఠప్రమాణదేహులగు వాలఖిల్యాదిసిద్ధులకును శుకవామదేవాది శుద్ధులకు నంతర్యామియు ధ్యేయుండును నై పరమానందప్రదాయకుం డగుచునుండు నిసిచతుర్వ్యూహంబులనందగుం దాన సృజియించిన సృష్టిలోనం గొందఱిదుఃఖ సంసారులను, గొందఱిసుఖసంసారులనుగా సృజియించిన పశుపతికి వైషమ్య నైర్ఘృణ్యంబులు ప్రాప్తంబులు గాకుండునే? యనినం దత్పశువుల పుణ్యాపాపాభిమానంబులు కారణంబులుగాం జేసి చూచుచు వినోదించుచుండు నెట్లనిన:— పారావత శుక శారికా

దులం జెనిచి తద్వినోద సుఖంబులం బొందు నొకానొకపుడు
షుండునుం బోలె నానావిధ గోమహిషాది పశువులం గాడి నిడిబ
లువగు రజ్జువులం గట్టి కసవు నీరమ్ము లొడలం బెట్టి రక్షించుచుఁ
దనకు వలసినపుడు పిండుచుచు నుండు గోపతియుం బోలె, నానా
విధ పశువులం బుణ్య పాపాభిమాన పాశంబులం గట్టి సుఖదుఃఖం
బులను గ్రాసంబుఁ బెట్టి యందులోనం దనదు కిరాతకుపితగుణంబు
లెవ్వరిపయింబొలసె నప్పుడు వారలఁ బాశ బంధముక్తులుగాఁ జే
యుచు జగత్ప్రవర్తనంబు లీలయుం బోలెఁ జలుపుచు సుఖించుచుఁ
దనకు నరిషడ్వర్గ షడూర్మి పంచకోశ షట్కౌశిక తాపత్రయాగు
ణత్రయాదులు గలుగక పిపీలికాదులం గూడిన జగన్నాటకంబునకుఁ
దానొక్కరుండు సాక్షియు నిర్లేపియునై నిత్యతేజోనిధానంబై బ్ర
హ్మవిష్ణు రుద్రమహేశ్వర సదాశివాద్యనాది నాద బిందు కళాది
తత్త్వాతీత సంజ్ఞ కుండై షట్త్రింశత్తత్త్వాధికుండనని చెప్పం
దగి పరశివ బ్రహ్మంబగు పశుపతికి వైషమ్య నైర్ఘృణ్యంబు లేల
కలుగ నట్లుగావున బశుపతియైన పరశివుండు సమము పశువుల కెల్లను
పాస్యుం డనుట సకలవేద శాస్త్ర సిద్ధాంతంబు. ౧౮౧

తా. భాట్ట మతస్థులు, కర్మమే సుఖప్రాప్తికిని దుఃఖప్రాప్తికిని కారణముగాని, తద
తిరిక్తముగ దేవుండు వేరే లేఁడందురు.

జీవాత్మ వాదులు జీవుఁడే స్వతంత్రుఁడు గాని, యతని కంటె మఱొకఁడు కర్త
లేఁడందురు. కాని విమర్శింపఁగా నీరెండును నసంగతములే.

ఒకఁడు దొంగతనముచేసిన వాఁడని యనుకొనుఁడు. అందునష్టముగా వచ్చిన ని
రుపురిని జంపెనని యనుకొనుఁడు. ఇటుల మహాపాప మొనర్చిన వనికి ప్రభువు రక్షక
భటులచేఁ బంపి సంకెలల వేయించి కారాగృహమున బడవేసి దుఃఖము గలిగించకున్న
ఆతని పరమాత్మ రూపమైన పాపముతనిని మరలనట్టి దుష్కార్యంబునకే పురికొల్పి
సంతోషంబును గల్గించును గాని యాదుష్కార్యము నుండి మరలించి దుఃఖంబును గలిగి
చునా? లేదు.

ఒక రాజు నదిలోఁబడి కొట్టుకొని పోవుచుండఁగా నొకఁడు మహాశ్రమపడి యా

దుకొనివెళ్లి తనప్రాణమును రక్షించుకొనుచు నతనినిగూడ బ్రతికించి వాడని యనుకొనవచ్చును. అతఁడొసర్చి సహిత మాతనికి బహుమతులఁ స్వయముగ జేయగలడా? లేదు. రాజుచేత వతనికి గావలసిన వస్తువుగాని, చివరకు స్వర్గరాజ్యముగ్గాని యిప్పింపగలడు. కావున పుణ్యపాప రూపములగు కర్మము లెన్నటికి సుఖదుఃఖములు కలుగఁ జేయవు. ఆపుణ్యపాపముల విచారించి శిక్షింపను రక్షింపను బరమేశ్వరుఁడు వేరే యొకఁ డున్నాడని లంచ వలెను. కర్త లేకయచేతనములగు పాపపుణ్యములు సుఖదుఃఖములను స్వయముగాఁగలుగ జేయువని భావము.

జీవుఁడు గూడ స్వతంత్రుఁడు గాఁడు. అయినచో జీవుఁడు చేసిన పనులకొన్ని ఫలవంతము లగుటలేదా యని యనవచ్చును. నిజమే. పుట్టు గ్రుడ్డు మార్గమున నడుచును మార్గము దప్పినొకప్పుడు తిన్నమార్గమున వచ్చునటులను, వజ్రకీటకము, కొయ్య తొలుచును నొకప్పుడ క్షరాకారముగ దొలచునటులను జీవుండొనర్చునవి యాకస్మికముగ నొకానొకటి ఫలించును. అంతమాత్రంబునఁ గర్త గాఁడు.

జీవులు- పశువులు. పశువుల కధిపతి యగుటచేఁ బశుపతియని పరమేశ్వరునకుఁ బేరువచ్చినది. ఈవిషయమై వేదములు ఘంటా ఘోషముగా వచింపుచున్నవి.

పరమేశ్వరునకుఁ జతుర్వ్యూహములుగలవు. హర- భవ- మృడ- శివ నామములచే నొప్పారు. పశుపతి యగు పరమేశ్వరుడు ప్రపంచోత్పత్తి కాలంబున ప్రజాపతి మొదలగు సమస్త భూతాంతర్యామియై భవరూపంబున సృజింపుచుండు. విష్ణువు మొదలగు సర్వభూతముల కంతర్యామియై మన్వాదులచే ధర్మశాస్త్రముల రచింపించు సన్మార్గము నేర్పరచి మృడరూపంబున రక్షింపుచుండు. రుద్రుఁడు- సూర్యుఁడు- అగ్ని, యముఁడు, కాలము, భూతములు, అనువానియందు దనశక్తిని నుంచి తమోగుణంబున హరరూపంబున సంహరించుచుండు. త్రిగుణాతీతుఁడై శివస్వరూపంబున నిత్యముక్తులగు సనక సనందనాది మునీంద్రులకును, బొటనవ్రేలంత ప్రమాణము దేహముగల వాలఖిల్యాది సిద్ధులకును, సుప్రసన్నుండై యుండును. ఈవిధముగఁ బశుపతియే సర్వప్రపంచమునకు దత్తద్రూప భేదంబున నడిపించు చుండు.

పరశివుఁడే జీవప్రపంచమును సృజించెను గదా? అతనికింత పక్షపాతంబేల? కొందఱిని సుఖవంతులగను, కొందఱి దుఃఖవంతులగను జేయనేలయని సంశయము గలుగ వచ్చును. కాని, దానికి జీవులుచేసికొను పుణ్యపాపములే కారణముగాని పరమేశ్వరుఁడు కాఁడని తెలిసికొన వలెను.

ఆయీశ్వరుఁడొక పశుపాలకుఁడు. పశుపాలకు డెటులగోవృష భాదులకుఁ దృణం

బువేసి నీరుపెట్టి త్రొక్కంగట్టుచు, దనకుఁ గావలసి నప్పుడు విడుచు చుండునో, అటులే సర్వేశ్వరుఁడు జీవులను పాశంబులను త్రొక్కబిగించి పుణ్యపాపములను గడ్డినివేసి తనకటాక్షమెవనిపైఁ బ్రసరించునో, వానినప్పుడు బంధముక్తులుగాఁ జేయును. కాని, సర్వజనులను సుఖదుఃఖంబులు స్వకర్మ కృతంబులు గదలంచి పరమేశ్వరు నిందింపక యాను భవింపుచు తదనుగ్రహాభిలాషిమై నిరంతరం బర్చించు చుండవలయును.

ఆపరశివునికిఁ గామక్రోధలోభ మోహమద మాత్సర్యములను నరిషడ్వర్గములేదు. ఆకలి, దప్పి, జర, మరణము, శోకము, మోహము అను షడూర్ములు లేవు. అన్నమయ ప్రాణమయ, మనోమయ విజ్ఞానమయ, ఆనందమయ ములను పంచకోశములు లేవు. షట్కోశములుగాని, తాపత్రయములుగాని, ఈషణత్రయములుగాని యాతనికిలేవు. ఇవి యన్నియు జగంబునకుఁ గలవు- దీనికి సాక్షీభూతుఁడై తేజోరూపుఁడై బ్రహ్మవిష్ణు రుద్ర మహేశ్వర సదాశివా ద్యనేక నామంబులు గలిగి షట్త్రింశత్త్వాధికుఁడై ముముక్షువులకెల్ల నాతఁడుపాస్యుఁడై యుండు. ఇదిసమస్త శాస్త్రంబులందు సిద్ధాంతముచే యఁబడినది.

తే. గీ. మోక్షసుఖమట్టి శివయోగ । మునసుదక్క-
నెట్టిక్రియలను లేకుండు । నెఱిఁగి బుధులు
సర్వధర్మోత్తమంబైన । శైవధర్మ
మలఘుమతి నాచరింపంగ । వలయుమొదల. ౧౮౨

తా. మోక్షము శివయోగమునవేగాని నితరకర్మలవలన జేకూరదు. కానసర్వధర్మములలో నుత్తమమగు శైవధర్మము నాశ్రయించవలెను

క. ధర్మాతి శయమున నన
త్కర్మము సంక్షీణమగు వి । గత కిల్బిషతం
బేర్మిమయి నున్న నరునకు
నిర్మలశివయోగ మహిమ । నిజముగఁ గల్గున్. ౧౮౩

తా. శివధర్మము లాచరించినగాని, పాపములు నశింపవు. తదనంతరము గాని మానవునికి శివయోగమహిమ బుద్ధికి గోచరింపదు.

—* గురు శిష్య సంవాదము. *—

వ. మఱినజ్ఞాన నాశనకారణంబును శివయోగజ్ఞాన మూలంబును నై

న గురుశిష్య సంవాదంబుగల దదియెట్టిదనిన, నిరంతర శివజ్ఞాన, శివభక్తి, శివధ్యాన, శివవ్రత శివలింగార్చన, పంచవిధ శివయోగ పూర్వక చతుర్విధ యోగాభ్యాస పరాయణుండైన గురునాథు నిదివ్య శ్రీపాద పద్మంబులకుఁ దత్ప్రియ శిష్యుండు సాష్టాంగ దండ ప్రణామంబు లాచరించి, ముకుళిత కరకమ లుండగుచు, దేవా! భవత్ప్రసాదంబునఁ గృతార్థుండ నైతి, నిందుకు సందేహంబు లేదైనను మదీయాభిమత ప్రశ్నంబులకు నుత్తరం బవధరింప వలయునని, విన్నవించి యిట్లనియె. ౧౮౪

ఆ అజ్ఞాన నాశనమొనరించి శివయోగజ్ఞానముకలుగఁజేయు గురుశిష్య సంవాదముగలదు అట్టిదానిని సాధకుల సులభ బోధకైగ వీంద్రుండిందు వచింపుచున్నాఁడు.

తా. శివజ్ఞానము శివభక్తి- శివధ్యానము- శివవ్రతము- శివలింగార్చనము- అను పంచవిధములయిన శివయోగముచేఁ బ్రకాశించుచు, మంత్ర- లయ-హఠ- రాజయోగములను నాల్గుతెరంగులగు యోగంబులభ్యసించి విలసిల్లుచున్న గురునాథుని సమీపమునకు శిష్యుండు చని దోసిలియొగ్గి" మహాత్మా! నేనడు గుప్రశ్నంబులకు సదుత్తరము తీయవేడెద. మీకృపాకటాక్ష ప్రసారమాత్రముననే కృతార్థుండనైతినని విన్నవింపదొడగె.

క. ఎయ్యది చేపట్ట వలయు
నెయ్యది విడువంగ వలయు। నెందాఁక మదిఁ
నెయ్యమునఁ దత్త్వచింతన
మియ్యఖిలము నాకునాన। తిమ్ముమహాత్మా. ౧౮౫

తా. గురువరా! ఏదివదలవలయును! ఏదిస్వీకరింపవలయును? తత్త్వవిచారమెంతవరకు చేయవలయును? ఇదియంతయునాకు నానతీయుము.

వ. అనుటయు గురునాథుండు శిష్యున కిట్లనియె. ౧౮౬

అ॥ గురువిటుల శిష్యునికిఁజెప్పఁదొడంగెను.

క. పిండాండ మూఁది మఱి బ్ర
హ్మాండము సర్వంబు దెలియు। మఱజీవాత్మం
డుండు నెలవు గనుఁగొని త

త్పిండాండ మునందునున్న ♦ ప్రియముడుగఁగనొ. ౧౮౭

తా. పిండాండము మొదలు బ్రహ్మాండమువరకుగల సర్వపదార్థములు విచారించి వుండుఁఅదుచోటును దెలిసికొని పిండాండము నందలి ప్రేమనువిడువ వలయును.

క. పరమాత్మాలోకనత
త్పరుఁడ వగుచు విడువుమంతఁ ♦ దజ్జీవాత్మం
బరమాత్మ లీనతాను
స్థితుడవైన లేదొకింత ♦ చింతయునరయన్. ౧౮౮

తా. నీవుపరమాత్మాలోక నపరాయణుఁడవై తన్మయత్వంబునొంది జీవాత్మని వదులుము. పరమాత్మయందు లీనమైనమనస్సు గలనీకిక యేవ్విచారము తోఁచనిలేదు.

—* గురుశిష్య సోదర చర్యాజ్ఞాన విచారము. *—

వ. అనిన శిష్యుం డిట్లనియె. ౧౮౯

తా. అంత శిష్యుఁడిటులఁబల్కె.

సీ. ఎట్టివాఁడు గురుఁడున్ నెట్టిగాంబుగ శిష్యు
లెవ్వరు సోదరులెట్టివారు
సంస్తుతింపఁ గఁదగున్ జర్యయెట్టిది పర
మజ్ఞానమెట్టిదిన్ మనమలరఁగ
నానతీ వలయుఁ దన్ తాత్పర్యంబు లును గాఁగ
ననుటయు నతనికిన్ ట్లనియెగురుఁడు
ఎవ్వరియందు నూన్ హింపంగఁ దనకంటె
ఘనతరంబగు ప్రజ్ఞన్ గలిగియుండు
తే. గీ. వారలందఱు గురువులున్ వంద్యలెపుడు
జ్ఞానమునఁ దనకంటెనున్ హీనులైన
వారలెల్లను శిష్యులున్ వరసహోద
రులుసమాన విద్యాకలిన్ తులుజగమున. ౧౯౦

తా. మహాత్మా! గురువనఁగా నెటువంటివాడు. శిష్యులెట్టివారు? సోదరులనఁగ

ఎట్టివారు? చర్యయెట్టిది? ఉత్తమజ్ఞానమెట్టిది? తత్వార్థమేమి? వినవలెనని యడుగఁగాఁ జెప్పుచున్న గురువు— అతనితోఁ జూచి శిష్యా! తనకంటె పెద్దవారు జ్ఞానులవారలందఱుఁ గురువులు. వారందరు వందనీయులు. తనకంటె జ్ఞానహీనులగువారందఱు శిష్యులు. సమాన విద్యావంతులు సోదరులుసుమా!

క. ప్రకృతి పరనిష్ఠ యెయ్యది
ప్రకటంబుగ నదియచర్యగు బ్రహ్మమయంబౌ
సకలంబును నని యెఱుఁగుట
యకలంకజ్ఞానమదియె యగుదత్త్వము గాన. ౧౯౧

తా. ప్రకృతినిష్ఠయే చర్యయనఁబడు. ఈసర్వము శివుండని తెలియుటయే జ్ఞానంబగు.

—* ఇతరుల కొనర్చు హితాహితకర్మఫల విచారము *—

వ. అనవుడు శిష్యుండు. ౧౯౨

క. ఇతరులకు నరుండు హితా
హితములు గావించి యాతఁడేలా పొందుఁగా
వితతంబుగ సుఖదుఃఖ
ఫలితముల నిహమునందైనఁ బరమునందైనన్. ౧౯౩

తా. అంతశిష్యుండు గురువునుజూచి గురువర్యా! మానవులితరులకుఁ జేయును పకారాపకారములకు ఫలంబుల పొందుదురా?

తే. గీ. అనిననగురు నమ్యఁడిట్లనుచు నన్యులందు
నహితమైన హితంబైనను నాచరించి
నట్టికర్మఫలము మీఁద నైననిపుడ
నైన భోక్తవ్య మగుసంశయంబులేదు. ౧౯౪

తా. అంతగురువు "శిష్యా! నీకీసందియమేల? ఇతరులకొనర్చిన హితాహిత కర్మ ఫలము వెంటనేగాని, తరువాతగాని, యనుభవింప వలయును. తప్పదు.

సీ. ఒక్కసూత్రంబునఁ బెక్కుమాణిక్యంబు
లున్నచందంబున నుండునొక్క
యాత్మయందు చరంబు లైనదేహంబులు
నచరంబులైన దేహంబులట్లు
కావున నద్వైత కారణంబుననట్టి
కర్మఫలంబు నిక్కంబుగాఁగ
బురుషుఁ డనుభవించుఁ బరమాత్మయందు జీ
వాత్మ పొందఁ డైక్యంబుఁ బొంద
తే. గీ. కుండునందాఁక నొకటిపో నొక్కతనువుఁ
బొందితా శుభాశుభకర్మ భోక్తయగును
బహువిధములగు సంసార బంధములను
జిక్కువడు మోక్షమార్గంబుఁ జెందలేక. ౧౯౫

తా. ఒకదారమునననేక మాణిక్యము లుండినటుల ఒకపరమాత్మయందే చరాచర దేహంబులన్నియు ప్రకాశించుచుండును. సచ్చిదానంద రూపుండగు పరమాత్మయందు జీవుఁడైక్యంబుచెందు నంతవరకు నొకతనువును వదలి మరొకతనువు నుగ్రహించుచు శుభాశుభకర్మంబుల ననుభవించుచు సంసారబంధమునబడి మోక్షము బొందలేడు.

— * యోగ ప్రాశస్త్యము. * —

క. అటుగాన దేహముక్తికిఁ
బటుయోగజ్ఞానివగుచుఁ బరమాత్మకుఁ బ్రా
కట జీవాత్మకు నైక్యము
ఘటియింపఁగఁ జేయుమనఘ కమశ్రీఘమునక. ౧౯౬

తా. కావున శివయోగ మభ్యసించి జీవాత్మైక్యముచే కూర్చవలయును.

తే. గీ. గణనలేని మహాపాతకములు చేసి
వివిధ భూతావళులఁ జంపి విశ్వమెల్ల
దగ్ధముగఁ జేసి పొందెడు తత్ఫలంబు
నుత్తమజ్ఞాన బలమున యోగివడయు. ౧౯౭

తా. లెక్కలేని మహాపాపంబు లాచరించి యనేక జంతువుల జంపి యాగాదుల వలన పొందెడి మహాఫలము నుత్తమ జ్ఞానమున నొగిపొందును.

శా. యోగజ్ఞానముకంటెఁ బుణ్యము ఫలంబుం బొందదేమియుం లేదొగిన్
యోగ జ్ఞానము కంటె నన్యమగు మోక్షోపాయముం లేదిలన్
యోగజ్ఞానముకంటె నిశ్చలసుఖంబుం బొందదేమియుంగల్గదీ
యోగ జ్ఞానుల కంటెఁ బూజ్యులును లేరుద్యద్గతిం జూడఁగాన్.

తా. యోగ జ్ఞానముకన్న మిన్నయగు వేరొక పుణ్యంబుగాని మోక్షోపాయము గాని శాశ్వతానందముగాని లేదు. శివయోగజ్ఞానులకంటెఁబూజ్యులునుజగంబునమరొకరులేరు.

క. ఇదిసత్యం బిదిసత్యం
బిది పరమ రహస్య మితరం బెల్లఁ గ్రమమునన్
వదలుము యోగజ్ఞానము
పదిలంబుగ నాత్మనిలిపి బ్రతుకుము వత్సా. ౧౯౯

తా. కుమారా! ఇదిపరమ రహస్యము. ఇదియె సత్యము. దీనినీవు నభ్య సించుము. ఇతరంబు పరిత్యజింపుము.

క. భువిఁ బెక్కు మాటలేటికి
శివలింగమునందె నిరుడు చెప్పెద వినుమా!
శివయోగాభ్యాసక్రియ నా
ర్జన వనవర్తినియె యోగ మౌ పరమార్థముగాన్. ౨౦౦

తా. నిజముగా నీశివలింగమునందే చేయునది ప్రమాణపూర్వకముగాఁ జెప్పుచుంటి ఇంతకన్న పరమార్థ సాధకమగు నదినొకటి లేదు.

చ. ఇదిబహుశాస్త్ర జాలముల నెన్నినసార పదార్థమింతయున్
విదితము గాఁగఁ జెప్పితిమి విస్మృతి దీనికి నెంచనెక్కుడై
నదియొక యింత యుంగలుగ దైనను నీమదిలోన నిష్ఠయై
య్యాటియటఁ జెప్ప మన్ననతోఁ బొలుపు మూర్తికి భక్తినిట్టుమన్.

తా. ఇదియనేక శాస్త్రముల సారాంశము. దీనికంటె నెక్కుడైనది మరొకటి

లేను. నీమనస్సు లోనిష్టమేది యోచవచింపుమన శిష్యుండిట్లనియె.

క. జీవాత్మునిం జూడ గనరా
దావలం బరమాత్మం గానక నలవియె చక్షు
ర్భావముల కగోచరమగుం
గావునం దద్భోగ మెట్లుక గలుగంగ నేర్చుక్. ౨౦౨

తా. మహాత్మా! గురువరా! జీవాత్మనే చూచుటకు శక్తిలేని నేను, దృష్టులకుం గాని, మనస్సునకుం గాని, యగోచరుండగు పరమాత్మ నెట్లు గాంచుదును ఆవిషయమును, దెలిపినన్ను సంసార బంధమునుంచి తొలగింపు మన్న గురుండిట్లనియె.

క. అనుటయు గురుండిట్లను శి
ష్యుని తోడక్ శ్రవణ మననక్ శుద్ధ నిదిధ్యా
సనములు మూండును దగు సా
ధనములగుక్ సాధ్యమునకుంగ్ దత్త్వజ్ఞునకుక్. ౨౦౩

తా. శిష్యా! మంచిప్రశ్న నడిగితివి. ఆపరమాత్మను దెలిసికొనుటకు శ్రవణ మనన నిదిధ్యాసలని మూడుసాధనములు గలవు.

క. శ్రవణంబున మననమ్మగు
ద్వివిధంబునం గల్గు మతినిక్ దిధ్యాసనమీ
త్రివిధంబు నాత్మదర్శన
మప్పుటకు హేతువని చెప్పిరా రార్యులు జగతిక్. ౨౦౪

తా. నిరంతరము పరమేశ్వరుం డిట్టివాండని వినుటచేత మననము గలుగును. ఈ రెంటిచేతనిది ధ్యాసము చేకూరును. అందువలన నాత్మగన్పించును.

వ. అది యెట్లనిన. ౨౦౫

తా. అదియెటు లనంగ.

చ. శ్రవణము వేదవాక్యములక్ సమ్మతి విన్కి-తదర్థశాస్త్రసం
భవపటు యుక్తులా మననక్ భావము రెంటి నెఱింగి ధ్యేయవ
స్తువును గురూక్త మార్గమునక్ సుస్థితిం జింతనచేత ధ్యానమీ
త్రివిధమునక్ నిరూఢుండగుక్ ధీరుండు గాంచు శివస్వరూపముక్

తా. శ్రవణమన వేదవచనములఁ బ్రియముతో వినుట. మననమన-వేదశాస్త్రార్థములఁ బలుమారు తలంచుట. నిదిధ్యాసమన శ్రవణ మననంబులచే నెఱింగిన ధ్యేయవస్తువును-గురువుచెప్పిన చొప్పున ధ్యానము చేయుట. ఈమూఁడిటి యందును కార్యసిద్ధిఁ బొందినవాఁడు శివస్వరూపమును గాంచును.

వ. అదియునుం గాక. ౨౦౭

తా. మఱియు,

తే. గీ. సిద్ధరసవశమున నినుమున్ శీఘ్రమున సు
వర్ణమగు భాతి సద్గురున్ వశతఁ దన్నుఁ
దానకనుఁ గొని యాత్ముండున్ తన్మయమును
బొందుఁ గడువేగ మునమునన్ ద్భుతము గాఁగ. ౨౦౮

తా. పరుసవేది వలన యినుము బంగారమగునట్టుల గురువుపదేశించిన విధంబున దన్నుదాను దెలిసికొని జీవుండు పరశివస్వరూపంబు నొందును.

క. క్రమమున బహుకర్మపరి
భ్రమహేతువులైనగురులున్ పరఁగఁ దలఁచులో
కమునం బునన్ రావృత్తి ప
దమునకుఁ గారణము గారున్ తలపోయంగన్. ౨౦౯

తా. కర్మమార్గమును బోధించు గురువులు లోకంబున ననేకులుగలరు. వారు పునరావృత్తికిఁ గారణభూతులు. అనఁగాఁ గర్మల నాచరించిన వెంటనే తత్ఫలములను స్వర్గలోకమునఁ బొంది పుణ్యక్షీణము కాగానే తిర్గి లోకంబున జన్మించుదురని భావము.

ఉ. వారక మోక్షకాంక్ష గలన్ వారికి వారలతోడి దేశికిన్
ధారుణి నాత్మయందశివన్ దర్శన నిర్మల బుద్ధిమైనసా
ధారణ కారణాం బయినన్ ధన్యుఁడు గల్గినయేనతెందు వి
స్తారత తత్త్వభావుఁడగున్ సద్గురు నాథుఁడు వంద్యుఁడెల్లెడన్.

తా. మోక్షమును గోరువారికి వారలతోఁబనియేమి. ఆత్మయందే శివదర్శనము గలుగఁజేసిన మహానుభావుఁ డెల్లకాలము. వందనీయుఁడు.

* మాయా విచారము *

సీ. అని గురుండాన తిచ్చిన శిష్యుఁడిట్లను
మాయ యేగతి నుండు మహిత చరిత
తద్విలక్షణమైన తత్త్వమేది తద
తీతమయ్యది యైనఁ దేట పడఁగఁ
గలదేని యదియును గడియింప వలయునా
కనుటయు శ్రీగురుఁ డతనితోడ
ననియె నీయడిగినయర్థంబు గంభీర
మెంతయు లెస్స ము న్నిట్టి మహాత్మ
తే. గీ. లైనసుజ్ఞాన నిరతులు చెప్పినాన
భంగిఁ జెప్పఁగఁ బడియెఁ దత్ప్రరత వినుము
ధరణి మొదలైన పంచ భూతములు మాయ
తద్విలక్షణ జీవాత్మ తత్త్వ మనరు. ౨౦౦

తా. అనివచింపగా శిష్యుండు గురువును జూచి మహానుభావా! మాయ యనఁగా నెట్టిది? ఏవిధముగా నుండును? దానినతిక్రమించిన తత్త్వ మేది? దానికంటె విలక్షణమైనది యేది? అట్టి దేది యైననుండిన నాకు వచింపుమనఁగ- గురువు శిష్యుని ప్రేమతో జూచి, వత్సా నీవడిగిన ప్రశ్న మెంతయు బాగుగనున్నది. అదియతి గంభీరార్థము గలది. ముందుమహాత్ములైన సుజ్ఞానులుదానిని జెప్పియుండిరి. అదివరిగె చెప. శ్రద్ధాళుఁడవై యాలింపుము. పృథివి. ఉదకము- తేజస్సు వాయువు-ఆకాశమును పంచభూతములును మాయ యనఁబడును. దీనికంటె వేరైనది జీవాత్మతత్త్వమని తెలియవలయును.

తే. గీ. అదిమనశ్శక్తి యంద్రు తత్త్వార్థ విదులు
తన్మనోంతము లైన తత్త్వంబు లెల్లఁ
గడచి యింద్రియాతీతుఁడై గరిమ మెరసి
పరమ పదుఁడై వెలుంగును బరశివుండు. ౨౦౧

తా. తత్త్వవేత్తలుదానిని మనశ్శక్తి యనిచెప్పుదురు. మనస్తత్త్వముదనుక గలయారాధారుతత్త్వములను వదిలి యింద్రియాతీతుఁడై వెలింగెడి వాఁడు పరశివుండు.

క. స్వానుభవంబున నపరిమి

తానందము గ్రంథకొనఁగ నాపరమాత్ము
డైన శివుని తెలియగుచుఁ ద
ల్లీనుఁడ వైసుఖివి గమ్ము లిలఁ గుమారా. ౨౧౩

తా. స్వానుభవంబున నానందరూపుండగు పరశివుని నెఱింగి యాతనియందు లీనమైన మనస్సుగలిగి శాశ్వత సుఖంబును బొందుము.

—: శివాశివాది నామంబులుగల వస్తు విచారము :—

వ. అనినవిని శిష్యుండు దేవా! శివంబును, నశివంబునగు-శివాశివ పర
మాత్మకంబును— కేవలంబును సహజానందంబు ననఁదగు నవియె
వ్వి,యవ్విధంబు నాన తీవలయునని విన్నవించిన తదీయాంచిత ప్ర
జ్ఞా విశేషంబునకు నెంతయు సంతసించి గురునాథుం డిట్లనియె.

తా. అంతశిష్యుండు" గురువరా! శివము- అశివము శివాశివ పరమాత్మ కేవలము సహజానందమునను నవియెవ్వి! తెలియఁజెప్పుమన గురుం డిట్లనిరి.

క. శక్తి మహా మాయయగుఁ
శక్తి ప్రయుక్తుండు వెలుఁగు సచరాచరము
వ్యక్త జగజ్జాలము శివ
శక్తి మయం బయ్యె ననఘ సకలము నరయన్. ౨౧౪

తా. శిష్యా! శక్తియే మహామాయ. శక్తిపై వెలింగెడి వాఁడు శివుండు. ఈచరాచర ప్రపంచమంతయు శివశక్త్యాత్మకము.

క. వినుపుణ్యంబును స్వర్గం
బును మోక్షంబును శివుండు శుభము సుఖం
బును నిష్ప్రపంచ కంబును
ననునీయేడును శివాహ్వయము లై యుండున్. ౨౧౫

తా. పుణ్యము- స్వర్గము- మోక్షము- శివుండు- శుభము- సుఖము- నిష్ప్రపంచము- ఈయేడును శివముని పేరుగలవి.

క. మునుకొని దురితము దుర్గతి
యును మఱి బంధంబు శక్తియునున శుభముఁగ

న్గాన దుఃఖంబు ప్రపంచము
ననఁగాన యొప్పునయ్యె నశివాహ్వయముల్. ౨౧౭

తా. దురితము- దుర్గతి-బంధము-శక్తి-అశుభము- దుఃఖము ప్రపంచమునను నీరోదను- అశివము- లను పేర్లుగలవి.

తే. గీ. శక్త్యతీతంబు శివమయ్యె శక్తియశివ
మయ్యెనారెంటికిని పరంబైనదాని
కారణంబై నది యనామకంబనంగ
నవిదితంబయ్యె విమల విచారవినుము. ౨౧౮

తా. శక్తికంటె నతీతమైనది శివమనిచెప్పబడును. శక్తియ శివస్వరూపము. ఈ రెంటికిని బరంబై మూలకారణమై నామరహితమై సుప్రసిద్ధమై పరశివతత్త్వంబు వెలుగుచుండును.

తే. గీ. ఇదియ కొందఱు సప్తమపదమయనియు
గరిమఁ గొందఱు షడ్వింశకంబనియును
వేఱె కొందఱు తత్త్వార్థవిములు నాల్గు
తొమ్మిదుల మీఁద నని చెప్పెదరు క్రమమున. ౨౧౯

తా. దీనికొందఱు సప్తమపదమనియు- షడ్వింశమనియు- షట్త్రింశత్తత్త్వాత్మకమనియు- క్రమముగా జెప్పుదురు.

వ. మఱియు నదియ పరతత్త్వంబును ధ్యానధ్యేయ వివర్జితంబును నిరాశ్రయంబును నిరాలంబంబును నిష్కళంకంబును గేవల సహజానందంబును, వినాశోత్పత్తి వివర్జితంబును, నప్రమాణంబును, ననాకారంబును, బరబ్రహ్మంబును నని బ్రహ్మవిదులెఱుంగుదురని గురుస్వామికి శిష్యుండిట్లనియె. జగద్వ్యాపారంబు సత్పురుషులకైన నతి దుస్తరంబని తలంచెద. తత్సుఖోపాయం బానతీవలయు ననుటయు గురుప్రభుం డిట్లనియె. ౨౨౦

తా. దీనిని నానంద స్వరూపంబుగను- వినాశోత్పత్తిరహితముగను- పరశివ త

త్యంబుగను బ్రహ్మవేత్తలు గచింతురగన శిష్యుండు గురువుని జూచి దేవా! తామువచించిన యమృతి వాక్యముల నాలించి యానందంబు నతిక్రమింపశరంబు గాదని పెద్దలువచింతురు. అందుకు సుఖో పాయంబేదియైన నుండిన వచించి యీభక్తుని దరింపఁ జేయుమని ప్రార్థింప నాతఁడు కృపాళుఁడై యిట్లనియె.

క. వ్యాపారాంతరము స్వభా
వ్యాపరిమిత నిత్యసౌఖ్య । మని చెప్పఁగనే
లా పరసుఖము ప్రపంచ
వ్యాపార ప్రభవమెల్ల । యనితలఁపనగుఁ. ౧౧౧

తా. వత్సా! జగద్వ్యాపారమున సుఖంబు లేదనియు- వ్యాపారాంతరము గలదనియు వచింపనేల? ప్రపంచ వ్యాపార ప్రభవమైన దంతయు సుఖంబుగనె భావింపుము.

ఆ. వె. తలఁచి సుఖివిగమ్ము । ధన్యాత్మ యనప్పుఁడు
శిష్యుఁడధిక వినయ । శీలుఁడగుచు
ననియెగురుల వాక్య । ముకనుకంపోక్తి
గాదయయినను నను కింగి వలయు. ౧౧౨

తా. ఇటులఁ దలఁచి సుఖవంతుఁడవు గమ్మన శిష్యుండు గురూత్తమా! ప్రపంచంబు కల్పితంబని చెప్పుచున్నారు గదా?

క. నిక్కముగఁ బ్రపంచ సుఖ
మెక్కడ సర్వంబు నతిశ । యించిన బ్రహ్మ
మెక్కడ యని మదిదలఁచెద
నొక్కట నీసంశయంబు । నుడిగింపఁ దగుఁ. ౧౧౩

తా. నిజము విచారింపఁగా ప్రపంచ సుఖమెచ్చట! సమస్తమును నతిక్రమించివెలుంగుచున్న పరశివుం డెక్కడ? కల్పిత ప్రపంచ సుఖంబునకు- పరశివానందంబునకు పర్వత పరమాణువులంత భేదంబు గన్పించెడి. ఈసంశయమువిచ్ఛేదము చేయుమనగురుండిట్లనియె.

వ. అనిన విని గురు నాథుండు "సర్వం కల్పితం బ్రహ్మ" యను వాక్యంబు శృతి గతంబగుటంజేసి స్వభావంబున బ్రహ్మ ప్రపంచం

బులకు భేదంబు లేదు. జీవాత్మ పరమాత్మ భేదం బజ్ఞాన వశంబున గలిగిన యట్లు బ్రహ్మప్రపంచంబగుఁ గావున నది విద్వజ్జనంబులకుఁ గలుగదు. దూర దృష్టికి సూత్రంబు వంచు సర్పభ్రమంబును నెండ మావులయందు జలభ్రమంబును శుక్తియందు రజతభ్రమంబును బుట్టించు యట్లుగాదె పరబ్రహ్మంబునందు దృశ్య భావంబ నుటయు శిష్యుం డిట్లనియె. ౨౨౮

తా. వత్సా! "సర్వం ఖల్విదం బ్రహ్మ" యని శ్రుతి వచించుచున్నది. వస్తుతః బ్రహ్మ ప్రపంచములకు భేదంబులేదు జీవాత్మ భేదంబు నజ్ఞానంబున గలిగిన విధంబున బ్రహ్మ ప్రపంచ భేదంబు నజ్ఞులకు గలుగు, పండితులకు జనింపదు. పరశివ స్వరూపంబునందు ప్రపంచ భ్రాంతి రజ్జుసర్ప భ్రాంతివలె వలెను గొందఱికి జనించును. అంతియే గాని యథార్థముగా లేదన శిష్యుం డిట్లనియె.

—*మృత్యు లక్షణ విచారము*.—

సీ. సురలును దైత్యులు♦ నరులును మొదలైన
సర్వశరీరులు♦ జగతి మృత్యు
వశులని సద్బుధ♦ వర్యులవలన వి
నంగఁబడు నెట్టిదం♦ దంబు మృత్యు
లక్షణంబని శంకఁ బ్రి♦ త్యక్షమౌ నీకృపఁ గాంచి
దా గురుం డిట్లను♦ వత్స వినుము
మెఱయంగ నోతండ్రి♦ మేలంతయును శోభ
నము నీవడిగిన ప్రశ్నము మహోత్త
తే. గీ. రంబు పూర్వవిపశ్చిదు♦ త్తమంబు మోక్ష
మిచ్ఛయించిన వారల♦ కెల్ల నెఱుఁగఁ
దగిన యది యోగవినుతంబు♦ దాని నెఱుఁగఁ
జెప్పెదను నీకు నవధాన♦ మొప్ప వినుము. ౨౨౯

తా. గురువరా! దేవతలు- రాక్షసులు- మానవులు మొదలగు సర్వప్రాణులును మృత్యువు నోటబడు దురని తమబోటి పెద్దలువచింతురు. అమృత్యు లక్షణమును గొంచె

ము వివరింపుడనిన, ప్రత్యక్ష మహేశ్వరునివోలె వెలుంగుచున్న నాగురుండు-ఇంద్రీ! నీవడిగినవిషయ మత్యుత్తమము. మోక్షము నభిలషించిన వారెల్లను తెలిసికొనదగిన విషయము. దానినివచించెద వినుము.

క. మృత్యువవఁగ సంసారము
సత్యంబుగ దీఁగడవ శక్యముగాదే
కృత్యముల నెట్టివారికి
నత్యంతము దుఃఖహేతు వవ్వ నెల్లపురుషుల్. ౧౧౮

తా. అత్యంత దుఃఖ హేతువగు నీసంసారము గడువ నెవరికి శక్యము గాదు. మృత్యు వవఁగా నీసంసారమే సుమీ?

క. ఐవననూన శివజ్ఞా
నానందలత నిర్మలాత్ములై తైన కృతార్థుల్
దేనాఁటనైన వెఱవరు
దేనః పరిపూర్ణమైన యీసంసృతికిన్. ౧౧౯

తా. పాపభూయిష్ఠమగు నీసంసారమును జూచి శివజ్ఞానమున నిర్మలమైన మనస్సు గలవారలెన్నటికిని భయ పడరు.

వ. బ్రహ్మజ్ఞుండు గానివాఁడు నిరంతరంబు సంసారంబు వలననుండి సంసారంబునుం బొందుచుండు- "మృత్యోస్స మృత్యుమాప్నోతి" యను శ్రుతి యథార్థంబుగాన మఱియిట్టి సంసారులకుఁ గలుగు దుఃఖంబును జన్మప్రకృతినివృత్తియు దోషంబును మిథ్యాజ్ఞానంబును ధర్మాధర్మంబులుఁగూడ సంసారలక్షణంబగు తద్దుఃఖంబిరువదియొక్క భేదంబులుగలిగియుండు, నెట్లనఁ. శరీరంబు త్వక్చక్షుః శ్రోత్ర జిహ్వా ఘ్రాణ మనంబులను యింద్రియంబు లాఱును, శబ్దస్పర్శ రూపరస గంధమనంబులను విషయంబు లాఱును, తద్బుద్ధులాఱును, సుఖంబును దుఃఖంబునని చెప్పంబడు నదియుచుండగాక. ౧౨౦

తా. బ్రహ్మము దెలియ నేరని వాఁడు "మృత్యోస్స మృత్యు మాప్నోతి" యను శ్రుతి చెప్పిన నొకజన్మమునుండి మరొక జన్మము బొందుచుండును. వీనికి గలుగు దుఃఖము- మి

థ్యాజ్ఞానము- ధర్మాధర్మములు-సంసార లక్షణము. ఈసంసార మందలి దుఃఖము- శరీర ము-త్వక్చక్షుః శ్రోత్ర జిహ్వాఘ్రాణ మనస్సు లారును శబ్ద స్పర్శ రూపరసగంధ మనంబు లు- ఆరును, తద్బుద్ధు లారును- సుఖదుఃఖములు రెండును కలిసి మొత్తము యిరువది యొకవి ధంబున గలుగు చుండును.

సీ. మొదలు మిథ్యాజ్ఞాన ♦ మున సంభవించురా
గంబును ద్వేషంబుఁ ♦ గ్రమముతోడ
నారెంటివలన ధ ♦ ర్మాధర్మములు గల్గు
నందుజన్మ ప్రాప్తి ♦ యగురయమునఁ
దన్నిమిత్తము సం ♦ తతమును దేహిదుః
ఖము బొందునట్టి దుః ♦ ఖము వినాశ
మగుట యెట్లన్న మి ♦ థ్యా జ్ఞానసంక్షయం
బున దేహులకు దోష ♦ ముక్తి యగును
ఆ. వె. దోషముక్తి యైనఁ ♦ దొలఁగు ధర్మాధర్మ
చయములవి దొలంగ ♦ జన్మముడుగు
జన్మముడిగెనేని చర్చింపనెత్తి
నైన దుఃఖమించుకైన లేదు. ౨౨౯

తా. మొట్టమొదట మిథ్యాజ్ఞానము- అందువలన రాగద్వేషములును- దానివలన ధర్మాధర్మములును, దానిచే జన్మమును, దానిచేత దుఃఖములును ప్రాణులు పొందు చుందురు. కాన మిథ్యా జ్ఞానము మొదట నశించినచో దాని వలన జనించిన సమస్తమును నశించును.

క. సమధిక శాఖాన్విత వృ
క్షము మూలము దెగినఁగూలు ♦ గతిమిథ్యా జ్ఞా
నము హతమైనను సంసా
ర మహాదుఃఖంబు దృఢత ♦ రంబుగఁ బొలియుఁ. ౨౩౦

తా. అనేక శాఖాఫల పుష్పాదులచే నొప్పారు మహా వృక్షము మూలము నరికిన నంతయు నశించునటుల మిథ్యాజ్ఞానము నశించిన సర్వదుఃఖములు నశించును.

ఆ. వె అప్పుడుగాదె దేహి । కపవర్గ సంప్రాప్తి
గల్గునీవు నీప్ర । కార మెల్ల
సారమతి నెఱింగి । సంసార వారిధి
యతుల మోక్షతీర । మాశ్రయింపు. ౧౩౧

తా. అప్పుడుగాని దేహికి మోక్షము గలుగదు. కాన నీవిది యంతయును గుఱుతెఱిఁగి యీసంసార మహాసముద్ర తీరమునాశ్రయింపుము.

వ. అనవుఁడు. ౧౩౨

తా. అదియుం గాక.

తే. గీ. హానియెద్ది మహాలాభ । మనఁగ నెద్ది
కలిత సుగతి ప్రదంబైన । కర్మమెద్ది
యొసర నెద్ది యుత్కృష్ట ప్ర । యోజనంబు
దేవ యీసర్వమును నాన । తీవె నాకు. ౧౩౩

తా. అనశిష్యుండు మహాత్మా! ఏమార్గమున లాభము గలుగును? ఏమార్గము నాశ్రయించిన హానిగలుగును? ఏదిసుకృతి గలుగఁ జేయును? ఎయ్యది యన్నిటి యందునుత్కృష్ట మైనది. దీనినంతయును దెలియఁ జెప్పుము.

వ. అనిన శిష్యునకు శ్రీగురుం డిట్లనియె. ౧౩౪

తా. అనశిష్యునకు గురుం డిట్లనియె.

క. యోగాభ్యాస మునకును
ద్యోగించు తలంపులేక । దుస్సంసారే
చ్ఛాగతిఁ గాలము పుచ్చుట
బోగురుతుగ హానియండ్రు । బుధవరు లనఘా. ౧౩౫

తా. వత్సా? అన్నిటిలో యోగమార్గ మత్యుత్తమము. ఈయోగంబు నభ్యసింపక సంసారేచ్ఛాపర తంత్రుఁడై కాలంబును వెళ్లించుటయే హాని యందురు.

క. ప్రాణము లహర్నిశమునం
క్షీణములై వెడలు దేహి । కిక్షీణ మైనం

ప్రాణాయామంబునం ద
త్ప్రాణా నిలరక్షణము గ । దా లాభమగున్. ౧౩౬

తా. దేహులకు ప్రాణములు క్షీణించి దేహము నుండి వెడలి పోవు చుండును. ఆ సమయమున క్షణకాలమైనను ప్రాణమును నిలుపలేడు. ప్రాణాయామము నభ్యసించి నచోఁ బ్రాణవాయువును లేవకుండ నిలుపుటకు సమర్థు లగుదురు. కావునఁ బ్రాణవాయు రక్షణమే లాభమని చెప్పఁ బడును.

క. సంకల్ప వికల్పములే
వంకం బొరయంగ నీక । వైరాగ్య విరా
జంక మతిఁజేయు కర్మము
గొంకక సుగతి ప్రదంబ । గున్ విమలాత్మా. ౧౩౭

తా. వైరాగ్యము గలిగి సంకల్ప వికల్పములు లేక చేయు కర్మమే సుగతికిఁ గారణ మగును.

క. ఈజగతి నన్యములగు ప్ర
యోజనములు చూడ నప్ర । యోజనములు వి
భ్రాజితముగఁ బరమైన ప్ర
యోజన మూహింపఁగా మ । నోన్మని యయ్యెన్. ౧౩౮

తా. విచారింపఁగా నితరప్రయోజనము లన్నియు నిరర్థకములు. నీచములు. మనో న్మని యొకటిమాత్ర మన్నిటి కంటె నుత్కృష్ట మైనది.

వ. అట్టి మనోన్మని సౌఖ్యం బహర్నిశంబును, శివయోగాభ్యాస పా టవంబున జీవునకుం గలుగు, నందాఁక జన్మజరామరణ స్వర్గనరక దుఃఖాస్పదంబైన బహువిధకర్మ బంధంబు విరుగడ గాదనవుఁడుశి ష్యుం డిట్లనియె, నద్వయుండును నతిస్వచ్ఛుండునునైన యాత్మం డెట్లు దుఃఖియగు, నెట్లు సుఖియగు నేమిటం బద్ధుండగు నేమిట ముక్తుండగు నిత్తెఱంగు నాకెఱింగింప వలయునని విన్నవించిన నత నికి గురునాథుం డిట్లనియె ౧౩౯

తా. ఆనన్దోన్మనీ సౌఖ్యము రాత్రింబవలు శివయోగాభ్యాసము నం గాని లేకూడదు. అది చేకూరిన గాని జన్మ జరామరణాదుల వలన వచ్చుదుఃఖము నశింపదు. కర్మబంధము తెగదన, శిష్యుండు స్వామీ! పరమాత్మ నిర్మలుఁడు గదా? అతనికి దుఃఖము గాని, సుఖము గాని, కలుగుటకుఁ గారణ మేమి? అతఁడు దేనివలన బద్ధుఁడగును? దేనివలన ముక్తుఁడగును వచింపుమన గురుండిట్లనియె.

క. విమల స్ఫాటిక మాణి
క్యము వివిధోపాధి వశత । నట్లన యగుచం
దమునం ద్రితనూపాధివ
శము సన్గుణియయ్యె నాత్మ । చర్చింపంగన్. ౧౮౩

తా. స్ఫటికమణి తనదగ్గర పెట్టిన కాంతిగలవస్తువుంచిన తన కాంతిని వదలి యొట్టి కాంతిని స్వీకరించినటుల నిర్మలుఁడగు పరమాత్మ యుఁడను త్రయవశముగ నానాగుణంబుల గ్రహించుచుండును.

* తనుత్రయ విచారము. *

వ. స్థూల సూక్ష్మ కారణ భేదంబులుగల తనుత్రయము లెట్టిదనిన స్థూల శరీరంబు నానాగుణ భరిత పంచ మహాభూత సంభరితంబై భోగాగారంబై యుండు. సూక్ష్మాంగంబు పంచీకృత గగనముఖ సముద్భవంబును పంచ ప్రాణ లింగాత్మకంబును భోగపాత్రంబు నై యుండు. కారణతను వైన నవాచ్యమహనీయ యనాద్య విద్యయని చెప్పంబడు నీ యుపాధిత్రయంబునకు ననన్యంబై యేకంబైన పరబ్రహ్మంబును దలంపుచుండు తత్త్వజ్ఞుండు. ౧౮౪

తా. తనువులు స్థూలమని- సూక్ష్మమని-కారణమని-త్రివిధము. స్థూలశరీరము భూతపంచకముతోఁ గూడికొని సర్వభోగంబు లనుభవించుటకు నిలయము. సూక్ష్మశరీరము- ఆకాశాదులచేఁ బంచీకృతమై పంచప్రాణ లింగస్వరూపమై భోగపాత్రమై వెలయును. కారణ శరీర మనిర్వాచనీయమై యనాద్య విద్య యని చెప్పంబడును. తత్త్వజ్ఞుఁ డీయుపాధిత్ర యాతీతమగు పరమాత్మను ధ్యానించుచుండును.

మ. పురసంజ్ఞం బరఁగుం శరీరము । పురంబు ల్యాకదు నిభ్భంగినే
పురుషుండైన నెట్టింగి బహ్మ । మయ సద్బోధోజ్జ్వల ద్వహ్నిచే

సరిదగ్ధంబులుగా నొనర్చి విగతే । చ్ఛాద్వేష యత్నాది వి
స్ఫురితుండై త్రిపురాంతకుండగుఁ । గదా పోలింప నాతండిలన్.

తా. శరీరమునకు- పురమని పేరు. మూడు శరీరములకు- త్రిపురములని పేర్లు. ఈ రీతిగ నేపుర్షుండైనను దెలిసికొని రాగద్వేషాదుల వదిలి శివజ్ఞానాగ్నిచేవానిని దహింప జేసి త్రిపురాంత కుండను నామంబు వహింప వలయును.

ఉ. వేయును నేటికిన్వినుమి । వేకని ధీ! పురుషుండ నాద్య వి
ద్యా యుతుఁడైన వాఁడయిక । దాకను బద్ధుఁడుఁబోలెఁదోఁచుఁ దా
నే యెడఁదద్వి ముక్తుఁడగు । నేని స్వభావమునన్ విముక్తుఁ డి
ట్లా యమల ప్రబోధ విధ । మంతయు శీఘ్రము గల్గుయోగికిన్.

తా. వేయిమాటలేల; వత్సా. వినుము- పురుషుఁడ నాది యగు నవిద్యచేఁ గూడి కొని బద్ధునివోలె దోచుచుండును. కానియథార్థముగా నాతఁడువిముక్తుఁ డేసుమీ? దీని నంతయు శివయోగులు శీఘ్రముగఁ దెలిసి కొందురు.

క. శంకరమగు పరశివయో
గాంకురిత సుఖామృతము న । నాత్మన విద్యా
పంకముఁ బోఁగడిగిన యక
లంకాత్ముఁడు పొందు మోక్ష । లక్ష్మిన్ వత్సా. ౧౮౪

తా. ఎవఁడు శివయోగ జ్ఞానా మృతమున, ఆత్మగల యవిద్యా పంకమును గడిగి వేయునో, ఆతఁడు మోక్షంబు జెందును.

వ. అని యివ్విధంబున. ౧౮౫

తా. ఈప్రకారముగ.

ఉ. శ్రీగురుఁ డాన తిచ్చుటయు । శిష్యుఁడ శేష రహస్యయోగ శా
స్త్రాగమ సిద్ధయార్థ విదు । డై చెలువొందె నపారచిత్సుఖా
సాగర మగ్న మానసల । సచ్ఛివయోగ విచిత్ర సౌఖ్య సం
భోగ వినోద మోద పరి । పూర్ణకళాసము దీర్ణమూర్తి యై. ౧౮౬

తా. గురు వుపదేశించిన విధంబున శిష్యుండు తెలిసి కొని యోగశాస్త్ర రహస్యముల గుర్తెరిగి చిదానందరస నిమగ్నుఁడై శివయోగియై ముక్తి నొందెను.

క. కావున సద్గురు వరపద
సేవా నిరతులకు గలుగు । చిన్మయలీలం
గేవల నిత్యానందము
జీవన్ముక్తి ప్రదైక । శివయోగమునన్. ౧౮౭

తా. కాన నెవరు గురుపాదపద్మ సేవానిరతులై మెలంగుదురో, వారికి జీవన్ముక్తి నొసంగు శివయోగమున నిత్యానందము ప్రాప్తించును.

క. శివయోగ పరాయణులై
ప్రవిమల చారిత్రులైన । భవ్యాత్ములకున్
వివిధైశ్వర్య ప్రదుఁడా
శివుఁడు వెసఁబ్రసన్నుఁడౌట । సిద్ధంబుగదా. ౧౮౮

తా. ఎవరు శివయోగ మందాసక్తులో ఎవరు సచ్చరిత్రులో వారి కందఱికి శివుండు ప్రసన్నుఁడై యైశ్వర్యంబు లొసంగును.

క. శివయోగము బోలంగా
భువినే కృత్యములు లేవు । బుధులట్లగుటన్
శివయోగాభ్యాసముచే
యవలయు సద్గురు కృపా । సమన్వితు లగుచున్. ౧౮౯

తా. భూమియందు శివయోగముతోఁ దుల్యమగునది మఱొకటి లేదు. కావున గురుకృపా పాత్రులై శివయోగ మభ్యసింప వలయును.

—— యోగ విచారము ——

వ. అట్టి యోగాభ్యాస క్రమం బెట్టిదనిన యోగంబు నాల్గు విధంబులై మంత్ర లయ హఠరాజ యోగంబులనం బరఁగుఁ దత్ప్రకారంబు సర్వంబును బూర్వంబున శివప్రబోధిత సిద్ధ మునీంద్రసమ్మతంబై యొప్పుచుండు.

తా. ఆయోగ విధానం బెట్టులన. యోగంబులు మంత్ర యోగమని- లయయో

గమని. హఠయోగమని. రాజయోగమని నాలుగు విధములు. తద్విధాన మంత్రయోగంబు పూర్వకాలంబున శివుండు సిద్ధులకు వచించె. దానిని వచించెద.

ఆ. వె. ప్రణవమైన నక్షరద్వయంబైన షడక్షరంబయైన నష్టాక్షరంబయైన మోక్షగరిమకై సతతంబు మదిఁజపించు నతఁడు మంత్రయోగి. ౨౫౧

తా. ఒక్క ప్రణవము గాని, రెండక్షరముల మంత్రమును గాని, షడక్షరీమహామంత్రము గాని, అష్టాక్షరీ మంత్రమును గాని మోక్షమునకై యెవఁడు జపించునో, వాఁడు మంత్రయోగి యనఁబడును. ఇదియే మంత్రయోగము.

మ. ఎనయున్వాయు మనోయుతంబుగ నిజ ♦ ధ్యేయ స్థలంబందునై
ననుగాదేని ననాహతాహ్వయ మహా ♦ నాదంబు నందైన నె
వ్వని చిత్తంబు ప్రపంచ వర్తన మొగిన్ ♦ వర్జించి లీనంబగున్
వినుతింపన్ లయయోగి యాతఁడు గదా ♦ విశ్వాభిరాముండలిన్.

తా. ఎవఁడు తనచిత్తమును ప్రపంచవ్యాపారము నుండి మరలించి, అనాహత మహానాదంబునందు గాని తాను ధ్యానింపఁ దలచిన స్థలంబునందు గాని వాయు మనోయుక్తంబుగా నిల్పి లీనము చేయునో, ఆతఁడు లయయోగి యనఁబడును. ఇదియే లయయోగము.

సీ. అష్టాంగ మార్గము ♦ నందు నాసన బంధ
కరణ ముద్రాభ్యాస ♦ విరతినైనఁ
గేవల కుంభక ♦ క్రియనైన వాయువు
వశమొగు చుండు నె ♦ వ్వనికి నతఁడు
హఠయోగి యనఁదగు ♦ నటులక్ష్యములు మూఁట
బ్రహ్మ సాక్షాత్కార ♦ భరితుఁడైన
యుజ్జ్వలాత్ముఁడు రాజ ♦ యోగిపూనెంచియు
జ్ఞానము నాదైన ♦ మానసంబు

తే. గీ. వృత్తిరహితమై యుండు నే ♦ యుత్తమునకు
నాతఁడును రాజయోగిజ్ఞుఁ ♦ డనఁగ వెలయు

నుత్తరోత్తర వైశిష్ట్య । మొలయ నెపుడు
యోగములు నాలుగై యుండు । నోలిసిల్లు. ౨౧౩

తా. ఆసన బంధకరణ ముద్రాభ్యాస ములచే గాని, కేవల కుంభక మార్గమునగాని, ఎవనికి వాయువు స్వాధీనమగు చుండునో, వాఁడు హఠయోగి యనఁబడును. లక్ష్య త్రయము నందును నెవనికి బ్రహ్మ సాక్షాత్కారము గల్గుచుండునో, అతఁడు రాజయోగి. జ్ఞానము నందును నెవనిమానసము వృత్తి రహితము-అనఁగాఁ జలింపక తదేక నిష్ఠతో నుండునో అతఁడును రాజ యోగ్యుఁడనఁ బడును. ఈ యోగముల నాల్గింటిలో మంత్రయోగముకన్న లయయోగము, లయయోగము కన్న హఠయోగమును- హఠ యోగము కన్న రాజయోగమును శ్రేష్ఠములు.

* రాజయోగ మహిమ. *

వ. చతుర్విధ యోగంబుల యందును ముఖ్యంబగు రాజయోగం బా
క్కాటియు నుత్తమోత్తమంబు. ౨౧౪

తా. అన్నిటిలో రాజయోగముత్తమోత్తమముగఁ జెప్పఁబడినది.

సీ. అతిరహస్యంబైన । యీరాజ యోగంబు
మూఁడు విధంబులై । మొదట సాంఖ్య
మనుమతి తారకం । బును నమనస్కంబు
ననఁ బెంపు మిగులునై । దైదులైన
నిజతత్త్వ మెఱుఁగంగ । నేర్చిన సాంఖ్యయో
గంబగునది తార । కంబనంగ
బాహ్యముద్రాజ్ఞాన । భావమంతర్ముద్ర
నెఱుఁగుట యమనస్క । సిద్ధమహిమ
తే. గీ. సాంఖ్య యోగంబు కంటె శ్రే । ష్ఠంబుతార
కంబు తారక యోగంబు । కంటెఁ బ్రవర
మగుచు నమనస్క మొప్పారు । నంతకంటెఁ
బరమ మొందును లేదండ్రు । బ్రహ్మవిదులు. ౨౧౫

తా. ఈ రాజయోగము సాంఖ్యము- తారకము- అమనస్కము- అనిమూఁడు విధ

ములు. ఇరువదిమైదు తత్త్వముల దెలిసికొనుట సాంఖ్య యోగమును- బాహ్యముద్రాజ్ఞానము తారకమనియును- అంతర్ముద్ర యను నమస్క-మనియు దెలిసికొన వలయును. సాంఖ్యము కంటె దారకమును- తారకముకంటె నమనస్కమును శ్రేష్ఠము. దానికంటె నుత్తమమైనదిలేదని బ్రహ్మ వేత్తలందురు.

ఆ. వె. ఎల్లయోగములకు । నిదియ రాజగుటను
రాజయోగ మనఁగ । రమణ మొఱయు
రాజయోగ మనఁగ । రాజిత శివయోగ
మనఁగ భేదమించు । కైన లేదు. ౨౫౬

తా. సమస్త యోగములకునిది రాజగుటచే దీనికి రాజయోగ మని పేరు. శివయోగమున కును- రాజయోగమున కును భేదమేమియును లేదు.

క. ఇటఁగఱిఁసల పల్కి వా
క్పటుతం బ్రసరించు టేమి । ఫలమది సిద్ధిం
చుటగాదు యోగమతి దు
ర్ఘటమని కాకెవ్వరైనఁ । గడఁగక యుండ్రే! ౨౫౭

తా. ఢంకానాదమువోలె వాక్పటుత్వమున సంభాషించుట యోగంబు కాదు యోగమున కది ఫలంబు గాదు. అత్యంతకష్టమని ప్రయత్నింపక యుండఁగూడదు.

క. ఐనను యోగము తెగువరకు
రానోపని వానికద్ది । రాయన్నట్లా
గానియది పూసిసలి పెడి
యానరునకుఁ గొంగు పసిఁడి । యట్టిది తలఁపన్. ౨౫౮

తా. యోగమనిన తలనొప్పిగల వారికది పాషాణమువలె నుండును. దానిని క్రమముగ నభ్యసించు వానికి నదికొంగు బంగారము వంటిది.

వ. కావున. ౨౫౯

తా. కాబట్టి.

క. శివభక్తి రతిని సుజనులు
శివయోగాభ్యాస మెపుడు । జేయంగ దగున్

శివకర సహజానందము
శివయోగ పరాయణులకు ♦ సిద్ధించు వెసన్. ౨౬౦

తా. శివభక్తిగలిగి సత్పురుషులు శివయోగాభ్యాసమును జేయవలయును. అట్టి వారికి సహజానందము వెంటనే ప్రాప్తించును.

వ. మఱియు శివయోగం బైదు విధములై యుండు నెట్లనిన. శివజ్ఞానంబును శివధ్యానంబును శివభక్తియు, శివవ్రతంబును, శివలింగార్చనము నని చెప్పం బడు. అట్లు గావునం దదీయ నిష్ఠాపరులను శివయోగీంద్రులనం బరఁగుదు రట్టి పంచవిధ శివయోగపూర్వకంబుగాం జతుర్విధ యోగాభ్యాసంబులు సేయు మహాత్ములు నిరంతరంబును నిరుపమాధ్యాత్మిక సుఖానుభవంబునం బరమానందంబునం బొందుచు క్రమంబున నణిమాద్యష్టైశ్వర్య సంపన్నులై భవముక్తులును జీవన్ముక్తులునై సకలలోకపూజ్యులునై యథేచ్ఛాగతిం జరించిన మీఁదఁ బరశివసాయుజ్య సంప్రాప్తులగుచుం బునరావృత్తిరహితులై యుండుదు రట్లగుటం జేసి సర్వప్రయత్నంబులను యోగాభ్యాసంబు కర్తవ్యంబు. ౨౬౧

తా. ఇంతియు గాక శివయోగము- శివజ్ఞానమని- శివధ్యానమని, శివభక్తియని, శివవ్రతమని, శివలింగార్చన మని యైదు విధములు, కావున వీనియందు నిష్ఠ గలవారందఱు శివయోగు లనంబడుదురు. ఈయయిదు విధములగు శివయోగములు మొదట నొనరించుచు- నాలుగు యోగములు నభ్యసించు వారు మహానుభావులు. వారు, క్రమంబున పరమానందము నొందుచు- అష్టైశ్వర్యము గలిగి జీవన్ముక్తులై సర్వజనులచేఁ బూజింపఁ బడుచు నంతంబునఁ బరశివ సాయుజ్యంబు నొందుదురు. కావున నన్నిటికి మూలంబు యోగంబు గాన, తదభ్యాస మావశ్యకంబు.

క. యోగము వలనను జ్ఞానము
వేగమ జనియించు జ్ఞాన ♦ విభవము వలనన్
యోగంబు సంభవించును
యోగ జ్ఞానములకేల ♦ యొండొంటికిలన్. ౨౬౨

తా. యోగమున జ్ఞానము- జ్ఞానమున యోగము జనించును. ఈరెండును లభించిన

మఱొకదానితోఁ బ్రయోజనమేమి?

క. ఆరెండును సిద్ధించుట
కై రక్షింపంగ వలయు । నంగమ్ము వివే
కారూఢ జనులు తను వా
ధారంబు గదా సమస్త । ధర్మంబు లకున్. ౨౬౩

తా. “శరీర మాద్యంఖలు ధర్మసాధన” మ్మని సర్వధర్మములు సాధించుటకు శరీర ము మూల కార ణము గదా? కావున నీశరీర మును యోగజ్ఞానముల సిద్ధికై రక్షింప వల యును.

క. నిలుచుశరీరముప్రాణా
నిల మధ్యంతరము నందు । నిశ్చంచలమై
నిలిచినమతియేవెరవున
నిలువదుదేవతలకైన । నిశ్చయమిదియున్. ౨౬౪

తా. ప్రాణవాయువును నిలిపినచో శరీరము నిలుచును. కాని దేవతలకైన మఱొక వి ధంబున నిలుపశక్యము గాదు.

ఉ. ఇమ్మహినెల్లనేలుచున । హీనపరాక్రమ లీలనిష్ట సౌ
ఖ్యమ్ములనొందుచుండుమను । జాధిపవర్యులకైనఁ బ్రాప్తకా
లమ్మునఁ బ్రాణవాయువుదో । లంగిననంగమునిల్వదట్లు స
ర్వమ్మును నప్రయోజనము । వారికిఁ బ్రాణము లేనిపిమ్మటన్

తా. చక్రవర్తియై చతుస్సముద్ర వేష్టిత భూమండలమును బరిపాలించు రాజాధి రాజులకైనను మరణకాలము ప్రాప్తించి నపుడు ప్రాణములు పోయినవెంటనే శరీరము ని లువదు. కానప్రాణము లేనితరువాత సకలము నిరర్థకము.

తే. గీ. ఎంతవిశ్రాంతిగల్గిన । నెంతవారి ౨౬౫
కైనబ్రాణంబుకాలావ । సానవేళ
నిలువరాకుండు కొటిఁగిమ । నీషినరులు
తెలియ వలయును ప్రాణంబు । నిలుపువెరవు. ౨౬౬

తా. ఎంతటి విశ్రాంతియున్న- ఎంతటి వారి కైనను- అవసానవేళఁ బ్రాణంబు ని

లైనను గనుక- ప్రాణంబు నిలుపు విధమును బాడి తులుదు— వాము రులను విచారింప వలయును.

క. అనిలంబెందాఁక నిలుచు
దనువును సందాఁకజీవి తంబగు నిధనం
బనఁబడు నదివెడలుటజేసిం
బనుపడనల్లొటవాయు బంధన మొప్పఁగన్. ౨౬౭

తా. ప్రాణము శరీర మందున్నంత కాలము బ్రతికి యున్నాఁ డనియు- అదిపో యినచో మరణించి నాఁడని యలోకులందురు. కావున ప్రాణవాయుని రోధము మానవ మాత్రుని కవసరము.

క. వాయువుచంచలమైనం
గాయముచంచలతఁబొందుఁ గ్రమమారఁగన
వ్వాయువు నిశ్చలమైనం
గాయము నిశ్చలతఁ బొందు గరిమ మెఱయఁగన్. ౨౬౮

తా. వాయువుచాంచల్యము నొందిన శరీర చాంచల్యము గలుగును. వాయువు చలనరహితమై యుండిన శరీరము కూడ చలన రహితమై యుండును.

——* హఠయోగ ప్రభావము *——

ఉ. పాయక ప్రాణ వాయువుల పాయము బొందక సుస్థిరంబులో
గాయమునందు నిక్కువము గాఁగఫ నాశనమైన దత్కఫం
బీయెడ నైన నుండనిర వేమియు లేక నశించిపోవునో
హో! యమియోగ్యమైన హఠ యోగమునంగడు నద్భుతంబుగాన్.

తా. శరీరమునందుగాని, యేయాపదయు నొందక ప్రాణ వాయు వుండ నేరదు. అటులఁ బ్రాణ వాయువు స్థిరముగా నుండుటకు కఫము నశించు నుపాయము కను గొనవల యును. ఏలయన కఫము హృదయము నందును- కంఠము నందును- ఇది యది యననేల? సర్వాంగము నందును వ్యాపించి ఘనీభవించుట చేతనే మానవులు చని పోవుచున్నారు. కావున నట్టి కఫము నశింపఁ జేసిన ప్రాణములు స్వస్థానములో నుండును. ప్రాణములు నిలిచిన దేహము నిలుచును అట్టి కఫనాశమునకు, ముఖ్యోపాయము మునీంద్ర సేవితమగు హఠయోగాభ్యాసమే.

క. అభ్యుదయ హేతువగు యో
గాభ్యాసము చేయవలయు ♦ నాత్మజయముతో
నభ్యంతరమున వాయువు
లభ్యంబగు నేనియదియ ♦ యలవడుఁ బేర్మిన్. ౨౭౦

తా. యోగాభ్యాస మభివృద్ధికి హేతువు. ఎప్పుడు వాయువును నిలువు శక్తి కలుగునో అప్పుడు గాని యోగముసిద్ధింపదు.

వ. ఆయుష్యాభివృద్ధికిఁ గారణంబు హఠయోగంబయగు నదియునుం గాక. ౨౭౧

తా. ఆయుష్యాభివృద్ధికి గారణ మీహఠయోగమేయని దెలియ వలెను.

ఉ. ఉన్నత రాజయోగ లలి ♦ తోజ్జ్వల సౌధమునెక్కఁ గోరు వి
ద్వన్నుత సచ్చరిత్రులగు ♦ వారికి నిచ్చెన పోలె నెంతయుం
జెన్నొలయున్ విశిష్టజన ♦ సేవ్యమునన్ హఠయోగ విద్య ము
న్మున్నరయంబునం విభవ ♦ ముల్ దొరకించుటఁ దాహఠంబగున్.

తా. రాజయోగ సౌధము నెక్కఁ గోరువారికి హఠయోగము నిచ్చెన వంటిది. దీని నభ్యసించు వారికి నిదివరలో నున్న సౌఖ్యంబు నశించు గావున హఠంబని పేరు గాంచెను.

మ. హఠశూన్యం బగునన్ ఫలింపదమలం ♦ బౌ రాజయోగంబొగిన్
హఠయోగంబును రాజయోగ రహితం ♦ బౌ నేనిసిద్ధింపదీ
హఠరాజంబులు రెండుఁ గూడ సతతా ♦ భ్యాసంబు గావించు ని
శ్చర సస్సంశయ భవ్యమానసునకున్ ♦ సాధ్యంబగున్ సర్వమున్.

తా. హఠయోగము లేనిది రాజయోగమును, రాజయోగము లేని హఠయోగమును, పరస్పరము సిద్ధింప నేరవు. ఈరెంటిని నభ్యసించు వారికి నిస్సంశయముగ సర్వంబును సాధ్యం బగును.

ఉ. కావున రాజయోగ సుఖ ♦ గౌరవ మొందుటకై హఠంబున
భ్యావన నభ్యసింపఁదగుఁ ♦ బావన కాదె శరీర శుద్ధియున్
దేవతలైనఁబొందనియు ♦ దీర్ఘతర ప్రథిత ప్రభావముం
గేవల చిన్మయత్వమును ♦ శీఘ్రముగల్గు నందుయోగికిన్. ౨౭౪

తా. కాబట్టి రాజయోగ సౌఖ్యమొందుటకు హఠయోగా భ్యాస మవ సరము. దీనివలననే యోగీశ్వరులు మహాప్రభావమును- చిన్మయత్వమును- శీఘ్రముగాఁబొందుదురు.

వ. హఠయోగ ప్రభావంబునఁ గదా శ్రీయాది నాథమత్స్యేంద్రగో రక్షాది మహాసిద్ధ వరులు కాలదండంబు ఖండించి యఖండ జ్ఞానమండితులై బ్రహ్మాండ భాండంబున నభీష్ట గతిం జరింపు చుందురు. వెండియు. ౨౭౫

తా. ఈహఠ యోగాభ్యాసముననే యాదినాథ- మత్స్యేంద్ర గోరక్షాదిమహాసిద్ధులు మహాజ్ఞాన సంపన్నులై స్వేచ్ఛగా సంచరించు చుందురు.

సీ. సంసార సంతాప । సంతప్తులకున స
మానస మాశ్రయ । మఠము హఠము
యోగి జనంబుల । కోలినన్నింటికి
మండితా ధారక । మగ్ర్యము హఠము
కామాది శత్రు సం । ఘాతంబు బెదరించు
మహితనాదంబు త । మ్మటము హఠము
పరమ సాధకుల క । పార సౌఖ్యంబులు
సమకొల్పు నెపల ని । క్కరము హఠము

తే. గీ. చంద్ర సూర్యాగ్ని సంగమ । స్థల నిబద్ధ
గంధవహ విస్ఫురద్వహ్ని । ఘనశిఖా ప్ర
కీర్ణ నిర్మలాంత స్సుధా । కిరణ విగళ
దమృత ధారానిపాత స । ద్ఘటము హఠము. ౨౭౬

తా. ఈహఠయోగము సంసారమను నెండలో నుండివచ్చిన వారికిఁజల్లనినీడనొసంగు మఠము వంటిది. యోగుల పాలిటికిది యాధారము. కామాదిశత్రువుల భయపెట్టుటకునిది భేరీనాదమువంటిది. తనను సాధించిన వారికనంత సౌఖ్యములొసంగునది. చంద్రసూర్యాగ్ని మండలముల చెంగట దహరాకాశంబున మహాజ్యోతియై వెలుంగు వహ్నిశిఖ యొక్క-లోని యమృతకిరణ ముల నుండి వెడలిన సుధాధారలు పడునట్టి ఘటమువంటిది సుమా! ఈ హఠయోగము.

వ. మంత్రలయ హఠరాజ యోగంబులోన మంత్ర యోగంబధమం
బది యనుష్ఠించు వాఁడును నధమాత్ముండ నంబడు. లయయో
గంబు మధ్యమంబగునది మాధ్యము సత్త్వుం డనుష్ఠించు. హఠయో
గంబుత్తమంబది యాచరించు వాఁడుత్తముఁ డనంబడు, నిట్టి హఠ
యోగంబునంగాని యత్యుత్తమ రాజయోగంబు సులభంబుగాదు,
గావున, వేదశాస్త్రార్థ పరిజ్ఞాతయు నిర్మలవిజ్ఞాన వైరాగ్య మాన
సుఁడును బ్రబలధైర్య సంపన్నుండును నగు మానవుండు హఠ
యోగాభ్యాసంబున కధికారియగుఁ దదను సంధాన మార్గం బె
ట్టి దనిన. ౨౭౭

తా. నాలుగు యోగములలో మంత్రయోగమధమము. అదియాచరించెడి వారు ప్రాథమికులు. లయయోగము మధ్యమము. దీని ననుసరించెడి వారు మధ్యములు. హఠయోగ ముత్తమము. దీని నుత్తము లాచరింతురు. ఇట్టి హఠయోగమున గాని రాజయోగము లభింపదుగాన, వేదశాస్త్రములు దెలిసికొని మనోవైరాగ్యము గలిగి ధీరుఁడై హఠయోగాభ్యాసమునకును పక్రమించ వలెను.

క. శివయోగము సాధకునకు
నవశ్యమును సాధ్యమగుఁ గదా సాధనమం
త్ర వితతిగతి హఠయోగము
రవిశశి సంఘటన మది విరాజిత మహిమా. ౨౭౮

తా. సాధనమంత్రముల శివయోగము సాధకునకు సిద్ధించును. హఠయోగము సూర్యచంద్ర సంఘటనమునగాని గలుగదు.

క. ఆది హకార ఠకారము
లాదినపతి చంద్ర సంజ్ఞ లగుఁ దద్యోగ
శ్రీ దారకొనిన హఠంబగు
నాదట నిరునాలుగయ్యె నయ్యంగములున్. ౨౭౯

తా. హకార ఠకారములు సూర్యచంద్రులకు సంజ్ఞలు. ఆరెండును గలిపిన హఠమగుఁ బడును. అనంతర మీరెండవయమములును నిరువది నాలుగయ్యెను.

—* అష్టాంగ విచారము *—

వ. అష్టాంగంబుల యందు బాహ్యంబులు నాలుగును, నభ్యంతరం
బులు నాలుగును నై యుండును. ౨౮౦

తా. ఎనిమిది యంగములలో- నాలుగు బాహ్యములనియు నాలుగు అభ్యంతరములనియు వచింపఁ బడును.

క. యమనియ మాసనములు ప్రా
ణ మారుతా యామము నన ♦ నంగా బాహ్యాం
గములగు ప్రత్యాహృతి ధ్యా
నము ధారణయట సమాధి ♦ నానాంతరముల్. ౨౮౧

తా. యమము- నియమము- ఆసనము ప్రాణాయామము అను నాల్గును బాహ్యంగములు. ప్రత్యాహార ధ్యానధారణ సమాధులు నాలుగును అభ్యంతరములు.

ఆ వె. యమము మొదలుగా మ ♦ హాత్ము లష్టాంగ యో
గముల శివుని బూజ ♦ యమరఁ జేసి
సకల సిద్ధులును సి ♦ ద్ధంబుగాఁ బొందుదు
భవ విముక్తులగుదు ♦ ర విరళముగ. ౨౮౨

తా. మహాత్ములీ యష్టాంగ యోగముల శివుని బూజించి సర్వ సిద్ధుల నొంది సంసారము నుండి తరింతురు.

క. వినుతాష్టాంగ విధానం
బున నంతః పద్మనిలయ ♦ మునయందు శివా
ర్చనఁ జేసినఁ గాక కలదె
యనూన భద్రమ్ము లిందు ♦ నందును నెపుడున్. ౨౮౩

తా. హృత్పుండరీకంబున నష్టాంగ విధానమున శివపూజఁ జేసిన గాని ఐహికాముష్మిక భోగముల మానవులు పొందనేరరు.

ఆశ్వాసాంతము

మ. రవిజహ్నుప్రభవ ప్రసిద్ధతటినీ సంగప్రదేశోరువై
భవధాత్రీ జలవహ్ని వాయుగగన వ్యక్త వర్ణస్థలీ
నివసత్పావక మండలాగ్రనిలయ స్నిగ్ధార్క మధ్యస్థితేం
దవ బింబస్ఫురదాత్మలింగసతత ధ్యానావధానాత్మకా. ౨౮౪

తా. కాళిందీ జాహ్నవీ నదీమ తల్లి కలచే వ్యాప్తమై పృథ్వ్యప్తేజో వాయ్వాకాశ వ్యక్తమగువర్ణప్రదేశములందున్న సూర్యచంద్రాగ్ని మండలములయందు ప్రతిబింబించు నాత్మలింగ ధ్యానము నందునిశ్చల చిత్తముగలవాఁడా.

క. ఆధారాదిక షట్క్రమ
లాధార సితాంత సుఖ కరాంతర్నాడీ
శోధక మరున్నిరోధ న
హాన్నారణ ధర్యనిరుప మాద్భుత చర్యా. ౨౮౫

తా. ఆధారాది షట్క్రమ లంబుల నవలంబముగ గలిగినిత్యంబు సుఖంబు లోసంగి లోనినాడులను పరిశోధించి వాయువుల నిరోధించుట యందు నిరుపమాన సామర్థ్యము గలవాఁడా.

మాలినీ.

అతులిత సువిచారా వ్యాప్తమాయా విదూరా
హతషడరి వికారా హాటకాద్రీంద్ర ధీరా
శ్రితజల ధిగభీరా శిష్యచేతో విహారా
సితభసిత శరీరా సేవితాహీశహారా. ౨౮౬

తా. అనుపమానమైన జ్ఞాన విచారముగలవాఁడా! మాయాతీతుఁడా! అరిషడ్వర్గమును జయించిన మహానుభావుఁడా! సాగరముబోలు గాంభీర్యమును మేరువుబోలు ధైర్యమును గలవాఁడా? శిష్యుని మనంబున విహరించు వాఁడా! భస్మలిప్త శరీరుడవై యీశ్వరుని సేవించు మహాత్మా నాకవారాధ్యా! [స్వీకరింపుము]

గద్య

ఇది శ్రీగురు చెన్నసదాశివ యోగీంద్ర పదార విందమధుక రా
యమాన నిరంతర శివభక్తి సమాధాన కొలనియాది మూల
నామాత్యపుత్ర యన్యస్తుతి పరాఙ్ముఖ శివస్తుతిసుముఖ
కవిజన మిత్ర సరస కవిత్వ విరచిత ప్రభావ గ
ణపతి దేవ ప్రణీతం బైన శ్రీశివ యో
గ సారమునం దుత్తర భాగంబున
ద్వితీయాశ్వాసము
స మా ప్త ము.

తప్పొప్పుల పట్టిక.

పేజి	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౨	౧౬	ద్వార్గ్వ	ద్వార్గ
౩	౨౧	నరక	నరకం
,,	౨౨	దృవా	ధృవం
౪	౧౯	విలిప	దలిన
౧౫	౧౩	దాత్రృ	ధాత్రృ
౧౬	౧౩	భావన	భానన
౨౧	౧౧	గాఘం	గాఢం
౨౩	౧౨	పాశా	పాశ
౨౪	౨౬	బల	బిల
౩౦	౧౭	నది	నధి
౩౮	౨౦	బురుంద	బురద
౮౯	౧౯	యొసురు	యొమురు
౫౩	౨౬	నెందుగకు	నెందుకు
౫౯	౬	లంచ	దలంచ
౬౦	౧౭	శియో	శివయో
,,	,,	జేకూరు	జేకూర
,,	౨౬	మఱిన	మఱియున
౬౮	౨౬	రానారుతత్వ	నుతత్వ
౮౨	౧౧	గలిమల	గలివల

సమాప్తము.

అనుబంధము

అరిషడ్వర్గముల గూర్చి యీగ్రంథమునఁ జక్కఁగాఁ వచింపఁ బడినది. అరిషడ్వర్గ మన- కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యములు. వీటిస్వరూపమింకను విస్తారముగ గలదు.

లోకంబున "వాఁడా స్త్రీరత్నమును గామించి నాఁడు. ఆకాంతామణియాపురుషుని మోహించినది." అనివ్యవహరింపఁ బడుట యనుభవ సిద్ధము. అట్టితరి యీరెండు వాక్యములకుఁగల భేదము స్థూలదృష్టికి బోధపడక యేకాభిప్రాయము నే వ్యక్తపరచుచున్నది.

కామ క్రోధాదుల లక్షణమింతఁ జెప్పఁబడినను సామాన్యులకు సులభముగా నందువలన వచ్చెడి సుఖదుఃఖములు దెలియుటకై చిన్నికథల వ్రాయుటయు- ముఖ్యమని తోచుచున్నది. అరిషడ్వర్గ పరస్పర తారతమ్యమొకచో నిరూపించిన, పాఠకులకు సులభముగా బోధపడవచ్చునను నూహయొకటి స్ఫురించుచున్నది.

రాగ- ద్వేష- ఈర్ష్యాసూయలు దంభ దర్పాహంకారములను వాటితోఁ గూడియరిషడ్వర్గము పదమూఁడు విధములుగఁ గొందరిచే నుడువఁబడినది. కామ మోహములకు వలె- నీర్ష్యాసూయలకును భేదము గన్పించుటలేదు. కావున వీటిస్వరూప మంతయు నిచ్చట వ్రాయుట యవసరమే యగుచున్నది. అందువలననే యీయనుబంధ మారంభింపఁబడినది.

కామము.

కామము- అనఁగఁ "గోరిక" యనియర్థము. ఈకోరికకు నంతము లేదు. గృహములు- తోటలు- ధనధాన్యములు స్త్రీలు- మొదలగునవి యెక్కువగ సంపాదించ వలయునను చిత్తవృత్తియే కామమని కొందరి యాశయము. స్త్రీవిషయకమగు ననురాగమే- కామమని మఱికొందరు- "కందర్పో దర్పకోనంగః కామః పంచశరస్స్మరః" అను వచనమును బట్టి కామోద్రేక మనగ- మన్మథోద్రేక మని వేరొక కొందఱు, వచించిరి.

చతుర్విధ పురుషార్థములలో- కామ మొక పురుషార్థముగాఁ జేర్పఁబడి నది. ఎవరెన్ని విధముల వ్యాఖ్యానించినను- కామమను మాటకు కోరిక యని యర్థము చెప్పుటయే సమంజసముగా దోచుచున్నది. ఆకోరిక- స్త్రీవిషయమై యగుగాక- లేక మరొక విషయమై యగుగాక- అన్నిటికిని సమన్వయింపవచ్చును.

ఆకోరిక- స్త్రీకంటె నితరములగు వస్తువుల విషయమై యున్నచో- నది యాశ

యనియు- మిక్కుటముగా వెలసెనో- నట్టి శయనమును వ్యవహరింపఁ బడుచున్నవి. స్త్రీల వి షయమై- యెక్కుడుగానో- కామమని లోకంబున వ్యవహరింపఁ బడుచున్నది. "ఆ స్త్రీని కామించుచున్నాఁడు" అనఁగ "ఆ స్త్రీని కోరినాఁడు" అనియును వచ్చును. గృహాదుల విషయమై కామించినపుడు- నటులనఁ గూడదు.

గృహాదులను సంపాదింప వలయునని తలంచినపుడు- వాటి విషయమై "కోరిక" యనియే వ్యవహరించుదుము. పరస్త్రీవిషయక మగు నపుడును రాగము గలిగి యున్నాఁడనియు- (గామించి నాఁడనియు- నందురు. ఇంతవఱకుఁ దెలిసిన సారాంశమేమనఁ గామము నఁగా- "కోరిక" యనియే యర్థమనియు- ధనాదులను గోరిన- కోరిక యనియు- స్త్రీవిషయమై నపుడు కామ మనియు- లోకవ్యవహారముగలదనియుభావము.

ఇట్టి కామమును నిరాకరించిన గాని, ముక్తి కాములకు- ముక్తి లభింపదు. కోరికలు నశించుటయు- స్త్రీలను కామింపక యుండుటయు ముక్తిమార్గమునకు సోపానము లు.

స్త్రీలను గామించి- విశ్వామిత్రాది మహాత్ములు తమతపస్సును గోల్పోయిరి. సీతను గామించి గదా! రావణాసురుఁడు రామునిచే మడిసెను. అహల్యను గామించి దేవేంద్రుఁడు కోడియై కూసి గౌతమ మహర్షిచే శపింపఁ బడెను. శచీదేవిని గామించినహుషుఁడు పదభ్రష్టుఁడయ్యెను. నరకాసురుఁడనేక స్త్రీలను జెఱఁబట్టి కృష్ణునిచే మడిసెను. ఈవిధము గస్త్రీలనుగోరివిపత్తులఁబొందినవారికిమితిలేదు కావునపర స్త్రీలను గోరుటవలన హానియే.

తవకున్న దానితోఁదృప్తినిఁ బొందలేక రాజు లనేకులు చక్రవర్తిత్వ మభిలషించి చనిపోయిరి.

ధనమును గోరి- పలువురు ప్రాణత్యాగము చేసిరి. గృహములను- తోటలను- నెక్కుడుగ సంపాదింప వలయునని యనేకులు- వారిజీవిత ముల నందులోనే గడిపి మరణించిరి. కావున నట్టి కామమును నిగ్రహించిన గాని- మోక్షము లభింప నేరదు.

క్రోధము

తాముచేయుపనులకు- నెవఁడువిఘ్నములుగలుగఁజేయునో- తామపలుకుచున్న పలుకులకువిరుద్ధముగ నెవఁడుమాటలాడునో-అట్టివానినిశిక్షింపవలయునను యుగ్రమగు చిత్తవ్యాపారమే క్రోధమనఁబడును. ఈక్రోధమువలన లోకమున ననేకులువినాశమును బొందిరి. క్రోధమును బరిత్యజించినవాఁడు ముక్తినొందునని శాస్త్రములు వచించుచున్నవి. ముముక్షువులు- క్రోధములేక శాంతినవలంబించిన గాని, ముక్తిమార్గమును గమనింపఁ జాలరు. క్రోధావిష్టునకు- ఉన్మత్తునకి భేదములేదు. క్రోధపరవశులై వీరరసాతిరేకమున రణరంగమున మడిసినవారికి లెక్కలేదు. క్రోధము వహించినవాఁడెంతటి దుష్కృత్యములైనను బల్కుటకు నె

కూరజ చేయుఁడు. దానివలననే సూతనికి మరణము సంభవించును. ఇందుకొక చిన్ని కథ వాలింపుఁడు.

—బకాసురవధ—

ఏకచక్రపురమున బకాసురుఁడను నొక రాక్షసుఁడుగలఁడు. అతఁడు గ్రామమునందలి మనుష్యులను- జంతువులను- తనకుఁ గావలసినంతవఱకు భక్షించి ప్రజలను మహాబాధలఁ బెట్టుచుండెను. అతనిచేఁ గొన్ని కుటుంబములు మొదలంట కూలిపోయినవి. కొన్ని గృహములందు భర్తలుండిన భార్యలులేకయు భార్యలుండిన భర్తలులేకయు భార్యాభర్తలుండిన పిల్లలులేకయు వసించుచు శోకసాగరమున మునిఁగిరి. ఇట్టిస్థితి గలుగుటకు గారణము ఈ రాక్షసుఁడు తనయిష్టము వచ్చినటుల భక్షించుటయే.

అతనివలన వాబాధల సహింపఁజాలక గ్రామస్థులతనితో రాజీ కుదుర్చుకొనిరి. మూడుపుట్ల బియ్యమును- నందుకుదగిన వ్యంజన సామగ్రియు- నొకమానవుని- నిలవయుఁగా పంపుచుండిరి. అతఁడొప్పుకొని గ్రామమునకు రెండుమైళ్ల దూరమునయున్న తాళవృక్షవనమున నివసించెను.

పాండవులా కాలమున నొకబ్రాహ్మణుని యింటియందు మారువేషముననుండిరి. ఆబ్రాహ్మణుని వంతువచ్చినది అతడు నేను చనిపోయినచొ నీవు మాత్రము పిల్లలను నెట్లు కాపాడ గలవు కావున, నేనే యాహారముగఁ బోవుదునని భార్యతో ననెను. "మీరుపోయిన వారి బ్రతుకెట్లు? సంపాదించువారెవరు? నేనుజనిపోయినను మీరుసంపాదించి పిల్లలను పోషించవచ్చును. కావున నేనే చనిపోవుదును." అనిభార్యయనెను. వారికుమార్తె యొకతె యీవార్తవిని తల్లిదండ్రులారా! నేనెప్పుడైనను నొకనియింటికి పోవలసినదే గదా! నేనే యా రాక్షసుని కాహారముగఁ బోవుదును దుఃఖింపకుఁడనెను. అంత వారి నాలుగేండ్ల బాలకుఁడొక గడ్డిపరకనుగైకొని నేనీ గడ్డిపరకతో వానిఁగొంతుకోతుననెను. ఆబాలకుని పలుకులాలకించి తల్లిదండ్రులు దుఃఖింపసాగిరి.

అప్పుడు కుంతీదేవి తనపుత్రుని పంపెదననియు- అతఁడు వానిని వధింప సమర్థుఁడనియు ఒకవేళ నాకొమరుఁడే చనిపోయినను నాకయిదుగురు కొడుకులుగలరనియు- వచించి తనకుమారునితోఁ జెప్పెను.

అంత గ్రామస్థులందఱు రాక్షసబాధ నేటితోఁదీరునని దలంచి సంతసించి మూడుపుట్ల బియ్యమన్నమును దానికిఁదగిన సామగ్రి యొసంగి యొకదున్నపోతులబండి నొసంగ భీముఁడుదానిని గైకొని వెంటనే బకాసురుని చెంతకేగి అతఁడుచూచుచుండగ నేదినుచుండెను.

కాసురుఁడు మండిపడి యాతని యొద్దకువచ్చి యొక గ్రుద్దు గ్రుద్దెను. భీముఁడు చిరునవ్వున వ్వుచుఁ దెచ్చినపదార్థమునంతయు దినునంతవఱకు మాటలాడలేదు ఎన్నియో దినములనుండి భీమునకాహారము తృప్తిగ లేదు. నేటికిసంభవించినందుల కాతఁడెంతయు సంతసించెను.

బకాసురుఁ డాహారములేక మండిపడుచున్న వాఁడగుటచేఁ ద్విగుణముగా ననేక దుర్భాషల నాడుచు నొకతాళవృక్షమునుబీకి యుద్ధమునకు సన్నద్ధుఁడాయెను. భీముఁడును తానుదెచ్చిన పదార్థమంతయు సమాప్తమగుటచే సమరమునకు దిగెను. ఇరువురికిఘోరయుద్ధము జరిగినది. చివరకు భీమసేనుఁడు బకాసురుని జంపి వేసెను. ఆతని కళేబరమును బండిమీదవేసికొని యేకచక్రపురము ప్రవేశించెను. అందఱాతని పరాక్రమమును గొనియాడిరి. రాక్షసపీడ పోయెనని వారుసంతసించిరి.

చూచితిరా! బకాసురుని పల్కులకు విరుద్ధముగా బల్కుటయగాక అతనికి సమర్పించ తలచిన యాహారము సమర్పింపక పోవుటచే నాతఁ డుగ్రుఁడై మండిపడుచు దుడుకులపల్కుచు భీమసేనునితో యుద్ధమారంభించి మడియుటకు నీ క్రోధ మేగదా! కారణము.

ఏకచక్రపురవాసులగు బ్రాహ్మణుల వధపర్యాయనాఁడనిబీడించుటచే వారందఱు బకాసురు నెటుల శిక్షింపుదమా? యని యాలోచించి యాతనిమీదికి భీముని బంపుటకు గారణము క్రోధమే కదా? కావున నట్టిక్రోధమును విడుచుట ముఖ్యము.

లోభము

లోభము మానవుల కపకీర్తి హేతువు. లోభమనఁగ దనకుఁ లభించిన పదార్థములను నితరుల కియ్యగూడదను చిత్తవ్యాపారము. దీనిచేత మనుష్యుల ప్రతిష్టకు బొల్పడు చున్నారు. “వీనికెంతధనముండినను లోభిసుమీ” యని. లోభగుణముగలవారలు లోకులపరిహాసములకుఁ బాత్రులగుచున్నారు.

పాండవులకు భాగ్యము లేదనియు సూది మోపునంత భూమి యయినను నీయనని యుపలికిదుర్యోధనుఁ డనుభవించుకున్న రాజ్యమునీయక పట్టుబట్టుటకులోభగుణం బేగదా కారణము.

అతండీ లోభంబునఁ దనజ్ఞాతులకుఁ బంచిపెట్టక పుత్రమిత్ర సోదర బంధువులతోఁ గూడ మరణించెను. లోభంబునఁ బాపం బతిశయించును. కావున నట్టిలోభగుణము జయించినగాని మానవులు ముక్తి నొందజాలరు. లోభికెప్పుడును సుఖముగలుగదు. ఆతఁడెంతవఱకు నొకకాసుడబ్బైనఁ గూడ ననుభవింపఁడో, అంతవఱ కాతనికి సుఖ మెక్కడిదే? ఆతనిగణించువా రెవరు? ఆతనిభార్యాపుత్రాదులు గూడ నాతని జక్కఁగాఁ జూచుటకు నంగీకరింపరు. కాన నట్టిలోభమును విడుచుట ముక్తిహేతువు.

మోహము

మోహమనఁగ- ధనకళత్ర పుత్ర మిత్రాదు లందుఁ నతిశయమైన ప్రేమగలిగి యుక్తాయుక్తకృత్యముల నెఱుఁగని చిత్తవ్యాపారము. దీనినతిశయప్రేమ-యనిగాని భ్రమయనిగాని యనవచ్చును. మోహమున మగ్నుఁడగు వాఁడు- ప్రపంచమునే మరచి యుండును. అప్పుడతఁడేమి చేయవలయునో, యెఱుఁగఁడు. పిదప నేడ్చినను లాభము లేదు.

శ్రీరామునికి దశరథుఁడు పట్టాభిషేకము జేయనిర్ణయించెను. సుమహూర్తము పెట్టిరి. పట్టణమలంకరింపఁబడెను. మంథరయనుదాసి దశరథుని భార్యయగు కైకకు దుర్బోధ గఱపెను. నీకుమారుఁడగు భరతునికి రాజ్యములేదనెను. కైక యదియంతయు నమ్మి భర్తమీఁద యలిగినటుల పరుండెను.

దశరథుఁడు శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవమునుదనకత్యంత ప్రేమసర్వస్వమగు కైకకు జెప్పనేతెంచెను. కైకను వెదకికనుగొని కోపమునకు గారణ మడిగెను. కైక చెప్పలేదు. దశరథుఁడు బ్రతిమాలెను. నాకువెనుక తామొసంగుదు మనిన వరద్వయము నిప్పుడొసంగుఁడు కథయా మీయుమని కైకదశరథుని నడిగెను. అతఁడొప్పు కొనెను.

రామునికిఁ బదునాలుగు వత్సరము లరణ్యవాసమును- భరతునికి రాజ్యపట్టాభిషేకమును ననువరద్వయమును నభిలషించెను. ఈవార్తను వినుటతోడనే దశరథుఁడు మూలము నఱికినవృక్షము గూలినటుల నేలగూలెను. రాముఁడాసమయమునఁ లక్ష్మణ సమేతముగా వచ్చి తండ్రినిఁ బలుకరించెను. కాని, యాతఁడు మూర్ఛితుఁడై పడియుండెను. మాట లాడలేదు. అవార్తనంతయు దెలిసికొని రాముఁడప్పుడే సీతాలక్ష్మణ సమేతుండై యడవికేగెను. దశరథుఁడ కొంతసేపటి స్మృతిదెలిసి రాముఁ డడవి కేగిన వార్తను విని విచారసాగరమున మునింగెను. అది మొదలుకొని పుత్రప్రేమచే మహాదుఃఖము ననుభవించుచు, పుత్రముఖమును జూడకనే యతఁడు మరణించెను. కావున పుత్రాదులపేర్మిముక్తికి విరోధము.

దశరథునివంటి ధీరుఁడు- పుత్రికఁతుఁడు- కైకయఁదలిప్రేమచే, ఁదన నియమభంగమును పీడజాలక- వరద్వయమొసంగినను- పుత్రమోహమున మరణించవలసిన దుర్దశసంభవించినది. కావున నిట్టిమోహము విడుచుట యుక్తము.

మదము

మదము మానవునకు పలువిధముల సంభవించును. విద్యావంతునికి విద్యామదము- ధనవంతునికి ధనమదము యౌవనవంతునకు యౌవనమదము, బలవంతునికి- బలమదము- ఈరీతి

గనుక మదములు పోఁగొట్టవలెను.

మదమనఁగా సకల సంపదలు కలిగి గర్వాంధుఁడై నేనేమి చేసినను చెల్లునని యెడిది వ్యర్థవ్యాపారము. దీనిని దొలఁగించినఁగాని ముక్తిమార్గము బోధపడదు.

జమదగ్ని మహర్షి హోమము చేయుచుండెను. ఆతనివద్ద హోమధేనువు గలదు. కార్తవీర్యార్జునుని కుమారులా ధేనువును మదంబున నపహరించిరి. అపహరించుటవలన నా పరశురామునితో యుద్ధమునకు బ్రారంభించిరి. పరశురాముఁడు మహాక్రోధంబున వారలతో యుద్ధము చేసి యమపురి కంపెను. వారు రణరంగమునఁ గూలఁగనే కార్తవీర్యార్జునుఁ డెదిరించె. ఆతఁడును పరశురామునిచేత జచ్చిపోయెను. కావున మదించి ముందుగా నెవ్వరి మీఁదికి పోరాదు. అట్లుపోయినచో నాశము తప్పక గల్గును. కాబట్టి మానవులు మదమును విడిచినఁగాని, ముక్తిమార్గమున కర్హులు గారు.

* మాత్సర్యము. *

మాత్సర్యమన- ఇతరుల శుభమును జూచి ద్వేషించుట. ఇతరులు తనకంటె నధికముగ విద్య- సంపత్తు- చక్కఁదనము- భోగము- బలము బడి- మొదలగు వాటిని గలిగి యున్నారని యోర్వజాలక మండిపడు చిత్తవ్యాపారమే మాత్సర్య మనఁబడును. దీని చేత చాల నుపద్రవించును.

ఓర్వజాలకుండుట మంచిది కాదు- ఇందు కలవివేకములకు కీడులు మూఁడుచున్నవి.

ధర్మరాజు రాజసూయయాగమును చేయుచుండెను. ఆసభ యందగ్రతాంబూలమెవరి కీయవలయునని సభాస్తారుల (బ్రశ్నించి తదభిప్రాయానుసారముగా నతఁడు శ్రీకృష్ణునకొసంగెను. అంతట శిశుపాలుఁడు లేచి తనకు శత్రువగు కృష్ణునకు తాంబూల మిచ్చుటకు నోర్వజాలక- కృష్ణుని నూఱుతిట్లు తిట్టెను. కృష్ణుఁడు సహించెను. నూటొకటవ తిట్టు విన్పింపఁగానే నతఁ డిదివరలో నిచ్చిన వరము చెల్లినది గనుక చక్రమును బ్రయోగించి వాని కంఠము ద్రుంచివేసెను. కావున మాత్సర్యము గలవారి కెప్పటికైన నేదోయొక విధమున హాని సంభవించుట యనుభవసిద్ధము. కావున నట్టి మాత్సర్యగుణమును దూరముగా తొలగించి వేయవలెను. లేనిచో నది మోక్షప్రతిబంధక మగును.

ఇంతవరకు- కామక్రోధాదుల విషయము సంగ్రహముగ వదింపఁబడినది. ఇక రాగాది సప్తక విషయమును నుడివెదను.

అనుబంధము.

—*రాగాది సప్తకము.*—

రాగమనగా- పరస్త్రీ విషయకముగాఁ గలిగెడు చిత్తవ్యాపారము. దీనివలన రావణుడు సీతయందను రాగము గలిగి మరణించెను.

రాగాది సప్తక విభాగము చేసినప్పుడు- కామమనఁగా- గృహ ధాన్యాదు లెక్కువగా గోరుటయే యని యర్థము చెప్పవలయును.

ద్వేషము- తనకొకఁ డపకారము చేసినప్పుడు తిరిగి వానికపకారము చేయవలయుననెడి చిత్తవ్యాపారము.

హిరణ్యకశిపుఁడు- తన తమ్ముని విష్ణువు చంపినాడని తిరిగి యతని కపకారము చేయఁదలఁచి యాతనిచే మరణించెను.

ఈర్ష్య తనకు వచ్చిన కష్టము లితరులకు రావలయుననెడి చిత్తవ్యాపారము.

అసుణాత్థుఁడను వాఁడు తనకు వచ్చిన దుఃఖము తనతోఁ దుల్యుఁడగు భీమునికి రాఁగోరి తుద కాతనిచేతఁ బ్రాణములు గోలుపోయెను.

అసూయ- నాకు వచ్చిన సుఖ మితరునికి రాఁగూడదను చిత్తవ్యాపారము.

పౌండ్రక దేశపు రాజగు వాసుదేవుఁడు- తనకున్న పేరితరునికి నుండఁ గూడదని యెంచి వాసుదేవునితోఁ బోరి- యాతని వలన మరణించెను.

దంభము నేను చేసినపని నితరులు జూచి మెచ్చుకొనవలయునను చిత్తవ్యాపారము.

అపూర్వుఁడను వాఁడొక యాగమును జేయుచుండెను. అప్పటికి వచ్చిన దూర్వాసునితో "నేను జేయు యాగమును జూడు" మనెను. దూర్వాసుఁ డిట్టుల పల్కుట దంభ మనెను. అందు వలన, నపూర్వుఁ డలిగి దూర్వాసుని నిందించి యాతని వలన యాగవైఫల్యము నొందెను.

దర్పము- నేను సర్వ విషయము లందు సమర్థుఁడను నాతో సమానులు లేరని గర్వించెడి చిత్తవృత్తియే దర్పమనఁ బడుచున్నది

భస్మాసురుఁడీశ్వరుని వలన వరంబుఁ బొంది తనతో సమాను డెవ్వఁడు లేడని గర్వించి తన కాతని వలననే మృతి జెందెను.

అహంకారము- ఓరి నాసంగతి గుర్తెరుఁగుదువా? నేను పట్టిన పట్టును బ్రహ్మ దిగి వచ్చినను తుద ముట్టించక విడువను. అని యితరుల భయపెట్టు చిత్తవ్యాపారమే యహంకార మనఁబడును. త్రిపురాసురులు- శంకరునితో గలహించి యాతని చేతనే మడిసిరి.

ఈరాగాదు లేదునూ- కామాదు లారును గలసి పదుమూడు దుర్గుణములని వచింపబడినవి. సజ్జనులగు వారలీ దుర్గుణముల పొంతఁబోక పెద్దలగు గురువుల సేవించి తరించ వలయును.

అరిషడ్వర్గమున నంతర్భాగము చేసినను- వీనిని జేయవచ్చును. ఎట్లనఁగ- కామమునందు, రాగమును- క్రోధమునందు, ద్వేషమును- దంభము, దర్పాహంకారములు, మదము నందును- ఈర్ష్యా సూయలు మాత్సర్యము నందును నంతర్భాగము చేయ వచ్చును అట్లు చేసి యేప్రాచీనులు కొందఱటి షడ్వర్గమును వీడిన మోక్షాధి కారికా వచ్చుననీ కావ నరిషడ్వర్గమను పేరును- సమంజసముగనే దోచు చున్నది. అందు వలననే గ్రంథర్త యీ నరిషడ్వర్గ విచారము నారంభించెను.

ఈయరి షడ్వర్గమును జయించిన గాని- మానవులు బ్రహ్మవిచారణమున కర్హులు గాజాలరు. అట్టి యరిషడ్వర్గమును వదిలి- అట్లు వదలుటకు దగిన నుపాయముల గురువుల యొద్ద గ్రహించి మానవు లందరీయోగా భ్యాసమున కుపక్రమించి తరింతురు గాక.

సర్వేజనా స్సుఖినో భవంతు.

సమాప్తము.

గ్రంథమాల యందు ముందు ప్రకటింపఁబడు

గ్రంథరత్నములు

యోగ సారము 3 వ సంపుటము గణపతి దేవవిరచితము.

” ౪ వ సంపుటము ”

హాస్య ఖండము. యుద్ధకాండము కోడూరు వెంకటాచలకవి ప్రణీతము.

విజయము ... తుమ్మలపల్లి నాగభూషణ కవి

ధారణ దీపిక ... మల్లికార్జున పండితారాధ్యులు

... భవానీ శంకరారాధ్యులు.

జ్ఞాన శేఖరము ... ఘంటనామాత్యుఁడు

కాళహస్తీశ విలాసము ... కాళహస్తీశ్వరుఁడు

మల్లికార్జున పండితారాధ్య చరిత్ర సంస్కృతము

నందికేశ్వర పురాణము

వరహాస్య ఖండము సంస్కృతము అసుర కాండ, వీర మహేంద్ర, యుద్ధ కాండ, దేవ కాండ, దక్ష కాండ, ఉపదేశ కాండలు వ్యాస మహర్షిప్రణీతము

సిద్ధాంత దర్శిని ౨వ సంపుటము 3వ సంపుటము

స్మృత మహిమ్న స్తోత్రము సవ్యాఖ్యానము మల్లికార్జున పండితారాధ్యుల వీరనారాధ్యులు.

బసవ పురాణము సంస్కృతము వ్యాస ప్రణీతము

శివాధిక్య శిఖామణి ... రేణుకారాధ్యులు

శ్వేతాశ్వతర కల్పసూత్రము శ్వేతాశ్వతరుఁడు

ఈ గ్రంథము లచ్చు బడుటకు శైవు లందరు తప్పక చందాదారులుగాఁ జేరియు తమమిత్రులను జేర్చియు మాకు ప్రోత్సాహ మొసంగుదు రని నమ్ముచున్నారము. ఇట్లు

సంపాదకులు.

శైవప్రచారిణీ గ్రంథమాల

ఇందు అముద్రితములు, అనుపమానములు, అమృతమయములు ఆనంద ప్రదములు నగు నాలుగు గ్రంథరత్నములు మూడుమాసములకొకటి చొప్పున ప్రకటింపబడును.

గ్రంథమాల సం॥ చందా రు 4-0-0

శైవప్రచారిణీ పక్షపత్రిక

ఇది ప్రతిపక్షమున ప్రకటింపబడు నొక పత్రికారాజము. ఇందు నీతిబోధకములగు కథలు ఆరోగ్యదాయకములగు వైద్యవిధానములు- లాభకరములగు వర్తకవిషయములు- విజ్ఞానమును వెదజల్లు భాషావ్యాసములు- వివేకమును గలిగించు చర్చలు విమర్శనలు- పలువిధ వర్ణనలు- వ్యవసాయరీతులు స్వదేశవిదేశ వృత్తాంతములు నవ్వుపుట్టించు హాస్యములు- తలయూపించు చమత్కారములు వేయేల! సర్వవిషయములు ప్రకటింపబడును.

చందా సం॥ రు 2-0-0

గ్రంథమాల చందాదారులకు సం॥ రు 0-8-0 మాత్రమే

వలయువారు.

శైవప్రచారిణీ పత్రికా కార్యాలయం

వరంగల్

అని వ్రాయవలయును.